# రత్నపంచకము

అను

# ద్వాదశభావఫలప్రదర్శిని


ఆంధ్రవ్యాఖ్యాత.

శ్రీధర వెంకటేశ్వరసిద్ధాంతి

# రత్నపంచకము

అను

# ద్వాదశభావఫలప్రదర్శిని

ఆంధ్రవ్యాఖ్యాతః

శ్రీధర వెంకటేశ్వర్లుసిద్ధాంతి

దైవజ్ఞగ్రంథమాల,



మండగల గోత్రోద్భవుండును,

నూలి మాణిక్యంగారి పుత్రుండును అగు

నూలి వెంకటసుబ్రహ్మణ్యంగారు

జమీందారు, పెనుగొండ; తణుకు తా॥ ప॥ గో॥ జిల్లా

మా గ్రంథ

## మహారాజపోషకులు

శ్రీ బడేటి గోపాలరావుగారు, తహశీల్దారు, అమలాపురం.
తూర్పుగోదావరిజిల్లా.

,, పోతుల కృష్ణారెడ్డిగారు, N. S. F. సివిల్ ఇంజనీరు,
శక్కర్ నగర్, నిజామాబాదుజిల్లా, A. P.

,, త్రివేది వెంకట్రావయ్యగారు అండ్ సన్స్ శక్కర్
నగర్, నిజామాబాదుజిల్లా. A P.

,, కంఠంనేని లక్ష్మీనారాయణగారు, R. T. డిస్ట్రిక్టు ప్రొహి
బిషన్ ఆఫీసర్, లక్ష్మీనగర్, మెదక్ జిల్లా, A P.

,, స్వామిన సత్యనారాయణగారు, కాకినాడ, తూ॥ గో॥ జి॥

,, కల్వేపల్లి నారాయణరాజుగారు పేరూరు, అమలాపురం
తాలూకా.

,, కల్వేపల్లి వెంకట్రాజుగారు, పేరూరు, ,,

,, గలాడి అచ్చయ్యగారు, అనాతవరం, రామా రైసుమిల్లు.

,, రాణి వీరభద్రరావుగారు; రైసుమిల్లు, అనాతవరం.
అమలాపురంతా॥

,, నూకల సుబ్బారావుగారు, రైసుమిల్లు, అనాతవరం.

,, వాడ్రేవు వేణుగోపాలరావుగారు, లెక్చరర్, అమలాపురం

,, నూకల సూర్యనారాయణగారు, అనాతవరం.

,, కడిపాటి కృష్ణమోహన్గారు, ప్లీడరు, అమలాపురం.

,, తేళ్ళ రామయ్యగారు, పోలీస్ డిప్యూటీ సూపరింటెం
డెంటు, హైదరాబాదు.

,, దుప్పాటి బాబయ్య అను మృత్యుంజయసోమయాజులు
గారు, ముక్కామల.

## రాజపోషకులు

శ్రీ కల్లేపల్లి సోమరాజుగారు, నేదునూరు, అమలాపురం తా॥

,, దొంతంశెట్టి తాతాచార్యులుగారు, క్లాత్ మర్చంటు,
రాజమండ్రి.

,, గాదె రామచంద్రరావుగారు, క్లాత్ మర్చంటు, బోధన్,
నిజామాబాదుజిల్లా.

,, తోటకూర రామరాజుగారు, అనాతవరం, అమలాపురం
తాలూకా.

,, మావులేటి సరస్వతిగారు, M. B. B. S. లేడీ డాక్టర్,
కాకినాడ.

,, గోపాల సూర్యనారాయణమూర్తిగారు, ఇంజనీర్,
భిలాయి, M. P.

,, విడమర్తి రామారావుగారు, బోధన్, నిజామాబాదు జి॥

,, నార్కెడమిల్లి భాస్కరరావుగారు, ముక్కామల,
అమలాపురం తాలూకా.

,, సోంభొట్ల సూర్యనారాయణగారు, ముక్తేశ్వరం
అమలాపురం తా॥

,, నిమ్మకాయల సుందరరావుగారు, అనాతవరం.

,, చిక్కాల బ్రిదన్న, నేదునూరు. అమలాపురం తా॥



‘జ్యోతిషపితామహ’ కీర్తిశేషులైన

బ్రహ్మశ్రీ శ్రీధర వెంకయ్యసిద్ధాంతిగారు

గ్రంథకర్త పితరులు.

# ప్రస్తావన.

వాసుదేవుని నిఖిలవిశ్వప్రకాశు
సంస్తుతులొనర్చి గురుల కంజలిఘటించి
అనుభవమ్మును నాస్వేచ్ఛ నంగీకరించి
వ్రాతు వివరంబు రత్నపంచకమునకు.

మేము ఈరత్నపంచకమును ద్వాదశభావఫలప్రదర్శిని అను గ్రంథము లోగడ గంజాముజిల్లా యను పేరున పిలువబడి ప్రస్తుతము శ్రీకాకుళముజిల్లా యను పేరుతో నున్న సోంపేట తాలూకా సునాపురాగ్రహారమున ఓఝాసిద్ధాంతులదగ్గర ఓఢ్రభాషలోని గ్రంథమును తెనుగుచేసి ప్రచురించినాము. ఈగ్రంథమును భాషాంతరీయము చేయుటలో మూలగ్రంథములోనే తప్పులున్నవి. కాని ఇది చాల అనుభవసిద్ధమైన గ్రంథము.

ఈ గ్రంథమునకు టీకాతాత్పర్యములు వ్రాయుటలోను, శబ్దలోపములను సరిదిద్దుటలోను మాకు సహాయము చేసిన తర్క, వేదాంత, వ్యాకరణశాస్త్రవేత్తలగు శ్రీ లంక సూర్యప్రకాశశాస్త్రిగారికి నామనఃపూర్వక నమస్కారము లర్పించుచున్నాను.

ఈగ్రంథము రచించుకాలమున లిఖించి మాకు సహాయముచేసిన శ్రీ భమిడి కృష్ణమూర్తిగారికి నామనఃపూర్వక ఆశీర్వచనములు.

మా గ్రంథమును శుభ్రముగను, అందముగను అచ్చొత్తిన శ్రీ విజయలక్ష్మి పవర్ ప్రెస్ వారికి నామనఃపూర్వక ఆశీర్వచనములు.

ఈగ్రంథమందలి విషయములు చాల అనుభవసిద్ధమైనవి. కాని ఇతర భాషనుండి తర్జుమా చేసి దోషములు సరిదిద్ది ప్రచురించినాము. ఈగ్రంథము లిఖించినప్పుడు తప్పులు పడవచ్చును; అచ్చువేయుటలో తప్పులు పడవచ్చును అట్టివి కలిగినచో సుహృదయులగువారు సుహృదయముతో తెలియజేసిన ద్వితీయముద్రణమునందు సరిదిద్దుకొగలను.

ఇట్లు:

గ్రంథకర్త.



ఆంధ్రవ్యాఖ్యాత :
శ్రీధర వెంకటేశ్వర్లుసిద్ధాంతి,    వీరి ధర్మపత్ని : వెంకటలక్ష్మి.

# రత్న పంచకము

అను

# ద్వాదశభావఫలప్రదర్శిని

1. రాజగ్రహౌ చంద్రసూర్యౌ అమాత్యో భౌమ ఏవ చ ।
లిపివిఖ్యాత సౌమ్యశ్చ గురుర్మత్రి విశారదః ।

టీ:- చంద్రసూర్యౌ = సూర్యచంద్రులు, రాజగ్రహౌ = రాజగ్రహములు; భౌమః = అంగారకుడు; అమాత్యః = మంత్రి; సౌమ్యః = బుధుడు; లిపివిఖ్యాతః = వ్రాత వ్రాయువాడు; గురుః = బృహస్పతి; విశారదః = విశారదుడు, సమర్థుడు.

తా॥ సూర్యచంద్రులు రాజగ్రహములు, అంగారకుడు మంత్రి, బుధుడు వ్రాత వ్రాయువాడు, గురుడు మంచి సమర్థుడు.

2. లగ్నాధిపోతిబలవా నశుభై రదృష్టః
కేంద్రస్థిత శ్శుభఖగై రవలోక్యమానః ।
దోషా న్వ్యపోహ్య సకలానపి భాగ్యవశ్చా
దీర్ఘాయువాన్ స్థిరగేహవివాసయోగాత్ ।

టీ:- లగ్నాధిపః = లగ్నాధిపతి; బలవాన్ = బలవంతుడయి; అశుభైః = పాపగ్రహములచేతను; అదృష్టః = చూడబడకపోయినట్లు

యితేను; కేంద్రస్థితః = కేంద్రములయందుండి; శుభఖగైః = శుభ గ్రహములచేత; అవలోక్యమానః = చూడబడినవాడైనను; సకలా నపి = సమస్తమైన; దోషాన్ = దోషములను; యెపోహ్యా=పోగొట్టి; భాగ్యవాన్ = భాగ్యవంతుడును; దీర్ఘాయుః = దీర్ఘాయుర్దాయమును; స్థిరగేహనివాసయోగాత్ = స్థిరమైన భవనమునందు నివశించు యోగ మువల్ల; ఏతి=పొందుచున్నాడు.

తా :- లగ్నాధిపతి బలవంతుడయి పాపగ్రహములచేత చూడబడక పోయినట్లయితేనున్ను, కేంద్రములయందుండి శుభగ్రహములచేత చూడబడినను సమస్తమైన దోషములను పోగొట్టి భాగ్యవంతునిగను, దీర్ఘాయుర్దాయము కలవానిగను, స్థిరమైనగృహమందు నివాసము చేయువానిగను చేయును.

8. లగ్నాధిపః కోణపసంయుతశ్చే
ద్దదాతి సౌభాగ్య మతీవ కీర్తిం ।
సామ్రాజ్యలాభం చ సుధర్మలాభం
దీర్ఘాయురారోగ్య మధో నరాణామ్ ॥

టీ:-లగ్నాధిపః = లగ్నాధిపతి; కోణపసంయుతశ్చేత్ = కోణాధి పతితో కలసినట్లయితే; నరాణాం = మానవులకు; సౌభాగ్యం = సౌభాగ్యమును; కీర్తిం = కీర్తినిన్ని; అతీవ = ఎక్కువగా; దదాతి = ఇచ్చుచున్నాడు; అథః=తరువాత, సామ్రాజ్యలాభః=సామ్రాజ్యలాభ మునున్ను; సుధర్మలాభః = బాగా ధర్మలాభము చేయుటు; దీర్ఘాయుః= దీర్ఘాయుర్దాయమునున్ను; ఆరోగ్యం=ఆరోగ్యమునున్ను; దదాతి= ఇచ్చుచున్నాడు.

తా :- లగ్నాధిపతి కోణాధిపతితో కలసినట్లయితే మానవులకు సౌభాగ్యమును, కీర్తిని ఎక్కువగా ఇచ్చుచు

న్నాడు. తరువాత సామ్రాజ్యలాభమును, బాగా ధర్మలాభమును (చేయుట), దీర్ఘాయుర్దాయమును, ఆరోగ్యమను ఇచ్చును.

4. లగ్నాధిపో రంధ్రపసంయుతశ్చే
దల్పాయురైశ్వర్యవినాశనం చ ।
శుభైరదృష్టో యది పాపదృష్టః
కరోతి జాతం న చిరాయుషం చ ॥

టీ:- లగ్నాధిపః = లగ్నాధిపతి; రంధ్రపసంయుతశ్చేత్ = అష్టమాధిపతితో కలసినట్లయితే; అల్పాయుః=అల్పాయుర్దాయవంతునిగా చేయును; ఐశ్వర్యవినాశనం చ = ఐశ్వర్యముయొక్క నాశనమునున్ను; కరోతి=చేయుచున్నాడు; లగ్నాధిపః=లగ్నాధిపతి; శుభైః= శుభగ్రహములచేత; అదృష్టః = చూడబడనివాడై, పాపదృష్టో యది= పాపులచేత చూడబడినవాడైతే; జాతః=పుట్టినవానిని; న చిరాయుషం చ = అల్పాయుర్దాయముకలవానినిగా; కరోతి = చెయుచున్నాడు.

తా:- లగ్నాధిపతి అష్టమాధిపతితో కలసినట్లయితే అల్పాయుర్దాయవంతునిగానున్ను, ఐశ్వర్యముయొక్క నాశనమునున్ను చేయుచున్నాడు లగ్నాధిపతి శుభగ్రహములచేత చూడబడనివాడై పాపులచేత చూడబడినట్లయితే ఆపుట్టినవానిని అల్పాయుర్దాయముకలవానినిగా చేయుచున్నాడు.

5. సుతమదననవాంత్యలగ్నరంధ్రే వ్యశుభయుతో
మరణాయ ।
శీతరశ్మిర్భృగుసుతగురుచంద్రసౌమ్యయుక్తః షష్ఠాష్టమో
యది న భవేత్ప్రశాంతచిత్తః ।

టీ :- శీతరశ్మిః = చంద్రుడు; సుతమదననవ అంత్యలగ్నరంధ్రేషు, సుత = పంచమమందున్ను; మదన = సప్తమమందున్ను; నవమ = నవమమందున్ను; లగ్న = లగ్నమందున్ను; రంధ్రే = అష్టమమందున్ను; అంత్య = ద్వాదశమందున్ను; అశుభయుతః = పాపులతో కూడినట్లయితే; మరణాయ = మరణముకొరకు; భవతి = అగుచున్నాడు; వ్యయషష్ఠాష్టమః = షష్ఠాష్టమవ్యయాధిపతులు; భృగుసుతగురుచంద్రసౌమ్యయుక్తః = గురు బుధశుక్రచంద్రులతో, న భవేత్ = కలియనిచో; ప్రశాంతచిత్తః = ప్రశాంతమైన చిత్తము కలవాడగును.

తా :- చంద్రుడు పంచమ, సప్తమ, నవమ, ద్వాదశ లగ్న అష్టమములయందు పాపులతో కూడిన మరణము కలుగును గురుశుక్రచంద్రబుధులు షష్ఠాష్టమవ్యయాధిపతులతో కలియనిచో ప్రశాంతచిత్తము కలవాడగును.

6. లగ్నే రాహుస్థితో యస్య లగ్నపేన యుతోపి వా ।
చంద్రేణ సంయుతశ్చాపి భూతపీడా న సంశయః ॥

టీ :- యస్య = ఎవనికి; లగ్నే = లగ్నమునందు; రాహుః = రాహువు; స్థితః = ఉండునో; లగ్నపేన = లగ్నాధిపతితోటి; యుతోపి వా = కూడినను; చంద్రేణ = చంద్రునితోటి; సంయుతశ్చాపి = కూడినను; తస్య = ఆ జాతకునకు; భూతపీడా = భూతపీడ అగును. న సంశయః = సందేహము లేదు.

తా :- ఎవనికి లగ్నమందు రాహువుండి లగ్నాధిపతితో కలసినను, చంద్రుడు రాహువుతో కలసినను ఆజాతకునకు భూతపీడ కలుగును; సందేహము లేదు.

7. తత్తద్భావార్థకానేశో రంధ్రభావై ర్యుతో యది ।
ఈక్షితో వాపి తత్పాకే మరణం ప్రాప్నుయా ద్ధ్రువమ్ ॥

టీ :- తత్తద్భావార్థకామేశః = ఆయాభావాధిపతులు- ధనాధిపతి, సప్తమాధిపతి; రంధ్రభావైః = అష్టమాధిపతితోటి, ఆయాభావాధిపతులతోటి: యుతోయది = కూడినను; ఈక్షితోపివా = చూడబడినను; తత్కాలే=ఆదశాకాలమందు; మరణం=మరణమును (చావును); ధృవం = నిశ్చయముగా; ప్రాప్నుయాత్ = పొందును.

తా:- ఆయాభావాధిపతులు ద్వితీయ సప్తమాధిపతులు అష్టమాధిపతితో కూడినను, చూడబడినను ఆదశాకాలమందు మరణము తప్పక కలుగును.

8. దుస్థానపేనాపి యుతే విలగ్న
నాథే విలగ్నే సతి భోగమాన్స్యాత్ ।
పాపైర్విలగ్నేతు బలేన హీనే
లగ్నేశ్వరే భోగనిపీడిత స్స్యాత్ ।

టీ :- విలగ్ననాథే = లగ్నాధిపతి; దుస్థానపేన=దుష్టాధిపత్యము కలవానితోటి; యుతేపి = కూడుకున్నవాడై, లగ్నే సతి = లగ్నమందున్నచో, భోగమాన్స్యాత్ = భోగముకలవాడగును. లగ్నేశ్వరే బలేన హీనే = లగ్నాధిపతి బలములేనివాడై; లగ్నే = లగ్నమందు; పాపైః = పాపులతోటి; యుతే = కూడినచో; భోగనిపీడితః = భోగములేనివాడు; స్యాత్ = అగును.

తా :- లగ్నాధిపతి దుష్టాధిపత్యము కలవానితోటి కూడుకొన్నను లగ్నమందున్నచో భోగము కలవాడగును. లగ్నాధిపతి పాపులతో కూడుకొని లగ్నమందున్నను భోగము లేనివాడగును.

9. లగ్నేశ్వరే పాపయుతే చ లగ్నే
రాహౌ యదా వంచనచోరభీతిః ।
శనేస్తు యోగాత్ప్రబలోకనాద్వా
భీతి ర్ధ్రువా వంచనచోరభూపైః ॥

టీ :- లగ్నేశ్వరే = లగ్నాధిపతి; పాపయుతే = పాపులతో కూడినచో; లగ్నేచ = లగ్నమునందు; రాహౌ = రాహువు; యదా = ఎప్పుడు; స్థితే = ఉన్నచో; వంచనచోరభీతిః- వంచన = వంచనము వల్లను; చోర = దొంగలవల్లను, భీతిః = భయము కలుగును; శనేస్తుయోగాత్ = శనిసంబంధమువల్లనైన; వంచనచోరభూపైః = వంచనముచేత, చోరత్వముచేత, రాజులచేతనున్ను; భీతిః=భయము; ధృవమ్ = నిశ్చయముగ; భవేత్ =అగును.

తా :- లగ్నాధిపతి పాపులతోకూడి లగ్నమందు రాహువు ఉన్నట్లయితే వంచనమువల్లను, చోరులవల్లను భయము కలుగును. అటువలెనే లగ్నమందు శని యున్నను, శనిదృష్టి కలిగినను వంచనవల్లను, చోరత్వమువల్లను, రాజుల వల్లను భయము నిశ్చయముగా కలుగును.

10. లగ్నేశ్వరే భూమిసుతే తనుస్థే
పాపాన్వితే పాపవిలోకనేవ ।
శిలాప్రహారై ర్వ్రణముత్తమాంగే
మసూచికావాతభయం చ తద్వత్ ।

టీ :- భూమిసుతే = అంగారకుడు లగ్నాధిపతియై; తనుస్థే = లగ్నమందుండి; పాపాన్వితే=పాపులతోకూడుకొన్నను; పాపవిలోకనేన = పాపులచేతచూడబడినను; ఉత్తమాంగే = శిరస్సుయందు, శిలాప్రహారైః = రాళ్ళదెబ్బలచేత; వ్రణం = పుండుగాని; మసూచికా

వాతభయంచ = పశూదికములవల్ల, వాతాదులవల్ల; తద్వత్ = అవిధముగా; భయం = భయము; భవేత్ = అగును.

తా :- అంగారకుడు లగ్నాధిపతియై, లగ్నమందు ఉండి పాపులతో కూడుకొన్నను, పాపులచేత చూడబడినను శిరస్సునందు రాళ్ళదెబ్బలవలన పుండు కలుగును. లేనిచో పశ్వాదికములవల్లను, వాతాదులవల్లను భయముకలుగును.

11. శుష్కః ఖగో లగ్నగతే విలగ్నే
శుష్కే తదా దేహకృశత్వ మాహుః ।
లగ్నేశ్వరే లగ్నగతే తథైవ
శుష్కగ్రహాణాం భవనే స్థితే వా ॥

టీ :- శుష్కః ఖగః = బలహీనమైనగ్రహము; లగ్నగతశ్చేత్ = లగ్నమునందున్నట్లయితే; విలగ్నే = లగ్నము; శుష్కే = బలహీనమైనను; తదా = అప్పుడు; దేహకృశత్వం = కృశించిన దేహము కలుగుటను; ఆహుః = పెద్దలు చెప్పుచున్నారు; లగ్నేశ్వరే=లగ్నాధిపతి; లగ్నగతే = లగ్నమునందున్న; శుష్కగ్రహాణాం = బలహీనమైన గ్రహములయొక్క; భవనే = ఇంటియందు; స్థితేవా=ఉన్నవాడైన కృశించిన దేహము కలవాడగును.

తా :- బలహీనమైన గ్రహము లగ్నమందుండి, లగ్నము బలహీనమైనచో అప్పుడు జాతకుడు కృశించిన దేహము కలవాడగునని పెద్దలచే చెప్పబడినది. లగ్నాధిపతి లగ్నమందున్నను, బలహీనమైన గ్రహములచేత చూడబడినను, బలహీనమగు గ్రహముల ఇంటియందున్నను కృశించిన దేహము కల వాడగును.

12. లగ్నే గురౌ తేన నిరీక్షితే వా
జలర్క్షగేనాపి జలే విలగ్నే ।
సౌమ్యాన్వితే శోభనఖేచరేంద్రైః
దృష్టే త్వతిస్థూల ముదాహరన్తి ।

టీ:- లగ్నే = లగ్నమందు; గురౌనతి = గురుడున్నచో; తేన = ఆగురునిచేత; నిరీక్షితేవా = లగ్నము చూడబడినను; జలే విలగ్నే = లగ్నము జలరాశి; జలర్క్షగేనాపి = జలరాశినాధునిచేత. నిరీక్షితే = చూడబడినను; యుతేవా = కూడినను; సౌమ్యాన్వితే = శుభగ్రహములతోకూడినను; శోభనఖేచరేంద్రైః = శుభగ్రహములచేతను; దృష్టేతు = చూడబడినను; అతిస్థూలం = చాలాలావువానిగా; ఉదాహరన్తి = చెప్పుచున్నారు.

తా :- లగ్నమందు గురుడున్నను, గురునిచేత లగ్నము చూడబడినను, లగ్నము జలరాశి అయి జలరాశినాధునిచేత చూడబడినను, కూడినను, శుభగ్రహములతో కూడినను, చూడబడినను చాలా లావుకలదేహము కలవాడగునని చెప్పుచున్నారు.

13. లగ్నే చరే తద్భవనే చరే వా
తత్ర స్థితే సంచరతి ప్రియాతః ।
సంచారశీలా శ్చరఖే విలగ్నే
లగ్నాంశకే చైవ ముదాహరంతి ।

టీ:- లగ్నే = లగ్నము; చరే = చరరాశియైనను; తద్భవనే = లగ్నాధిపతియొక్క భవనము చరమైనను; తత్ర స్థితే = లగ్నాధిపతి చరమందున్నను; ప్రియాతః = వెళ్ళుచు; సంచరతి = సంచరించును;

విలగ్నే=లగ్నము; చరభే=చరరాశి యగునుండగాను; లగ్నాంశగే= అంశలగ్నమును పొందినను; సంచారశీలాః = సంచరించేస్వభావము కలవాడగునని; ఉదాహరన్తి = చెప్పుచున్నారు.

తా :- లగ్నము చరరాశియైనను, లగ్నాధిపతి చర రాశియందున్నను, సంచారము చేయుచుండువాడగును. లేదా అంశలగ్నము చరరాశియై అక్కడ లగ్నాధిపతియున్నను సంచరించుస్వభావము కలవాడగునని పెద్దలు చెప్పుచున్నారు.

14. లగ్నేశ్వరే తద్భవనేశ్వరే వా
తత్రస్థితే సంచరతి ప్రజాతః ।
సంచారశీలాశ్చరభే విలగ్నే
లగ్నాంశగే చైవ ముదాహరన్తి ।

టీ :- లగ్నేశ్వరే = లగ్నాధిపతిగాని; తద్భవనేశ్వరేవా= లగ్నాధిపతి యున్న ఇంటి యధిపతిగాని; తత్రస్థితే = లగ్నమందున్నచో; ప్రజాతః = ఆ జాతకుడు; సంచరతి = సంచరిస్తూ ఉంటాడు; విలగ్నే చరభే = లగ్నము చరరాశియైనచో; లగ్నాంశగే = అంశలగ్నము చరరాశి యైనచో, (అంశలగ్నము స్థితి చరరాశియైనను); సంచార శీలాః = సంచరించుస్వభావము కలవారగుదురని; ఉదాహరన్తి = చెప్పుచున్నారు.

తా :- లగ్నాధిపతిగాని, లగ్నాధిపతియున్న ఇంటి యధిపతిగాని లగ్నమునందుండగా పుట్టిన జాతకుడు సంచారము చేయువాడగును. లగ్నము చరరాశి యయి లగ్నాధిపతి నవాంశలగ్నము చరరాశి యయి ఆనవాంశలగ్నములో లగ్నాధిపతియున్నను సంచరించుస్వభావము కలవాడగును.

15. విదేశభాగ్యం చరభే విలగ్నే చరే తదీశే చరఖేటదృష్టే ।
స్థిరే తదీశే బహుభాగ్యయుక్తః స్థిరగ్రహై ర్భూరిధనా
న్వితస్స్యాత్ ।

టీ :- విలగ్నే = లగ్నము; చరభే = చరరాశియైన; తదీశే = చర రాశ్యధిపతి; చరఖేటదృష్టే = చరరాశియందున్న గ్రహములచే చూడబడినచో; విదేశభాగ్యం = పరదేశములందున్న భాగ్యములను; ప్రాప్నోతి = పొందుచున్నాడు; స్థిరే = స్థిరరాశిగాని; తదీశే = స్థిర రాశ్యధిపతిగాని యైనచో; బహుభాగ్యయుక్తః = చాలభాగ్యముతో కూడుకొన్నవాడగును; స్థిరగ్రహైః = స్థిరరాశియందున్న గ్రహముల చేత; దృష్టే = చూడబడినను, యుతే = కూడియున్నను; భూరిధనాన్విత స్స్యాత్ = గొప్పధనముతో కూడుకొన్నవాడగును.

తా :- లగ్నము చరరాశియయిన ఆరాశ్యధిపతి చర రాశియందున్నను, చరరాశియందున్న గ్రహములచేత చూడబడినచో పరదేశములయందున్న భాగ్యమును పొందువాడగును.

16. బలీ సుఖ స్యా త్త్రిదివేంద్రపూజ్యే
కేంద్రే యదా లగ్నపతౌ బలాఢ్యే ।
సౌమ్యేక్షితే శోభనఖేటయుక్తే
స్త్రీపుత్రవస్త్రార్థసుఖాన్వితో యమ్ ॥

టీ :- త్రిదివేంద్రపూజ్యే = ఇంద్రాదిదేవతలచే పూజింపబడు బృహస్పతి; కేంద్రే = కేంద్రమునందెప్పుడుండునో; లగ్నపతౌ = లగ్నాధిపతి; బలాఢ్యే = బలవంతుడైనచో, సౌమ్యేక్షితే = శుభగ్రహముల చేత చూడబడినా; శోభనఖేటయుక్తే = శుభగ్రహములతో కూడు

కొన్నను; బలీ=బలవంతుడున్ను సుఖీ=సుఖముకలవాడును. స్త్రీపుత్ర వస్త్రార్థ సుఖాన్వితః=స్త్రీసుఖము పుత్రసుఖము వస్త్రసుఖము ధన సుఖములతో కూడినవాడు; స్యాత్=అగును

తా :- ఇంద్రాది దేవతలచే పూజింపబడు బృహస్పతి కేంద్రమునుండి లగ్నాధిపతి బలవంతుడై శుభగ్రహములతో కూడినను, చూడబడినను ఆజాతకుడు బలవంతుడు, సుఖవంతుడు, స్త్రీ, పుత్ర ధన వస్త్రాది సుఖములు కలవాడగును.

17. క్రూరాలయే రిపుగృహేప్యథ వా స్వనీచే
క్రూరేక్షితే యది యుతే వ్యయరంధ్రసంస్థే।
షష్ఠాంశకే తనుపతౌ తనుభావగే వా
జాతో నరాణాం నచ దేహసౌఖ్యమ్।

టీ :- తనుపతౌ=లగ్నాధిపతి; క్రూరాలయే=పాపులయొక్క ఇంటిలోనున్నను; రిపుగృహే=శత్రుగృహమందున్నను; అథవా=లేకపోతే; స్వనీచే=నీచస్థానములోయున్నను; క్రూరేక్షితే=పాపులచే చూడబడినను; యుతే యదివా=పాపులతోకూడినను. వ్యయరంధ్ర సంస్థేవా=అష్టమద్వాదశములలో యున్నను, షష్ఠాంశగే=షష్ఠాంశను పొంది; తనుభావగేవా=లగ్నస్థితి కలిగినను; నరాణాం=మనుష్యులకు; దేహసౌఖ్యం=శరీరసౌఖ్యము; నచ=ఉండదు.

తా :- లగ్నాధిపతి పాపుల ఇంటిలోనున్నను, శత్రుక్షేత్రమందున్నను లేక నీచస్థానమందున్నను, పాపులచే చూడబడినను, కూడినను, అష్టమమందుగాని వ్యయమందుగాని యున్నను, అంశలగ్నములో లగ్నమునుండి ఆరవస్థానములో యున్నను, లగ్నాధిపతి లగ్నములోనున్నను ఆజాతకులకు దేహసౌఖ్యముండదు.

18. లగ్నేశ్వరేణాపి యుతే చ సౌమ్యే
సౌమ్యేన వా పశ్యతి లగ్నభావం ।
కేంద్రత్రికోణోచ్చగతే తదీశే
శరీరసౌఖ్యం ప్రవదన్తి సన్తః ॥

టీ:- సౌమ్యే=బుధుడు; లగ్నేశ్వరేణ=లగ్నాధిపతితో; యుతే= కూడినను, అథవా = లేకపోతే; సౌమ్యే = శుభగ్రహము; లగ్న భావం పశ్యతి=లగ్నమును చూచుచున్నను; తదీశే = లగ్నాధిపతి; కేంద్రత్రికోణోచ్చగతే= కేంద్రమును త్రికోణమును ఉచ్చముపొంది నను; జాతస్య=ఆజాతకునకు; సంతః=సజ్జనులు; శరీరసౌఖ్యం = శరీర సౌఖ్యమును; ప్రవదంతి=చెప్పుచున్నారు.

తా:- లగ్నాధిపతి బుధునితోకూడినను, శుభగ్రహ ములు లగ్నమును చూచుచున్నను, లగ్నాధిపతి కేంద్రము లలోగాని కోణములలోగాని, ఉచ్చస్థానమును పొందినను ఆజాతకునకు శరీరసౌఖ్యముండునని విద్వాంసులచే చెప్పబడు చున్నది.

19. లగ్నేశకేంద్రోచ్చత్రికోణసంస్థే
శుభేక్షితే మిత్రయుతేక్షితే వా ।
స్వక్షేత్రసంస్థే రిపుదృష్టిహీనే
సత్కీర్తివాన్ సుందరగౌరవర్ణః ॥

టీ:- లగ్నేశ్వరే=లగ్నాధిపతి; కేంద్రోచ్చత్రికోణసంస్థే=కేంద్ర మునందు, ఉచ్చయందు త్రికోణములయందుండగా, శుభేక్షితే మిత్ర యుతే=శుభులచేత చూడబడినను, మిత్రులతోకూడినను, చూడబడి నను; స్వక్షేత్రసంస్థే=స్వక్షేత్రమందున్నను; రిపుదృష్టిహీనే=శత్రువు

లచే చూడబడనియెడల; సత్కీర్తివాన్ = మంచికీర్తి కలవాడును; సుందరగౌరవర్ణః = అందమైన గౌరవర్ణము కలవాడగును.

తా:- లగ్నాధిపతి కేంద్రత్రికోణములయందున్నను ఉచ్చయందుండి శుభులచే చూడబడినను, స్వక్షేత్రమందున్నను శత్రుగ్రహముచే చూడబడనియెడల అందమైనవాడు, గౌరవర్ణము కలవాడు మంచికీర్తి కలవాడు అగును.

20. పుంలగ్నే పురుషగ్రహేక్షితయుతే పుంవర్గసంస్థే గ్రహే
జీవే లగ్నసుతాంశగే యది సుతః తద్వ్యత్యయే పుత్రికా ।

టీ:- పుంలగ్నే = పురుషలగ్నము; పురుషగ్రహేక్షితయుతే = పురుషగ్రహముచే చూడబడినను, కూడినను; గ్రహే = గ్రహము; పుంవర్గసంస్థే = పురుషవర్గులోనున్నయెడల; జీవే = గురుడు; లగ్నసుతాంశగే = లగ్నమందు, పంచమమందునున్నయెడల; సుతః = కుమారుడు కలుగును; తద్వ్యత్యయే = దానికి వ్యతిరేకమైన; పుత్రికా = స్త్రీ సంతానము కలుగును.

తా:- పురుషలగ్నము పురుషగ్రహముచే చూడబడినను, కూడినను లగ్నము పురుషవర్గులోనున్నను, గురుడు లగ్నమందు పంచమమందును ఉన్న కుమారుడు కలుగును. దానికి వ్యతిరేకముగానున్నచో స్త్రీసంతానము కలుగును.

21. వ్యత్యయే సతి చైతేషాం యది లగ్నాత్ శనైశ్చరః ।
చరస్థే స్థిరసంస్థే వా క్రమేణ పురుషత్రయమ్ ॥

టీ.- ఏతేషాం=పురుషగ్రహములకు; వ్యత్యయే సతి=స్త్రీ క్షేత్రములలో నున్నయెడల; యది శనైశ్చరే = శని; లగ్నాత్ = లగ్నముకంటె;

చరస్థే = చరమునందున్నను; స్థిరసంస్థేవా = స్థిరమునందున్నను; క్రమేణ=వరుసగా; పురుషత్రియం = మూఁగ్గురుపుత్రులు కలుగుదురు

తా :- పురుషగ్రహములు వ్యత్యయముగా నున్న యెడల పుత్రికాసంతానము కలుగును. శని చరరాశియందు కాని, స్థిరరాశియందుగానియున్న వరుసగా మూఁగ్గురు పుత్రులు కలుగుదురు.

22 కన్యై వా మకరే ద్వంద్వే కుజే వా జాయతే క్వచిత్ ।
బుధమందగతే లగ్నే క్లీబో భవతి నిశ్చితమ్ ।

టీ :- కుజే = కుజుడు; మకరే=మకరమందుగాని; ద్వంద్వే = మిధునమందుగాని యున్నయెడల; కన్యైవ = కన్యకే, క్వచిత్ జాయతే= తరచుగా పుట్టుచున్నది; లగ్నే = లగ్నము; బుధమందగతేసతి = బుధశనులలో కూడిన దగుచుండగా; నిశ్చితం = నిశ్చయముగా; క్లీబః= నపుంసకుడు; భవతి=పుట్టుచున్నాడు.

తా :- కుజుడు మకరమందుగాని, మిధునమందుగాని యున్న తరచుగా పుత్రికాసంతానమే కలుగుచున్నది. లగ్నము బుధశనులతో కూడిన దగుచుండగా నిశ్చయముగా నపుంసకుడు పుట్టుచున్నాడు.

23. నపుంసకే దారపఖేటసంస్థే
నపుంసకాఖేచరసంయుతశ్చేత్ ।
సర్వేషు శాస్త్రేషు కథాప్రశస్తాః
నపుంసయోగం మునయో వదన్తి ॥

టీ :- నపుంసకే= నపుంసకగ్రహము; దారపఖేటసంస్థే = సప్తమాధిపతితో కలసినను, నపుంసకాఖేచరసంయుతశ్చేత్ = నపుంసక

గ్రహముతోకలసినను; సర్వేషు శాస్త్రేషు = సమస్తశాస్త్రములయందు కథాప్రశస్తాః = పురాణాదిగాథలయందు గొప్పవారైన; మునయః = మునులు; నపుంసయోగం = నపుంసకయోగమని; వదంతి = చెప్పుచున్నారు.

తా :- నపుంసకగ్రహము కళత్రస్థానాధిపతితో కలసినను, కళత్రస్థానములో నున్నను సమస్తశాస్త్రములయందు, పురాణాది గాథలయందు గొప్పవారైన మునులచేత ఇది నపుంసకయోగమని చెప్పబడినది.

24. శుభే స్యా ద్ద్విజేశాలయే లగ్న నాథ స్తదా విప్రజాతి
స్తథోచ్చేధికేంద్రే యథా క్షత్రియ స్స్యాత్ ।
తదా క్షత్రియపక్షే పరిక్షీణవీర్య స్తదా శూద్రజాతిః ॥

టీ :- లగ్ననాథః=లగ్నాధిపతి; శుభే=శుభుడైన; ద్విజేశాలయే= చంద్రక్షేత్రమందున్న యెడల; తదా=అప్పుడు, విప్రజాతిః=బ్రాహ్మణజాతికలవాడగును; తథా = అనిధముగా, అధి ఉచ్చే=అత్యుచ్చయందు; అధి కేంద్రే = ప్రబలకేంద్రమందున్న; యదా = ఎప్పుడో; తదా= అప్పుడు; క్షత్రియస్స్యాత్=క్షత్రియజాతికలవాడగును. క్షత్రియపక్షే= క్షత్రియపక్షములో లగ్నాధిపతియుండి; పరిక్షీణవీర్యః = బలహీనుడైనచో, శూద్రజాతిః=శూద్రజాతికి చెందినవాడగును.

తా :- లగ్నాధిపతి శుభుడై చంద్రక్షేత్రమందున్న యెడల అప్పుడు బ్రాహ్మణజాతి కలవాడగును. అవిధముగానే లగ్నాధిపతి అత్యుచ్ఛయందుగాని, ప్రబలకేంద్రమందుగాని ఉన్నచో క్షత్రియజాతి కలవాడగును క్షత్రియపక్షములో

లగ్నాధిపతియుండి బలహీనుడైనచో శూద్రజాతికి చెందినవాడగును.

25. యదా మందయోగా త్తదా చాంత్యజాతిః ।
బలం వా విచింత్యం పరివాచ్యం ।

టీ :- యదా మందయోగాత్=ఎప్పుడు లగ్నాధిపతికి శనిసంబంధముండునో; తదా=అప్పుడు; అంత్యజాతిః=చివరిజాతి కలవాడగునని; బలం వా విచింత్యం=బలమును ఆలోచించి చివరిజాతి గలవాడగునని పరివాచ్యం=చెప్పతగినది.

తా :- ఎప్పుడు లగ్నాధిపతికి శనిసంబంధముండునో అప్పుడు బలమును ఆలోచించి చివరిజాతివాడగునని చెప్పవలయును.

26. లగ్నేశే యది కేంద్రకోణసహితే మిత్రాలయే లాభగే
కీర్తిశ్చాపి విలగ్నసప్తనవమే కర్కే మృగే వృశ్చికే ।
జీవో వా యది సంస్థితశ్శశధరో చారామసంస్థాపకః
దేవాగారతటాకనిర్మలతరోస్సంస్థాపకో భూతలే ।

టీ :- లగ్నేశే=లగ్నాధిపతి; కేంద్రకోణసహితే=కేంద్రకోణాధిపతులతో కూడినను; మిత్రాలయే=మిత్రక్షేత్రమందున్నను; లాభగే=లాభమందున్నను; కీర్తిశ్చాపి=కీర్తికలుగును; విలగ్నసప్తనవమే=లగ్నమందు సప్తమమందు నవమమందు; కర్కేమృగేవృశ్చికే=కర్కాటకమునందు మకరమందు వృశ్చికమునందును; జీవో వా=బృహస్పతి, శశిధరః=చంద్రుడును; యదిసంస్థితః=ఉన్నచో; భూతలే=భూతలమున; ఆరామసంస్థాపకః=తోటలునిర్మించేవాడును; దేవా ... నిర్మలతరోః=దేవాలయములు చెఱువులు మంచిచెట్లు; సంస్థాపకః=స్థాపించేవాడగును (మంచిచెట్లు అనగా అశ్వత్థాదివృక్షములు).

తా :- లగ్నాధిపతి కేంద్రకోణాధిపతులతో కూడిన కీర్తిగలవాడగును. గురుడు లగ్నమందుగాని, సప్తమమందుగాని యుండి చంద్రుడు కర్కాటక, మకర వృశ్చికరాసులయం దున్నట్లయితే తోటలు నిర్మించువాడును, దేవాలయములు చెఱువులు మంచివృక్షములు భూలోకములో నిర్మించు వాడు నగును.

25. లగ్నాధిపే శుభయుతే యది తుంగభాగే
కేంద్రత్రికోణసహితే శుభదృష్టియుక్తే।
కర్మాధిపేన సహితే యది వా స్వగేహే
ఆయుష్యకీర్తిధనధాన్యసమృద్ధి మేతి।

టీ :- లగ్నాధిపే=లగ్నాధిపతి; శుభయుతే=శుభులతో కూడినను; తుంగభాగేయది=ఉచ్చను పొందినను; కేంద్రత్రికోణసహితే=కేంద్రకోణాధిపతులతో కలసినను; శుభదృష్టియుక్తే=శుభులదృష్టి కలిగినను; కర్మాధిపేనసహితే=దశమాధిపతితో కలసినను; స్వగేహే యది= స్వక్షేత్రవర్తి యైనను; ఆయుష్యకీర్తిధనధాన్యసమృద్ధిం = ఆయు ర్దాయమును, మంచికీర్తిని, ధనధాన్యసమృద్ధిని; ఏతి = పొందు చున్నాడు.

తా :- లగ్నాధిపతి శుభులతో కలసినను, ఉచ్చను పొందినను, కేంద్రకోణాధిపతులతో కలసినను, శుభులదృష్టి కలిగినను, దశమాధిపతిచేత చూడబడినను, స్వక్షేత్రమం దున్నను జాతకుడు ఆయుర్దాయము, మంచికీర్తి, ధనధాన్య సమృద్ధిని పొందుచున్నాడు.

26. పాపే విలగ్నాధిపతౌ సరాహౌ
కేంద్రస్థితే కర్మణి పాపఖేటే ।
నీచగ్రహే లగ్నగతేర్కదృష్టే
దుష్కీర్తియుక్తః స భవేత్తదానీమ్ ॥

టీ :- లగ్నాధిపతౌ=లగ్నాధిపతి; పాపే=పాపుడై; సరాహౌ=రాహువుతో కూడుకొని; కేంద్రస్థితేసతి=కేంద్రమందున్నచో; పాపఖేటే = పాపగ్రహము; కర్మణి=దశమమందును; నీచగ్రహే = నీచగ్రహము; లగ్నగతే=లగ్నముండుండి; అర్కదృష్టేసతి = సూర్యునిచే చూడబడినను; తదానీం=అప్పుడు; సః=ఆ జాతకుడు; దుష్కీర్తియుక్తః=అపకీర్తితోకూడినవాడు; భవేత్ = అగును.

తా :- లగ్నాధిపతి పాపుడై, రాహువుతోకూడి కేంద్రమందున్నచో పాపగ్రహము దశమమందుండి నీచగ్రహము లగ్నమందుండి సూర్యునిచే చూడబడిన ఆజాతకుడు అపకీర్తితో కూడినవాడగును.

27. పాపే విలగ్నేఽశుభవీక్షితే చే
ల్లగ్నేశ్వరే నీచగృహే తదంశే ।
భౌమాదియోగే విబలే తదీశే
కరాళవర్ణం కథయంతి తజ్జ్ఞాః ॥

టీ :- విలగ్నే = లగ్నమునందు; పాపే = పాపుడు; అశుభవీక్షితే చేత్ = పాపులచే చూడబడినను; లగ్నేశ్వరే = లగ్నాధిపతి; నీచగృహే = నీచరాశియందున్నను; తదంశే=నీచాంశలోనున్నను; భౌమాదియోగే=కుజాదిపాపులతో కలసినను; తదీశే = లగ్నాధిపతి;

విబలే=బలహీనుడైనను; తజ్ఞాః = దైవజ్ఞులు; కరాళవర్ణం = వికృత వర్ణము కలవా డగునని, కథయన్తి = చెప్పుచున్నారు.

తా :- లగ్నమందు పాపుడుండి పాపులచే చూడబడినను, లగ్నాధిపతి నీచరాశియందున్నను నీచాంశనుపొందినను కుజాదిపాపులతో కలసినను లగ్నాధిపతి బలహీనుడైనను వికృతవర్ణము కలవా డగునని దైవజ్ఞులు చెప్పుచున్నారు.

28. పాపీ బలాఢ్యః స్వగృహం ప్రసన్నః
సౌమ్యాః స్వగేహే చరరాశియుక్తాః ।
చతుష్పదాం యోనిషు జన్మ తస్య
లగ్నే వద న్త్యత్ర మహానుభావాః ॥

టీ :- లగ్నే = లగ్నమందు; పాపీ బలాఢ్యః = పాపుడు బలవంతుడైనను, సౌమ్యాః = శుభగ్రహములు; స్వగేహే = స్వక్షేత్రవర్తులై; చరరాశియుక్తాః = చరరాశ్యధిపతులతో కూడినను; చతుష్పదాం= చతుష్పాదజంతువుల (పశువుల) యొక్క; యోనిషు = యోనులందు జన్మ = జన్మను; మహానుభావాః = మహానుభావులు; వదన్తి = చెప్పుచున్నారు.

తా :- పాపుడు బలవంతుడై లగ్నమందుండి, శుభగ్రహములు స్వక్షేత్రవర్తులై చరరాశ్యధిపతులతో కూడినను (పశుజన్మను) పశువువలె సంచరించువాడని చెప్పబడుచున్నాడు.

29. గ్రహయోగేక్షణాభ్యాం చ బలాబలవశాదపి ।
లగ్నేశ్వరఫలం ప్రోక్తం శ్రీమద్వేంకటశర్మణా ॥

టీ :- శ్రీమద్వేంకటశర్మణా = శ్రీవేంకటశర్మచే; గ్రహయోగేక్షణాభ్యాం = గ్రహములయొక్క కలియకచేతను, చూచుటచేతను; బలాబలవశాదపి = పరిబల దుర్బలవశముచేతను; లగ్నేశ్వరబలం = లగ్నాధిపతియొక్క బలము; ప్రోక్తం = చెప్పబడినది

## పరిశిష్టము

30. తత్తద్భావార్థకామేశో రంధ్రభావైర్యుతోయది ।
ఈక్షితోవాపి తత్పాకే మరణం ప్రాప్నుయాద్ధ్రువమ్ ॥

టీ :- తత్తద్భావార్థకామేశః = ఆయాభావాధిపతులు ధనాధిపతి, సప్తమాధిపతి; రంధ్రభావైః = అష్టమాధిపతితోటి, ఆయాభావాధిపతుల తోటి; యుతోయది = కలిసినను; ఈక్షితోపివా = చూడబడినను; తత్పాకే = ఆదశాకాలమందు; మరణం = చావును; ధ్రువం = నిశ్చయముగా; ప్రాప్నుయాత్ = పొందును.

తా :- ఆయాభావాధిపతులు ద్వితీయసప్తమాష్టమాధిపతులతో కూడినను, చూడబడినను ఆదశాకాలమందు మరణము తప్పక కలుగును.

తనుభావము సమాప్తము.

# అథ ధనభావః

1. సుఖీ తదీశే శుభదృష్టియుక్తే
స్వోచ్చేఽథ వా జన్మని సుప్రసన్నే।
చంద్రోఽథ వా వాసరనాయకో వా
ముఖే యదా తాదృశవర్ణయుక్తః॥

టీ:- తదీశే=ధనాధిపతి, శుభయుక్తే = శుభులదృష్టితోకూడిన; స్వోచ్చే=తనకుఉచ్చపట్టినను, అథవా = లేక, సుప్రసన్నే = సుముఖమైన స్వక్షేత్రమైనను; సుఖీ = సుఖవంతుడు; స్యాత్ = అగును; చంద్రః = చంద్రుడుగాని, అథవా = లేకపోతే; వాసరనాయకో వా= సూర్యుడైనను; యదా = ఎప్పుడు, ముఖే=ద్వితీయమందు; స్యాత్ = ఉండునో; తాదృశవర్ణయుక్తః = అటువంటివాని రంగుతో కూడినవాడగును.

తా:- ధనాధిపతి శుభులయొక్క దృష్టితో కూడినను, తనకు ఉచ్చపట్టినను లేక స్వక్షేత్రవర్తి అయినను ధనముతో సుఖవంతుడగును ద్వితీయమందు చంద్రుడుగాని, సూర్యుడుగాని ఉన్నచో వారియొక్క రంగుకల నేత్రములుకలవాడగును.

2. లగ్నేశ్వరే విత్తపతౌ స్వతుంగే
స్వర్క్షేఽథ వా జన్మని సౌమ్యదృష్టే।
తత్కారకే వా శుభఖేటయుక్తే
తథా విశాలాపృతరక్తనేత్రః।

టీ:- విత్తపతౌ = ధనాధిపతి; లగ్నేశ్వరే = లగ్నాధిపతియై; స్వతుంగే=తనకుఉచ్చపట్టినను; స్వర్క్షే=స్వక్షేత్రమైనను; అథవా=లేక; జన్మని=లగ్నము; సౌమ్యదృష్టే = సౌమ్యగ్రహముచే చూడబడినను;

తత్కారకేవా = ధనకారకుడు; శుభఖేటయుక్తే = శుభగ్రహములచే చూడబడినను; విశాల = విశాలమైన, అవృత=అవరించబడిన; రక్త నేత్రః=ఎర్రని నేత్రములుకలవాడు; స్యాత్ = అగును.

తా :- ధనాధిపతి లగ్నాధిపతిఅయి తనకు ఉచ్చపట్టనను స్వక్షేత్రమైనను లేక లగ్నము శుభగ్రహములచే చూడబడినను ధనకారకుడు శుభగ్రహములచే చూడబడినను విశాల నేత్రములతో ఆవరింపబడి ఎర్రని నేత్రములు కలవాడగును.

3. ధనేశే చంద్రసంయుక్తే ధవళాక్షో భవే న్నరః।
రవిణా సంయుతో వాపి నేత్రాంతో రక్తరేఖగః॥

టీ :- ధనేశే = ధనాధిపతి; చంద్రసంయుక్తే = చంద్రునితో కలసిన; నరః=నరుడు; ధవళాక్షః=తెల్లని నేత్రములుకలవాడు; భవేత్ = అగును; రవిణా = సూర్యునితో; సంయుతో వా=కలసిన; రక్తరేఖగః= ఎర్రని రేఖలుగల; నేత్రాంతః= కనుగొనలు కలవాడగును.

తా :- ధనాధిపతి చంద్రునితో కలసిన జాతకుడు తెల్లని నేత్రములు కలవాడగును. సూర్యునితో కలసిన ఎర్రని రేఖలుగల కనుగొనలు కలవాడగును.

4. మందశ్చ లగ్నపతినా సహితో హ్యనాథో
జాత్యంధకో భవతి ధాతృభవాన్వితోపి।
రిఃఫే ధరాసుతయుతే నయనం హి వామం
నాశం తథా వదతి సూర్యసుతే పరస్య॥

టీ:-మందః=శని; లగ్నపతినా=లగ్నాధిపతితో;సహితః=కూడినవాడై; ధాతృభవాన్వితోపి=బ్రహ్మరుద్రగ్రహములతోకూడినను; అనాథః= దిక్కులేనివాడును; జాత్యంధకః = పుట్టుగ్రుడ్డివాడును; భవతి = అగు

చున్నాడు; సూర్యసుతే = శని; రిఃఫే = ద్వాదశమందు; ధరాసుత యుతే = కుజునితోకూడిన; నరస్య = అపురుషునకు; వామం = ఎడమదైన; నయనం = నేత్రముమ; నాశం = నాశమును; వదంతి = చెప్పుచున్నారు.

తా :- శని లగ్నాధిపతితోకూడినవాడై బ్రిహ్మారుద్రి గ్రిహములతో కలిసినచో దిక్కులేనివాడు, పుట్టుగుడ్డివాడు అగును. శని ద్వాదశమందుండి కుజునితోకూడిన అపరునకు ఎడమనేత్రము నాశమని చెప్పుచున్నారు.

5. నేత్రే యదా పాపబహుత్వయోగే
శనేశ్చ భౌమస్య చ వీక్షణేఽపి
వదంతి నేత్రద్వయనాశనం హి
శుభాశుభై ర్బుద్బుదలోచనం స్యాత్
క్షుద్రై ర్భవేత్ దోషయుతేక్షణోఽత్రి ॥

టీ :- నేత్రే = నేత్రస్థానము; యదా = ఎప్పుడు; పాపబహుత్వ యోగే = పాపులతో సంబంధమున్నను; శనేశ్చ భౌమస్య చ = శనర్యంగారకుల; వీక్షణేపి = చూచునందును; నేత్రద్వయనాశనం = నేత్రనాశనమును; వదంతి = చెప్పుచున్నారు; శుభాశుభైః = శుభపాపులతో కూడినను చూడబడినను; బుద్బుదలోచనః = బుడగవంటి నేత్రములుకలవాడు; స్యాత్ = అగును; క్షుద్రైః = పాపులతోకూడినను చూడబడినను; దోషయు తేక్షణః = దోషముతోకూడిన నేత్రములు కలవాడు; భవేత్ = అగును.

తా :- నేత్రస్థానమునకు బహుపాపులతో సంబంధ ముండి శనర్యంగారకులచే చూడబడిన నేత్రనాశనమును చెప్పు చున్నారు. నేత్రస్థానము శుభపాపులతో కూడినను చూడబడి నను బుడగలవంటి నేత్రములుకలవాడగును. పాపులతో కూడి

నను చూడబడినను దోషములతో కూడిన నేత్రములు కల వాడగును.

6. కుటుంబరాశేరధిపే తు సౌమ్య
కేంద్రస్థితే స్వోచ్చసుహృద్గృహేఽపి ।
సౌమ్యర్క్ష యుక్తే యది జాతకస్య
కుటుంబసంరక్షణ భాగ్విభూతిః ॥

టీ :- కుటుంబరాశేరధిపేతు = కుటుంబరాశ్యధిపతి; సౌమ్య కేంద్రస్థితే = శుభకేంద్రమునందుండగా; స్వోచ్చ .. గృహేపి = తనకుచ్చ పట్టినను, మిత్రగృహమందున్నను; అత్ర = కుటుంబమునందు; సౌమ్యర్క్ష యుక్తే యది = శుభగ్రహమున్న, జాతకస్య = జాతకునకు; కుటుంబసం రక్షణభాక్ = కుటుంబమును రక్షించె, విభూతిః = ఐశ్వర్యముకలుగును.

తా :- కుటుంబరాశ్యధిపతి శుభకేంద్రములయందున్నను, ఉచ్చపట్టినను, మిత్రక్షేత్రమందున్నను కుటుంబమందు శుభగ్రహమున్న ఆజాతకుడు కుటుంబమును సంరక్షించే ఐశ్వర్యము కలవాడగును

7. గురౌ కుటుంబే నృపతౌ యది స్యాత్
భృగౌ బుధే తాదృశభావనాథే ।
స్వక్షేత్రగే మిత్రగృహేథ వా స్యా
త్పరోపకారీ జనరంజక స్స్యాత్ ॥

టీ :- గురౌ = బృహస్పతి, కుటుంబె = కుటుంబమునందున ; నృపతౌ = అధికారికుడగాని (జాతకరాజు); భృగౌ = శుక్రుడుగాని బుధే = బుధుడుగాని; తాదృశభావనాథే = కుటుంబభావమునకు అధిపతు లైన; స్వక్షేత్రగే = స్వక్షేత్రమునందున్నను; అథవా మిత్రగృహే = లేక

మిత్రగృహమందున్నను, పరోపకారీ = ఇతరుల కుపకారము చేయు వాడు; జనరక్షకః = జనులను రక్షించువాడు; స్యాత్ = అగును.

తా :- బృహస్పతి కుటుంబమునందును, ఆత్మకారకుడు (అనగా జాతకరాజు) గాని శుక్రబుధులుగాని కుటుంబ భావమున కధిపతియైనను లేక స్వక్షేత్రమందున్నను, మిత్ర క్షేత్రమందున్నను పరులకుపకారము చేయువాడు, జనులను రక్షించువాడు నగును.

8. కుటుంబనాథే పరమోచ్చభావే
జీవేన సూర్యేణ చ సంయుతే వా ।
తదా భవే త్తద్భవనే హి ధీరః
ప్రతాపవా న్జీవసహస్రప శ్చ ।

టీ :- కుటుంబనాథే = కుటుంబాధిపతి; పరమోచ్చభావే = అత్యుచ్చను పొందినట్లయితే; జీవేన సూర్యేణ చ సంయుతే వా=బృహస్పతిచేతను, సూర్యునిచేతను కూడినను, చూడబడినను; తద్భవనే = ఆయింటియందు; ధీరః = ధైర్యశాలియు, సహస్రపశ్చ = వేయి మందిని రక్షించువాడును; ప్రతాపవాన్ = శౌర్యము కలవాడును; భవేత్ = అగును.

తా :- కుటుంబాధిపతి అత్యుచ్చను పొంది గురు సూర్యులచే చూడబడినను, కూడినను ఆయింటియందు ధైర్య శాలి, వేయిమందిని రక్షించువాడు, మంచి ప్రతాపము కల వాడును పుట్టును.

9. విత్తేశ్వరం పశ్యతి లగ్ననాథే
యుతే స్వవీర్యా ద్ధన మేతి శ్లోకః ।

తృతీయలాభాధిపకారకాభ్యాం
దృష్టే యుతే తాదృశ మేతి విత్తమ్ ॥

టీ :- లగ్ననాథే = లగ్నాధిపతి; విత్తేశ్వరం = ధనాధిపతిని; పశ్యతి = చూచినను; యుతే = కూడినను; జాతః = జాతకుడు; స్వవీర్యాత్ = తనపరాక్రమమువల్ల; ధనం = ధనమును; ఏతి = పొందుచున్నాడు; తృతీయ ... కాభ్యాం = తృతీయలాభకారకులచేత తృతీయలాభాధిపతులచేతను; దృష్టే = చూడబడినను; తాదృశం = అటువంటి; విత్తం = ధనమును; ఏ. = పొందుచున్నాడు.

తా :- లగ్నాధిపతి ధనాధిపతిని చూచినను, కలిసినను జాతకుడు తనశక్తివలన ధనమును పొందుచున్నాడు. లగ్నాధిపతి తృతీయలాభాధిపతులలోను, తృతీయలాభకారకులతోను కూడినను, చూడబడినను తనపరాక్రమమువల్లనే ధనమును పొందుచున్నాడు.

10. ధర్మస్థానాధిపార్కాభ్యాం దృష్టే యుక్తే ధనే యది ।
పితృమూలా ద్ధనం సోపి చంద్రే మాతృధనాగమః ॥

టీ :- ధనే = ధనస్థానము; ధర్మస్థానాధిపార్కాభ్యాం = ధర్మస్థానాధిపతిచేతను, సూర్యునిచేతను, దృష్టే = చూడబడిన; యుక్తే = కూడిన; సః = ఆజాతకుడు; పితృమూలాత్ = తండ్రిమూలకముగా; ధనం = ధనమును; ఏతి = పొందుచున్నాడు, చంద్రే = చంద్రుడున్నను, చూచినను; మాతృ = తల్లిమూలకముగా; ధనాగమః = ధనము వచ్చును.

తా :- ధనస్థానము భాగ్యస్థానాధిపతిచేతను, సూర్యునితో కూడినను, చూడబడినను ఆజాతకుడు తండ్రిమూలక

ముగా ధనమును పొందుచున్నాడు. ఆస్థానములో చంద్రు డున్నను, చూడబడినను తల్లిమూలకముగా ధనమువచ్చును.

11. కోణేపి లగ్నే ఫణిరర్థనాథే
షష్ఠస్థితే ద్వాదశరాశినీచే ।
చంద్రే చ లాభాధిపశత్రునీచే
పుంసాం ధనం తస్కరమూలమేవ ॥

టీ :- ఫణిః = రాహువు; కోణే = కోణమందుకాని; లగ్నే = లగ్నమందుగాని యున్నయెడల, అర్థనాథే = ధనాధిపతి; షష్ఠస్థితే = షష్ఠమందున్నను; ద్వాదశరాశినీచే = వ్యయమందైన, నీచయందైన ఉన్నయెడల; చంద్రే = చంద్రుడు; లాభాధిపశత్రునీచే = లాభాధిపతియైన శత్రుక్షేత్రములోనున్నను, నీచపట్టినను; పుంసాం = పురుషులకు; ధనం = ఆర్జించబడ్డధనము, తస్కరమూలమేవ = దొంగితనమువలన వచ్చినదగును.

తా :- రాహువు కోణమందుకాని, లగ్నమందుకాని ఉన్నను, ధనాధిపతి షష్ఠమందున్నను, నీచయందున్నను చంద్రుడు లాభాధిపతియై శత్రుక్షేత్రములో నున్నను, నీచ పట్టినను పురుషులకు ధనము దొంగతనమువలన ఆర్జించిన దగును.

12. వ్యయేశే ధర్మరాశిస్థే రిఃఫస్థే ధననాయకే ।
దుఃస్థే ధనేశే నీచే వా రాజదండో ధనక్షయః ॥

టీ :- వ్యయేశే = వ్యయాధిపతి, ధర్మరాశిస్థే = ధర్మస్థానములో నున్నను; ధననాయకే = ధనాధిపతి; రిఃఫస్థే = వ్యయస్థానమం దున్నను: ధనాధిపే = ధనాధిపతి; దుఃస్థే = పాపక్షేత్రమందున్నను;

నీచే = నీచపట్టినను; రాజదండో ధనక్షయః = రాజదండనము, ధన క్షయము అగును.

తా :- వ్యయాధిపతి భాగ్యస్థానములోనుండి ధనాధిపతి వ్యయమందుండి పాపక్షేత్రమందున్నను, నీచపట్టినను రాజ దండనము, ధనక్షయము కలుగును.

13. దినేశకరలుప్తే తు ధనేశే నీచరాశిగే ।
పాపాన్వితే ధనే రంధ్రే ఋణగ్రస్తో భవే న్నరః ॥

టీ :- ధనేశే = ధనాధిపతి; దినేశకరలుప్తే=సూర్యునియొక్క కిరణములచేత లోపింపబడినను; నీచరాశిగే=నీచరాశిలో నున్నను; ధనే రంధ్రే = ధనస్థానము, అష్టమము; పాపాన్వితే = పాపులతో కూడినను; నరః = మానవుడు; ఋణగ్రస్తః = ఋణములతో కూడినవాడు; భవేత్ = అగును.

తా :- ధనాధిపతి అస్తంగతుడైనను, నీచరాశిలో నున్నను, ధనస్థానము అష్టమస్థానపు పాపులతో కూడినను ఆమానవుడు ఋణములో మునిగినవాడగును.

14. వాక్స్థానపేనాపి యుతేర్కపుత్రే
పాపై ర్యుతే వాతభయా త్ప్రమాదః ।
సూర్యస్తు కోపా ద్భవతి ప్రమాదో
రాజ్ఞః కుజే చోష్ణభయా త్ప్రమాదః ।

టీ :- అర్కపుత్రే = శని; వాక్స్థానపేనాపి యుతే = వాక్స్థానాధిపతితో కూడినను; పాపైః = పాపులతో; యుతే = కూడినను; వాతభయాత్ = వాతభయమువలన; ప్రమాదః = ప్రమాదము; సూర్యస్తు = సూర్యుడైనను; కోపాత్తు = కోపమువలనను; రాజ్ఞః =

రాజావలనను; పరిమాదః = పరిమాదము; భవతి = అగుచున్నది; కుజేచ = కుజుడున్న; అగ్నిభయాత్ = అగ్నిభయమువలన; ప్రమాదః = ప్రమాదము సంభవించును.

తా:- శని వాక్స్థానాధిపతి (అనగా ద్వితీయాధిపతి)తో కలసినను, పాపులతో కూడినను వాతభయమువల్ల ప్రమాదము కలుగును. ఆద్వితీయాధిపతి రవితో కూడిన కోపము వలనను, రాజావలనను పరిమాదము కలుగును. కుజునితో కూడిన అగ్నిప్రమాదము కలుగును.

15. తదీశ్వరేణాపి యుతేర్కపుత్రే
సరాహుకేత్వోరరిభావయుక్తే।
రాహుస్థితస్థాధనసంయుతే వా
భుక్తౌ తథా తాలుభవాశ్చ రోగాః ॥

టీ:- అర్కపుత్రే = శని; తదీశ్వరేణాపి = ధనాధిపతితో కూడినను; సరాహుకేత్వోః = రాహుకేతువులకు; అరిభావయుక్తే = షష్ఠస్థితి కలిగినను; రాహుస్థితస్థాధనసంయుతే = ద్వితీయమందున్న రాహువుతో కలసినను; భుక్తౌ = భోజనసమయమున; తాలుభవాః = తాలువులయందుపుట్టిన; రోగాః = రోగములు; భవంతి = అగుచున్నవి.

తా:- శని ధనాధిపతితో కూడినను, రాహుకేతువులతో కూడినను, ధనాధిపతికి షష్ఠస్థితి కలిగినను ధనాధిపతి ధనస్థానమందుండి రాహువుతో కలసినను భోజనమునకు బాధ కలిగించు తాలువ్యాధి కలుగును.

16. రాజ్యాధినాథే తనుభావయుక్తే
సనేత్రిగే భూమిపతేః ప్రకోపాత్ ।
అక్ష్ణోః స్సముత్పాటన మాహు రార్యా
నీచాంశగే పాపయుతే తథైవ ।

టీ:- రాజ్యాధినాథే = రాజ్యాధిపతి; తనుభావయుక్తే = లగ్నమందుండి; సనేత్రిగే = ద్వితీయస్థానమందున్నవాడైనను; నీచాంశగే = నీచాంశను పొందినను; పాపయుతే = పాపులతోకూడినను; భూమిపతేః ప్రకోపాత్ = రాజుయొక్క కోపమువల్ల; అక్ష్ణోః = నేత్రములయొక్క; సముత్పాటనం = పీకుటను; ఆర్యాః = పెద్దలు; ఆహుః = చెప్పుచున్నారు.

తా:- రాజ్యాధిపతి లగ్నమందున్నను, ద్వితీయమందున్నను, నీచాంశను పొందినను, పాపులతో కూడినను రాజుయొక్క కోపమువలన నేత్రములు పీకుట కలుగునని పెద్దలు చెప్పుచున్నారు.

17. భుక్తీశ్వరే తూచ్చనిశాకరాభ్యాం
కేంద్రే గతే రాజతభుక్తిపాత్రిమ్ ।
సచ్చంద్రశుక్రామరనాథపూజ్యైః
కేంద్రస్థితైస్స్వర్ణమయం హి పాత్రిమ్ ।

టీ:— భుక్తీశ్వరే = ద్వితీయాధిపతి; ఉచ్చనిశాకరాభ్యాం = ఉచ్చగ్రహముచేత. చంద్రునిచేత; కేంద్రే గతే = కేంద్రము యందున్నచో; రాజతభుక్తిపాత్రం = వెండిభోజనపాత్రయును; సచ్చంద్రశుక్రామరనాథపూజ్యైః = శుభచంద్రుడు, శుక్రుడు, బృహస్పతి, కేంద్రే = కేంద్రములయందు; స్థితాః = ఉన్నచో; స్వర్ణమయం = బంగారపు; పాత్రిం = పాత్రి ఉండును.

తా :- ద్వితీయాధిపతి ఉచ్చగ్రహముతోను, చంద్రునితో కేంద్రమందున్న వెండిభోజనపాత్ర యుండును. శుభ చంద్రుడు, శుక్రుడు, గురుడు కేంద్రములయందున్న బంగారపు ఆకు ఉండును.

18. లగ్నేశ్వరేణ సహితే శ్శనిరర్థనాథః
షష్ఠే స్థితే యది తదా ప్రవదంతి లోహ
నాశం వదంతి కిల భుక్తిపతౌ బలాఢ్యే
శుక్రేక్షితేన సహితే యది సౌమ్యదృష్టే
విచిత్రపాత్రం ప్రవదంతి తజ్జ్ఞాః ।

టీ :- శనిః = శని, లగ్నేశ్వరేణ సహితః = లగ్నాధిపతితో కూడినచో, అర్థనాథః = ధనాధిపతి, షష్ఠే స్థితే = షష్ఠమందున్న; లోహనాశం = లోహపాత్ర లేకుండుట యని; వదంతి = అందురు; భుక్తిపతౌ = ధనాధిపతి; బలాఢ్యే = బలుడై; శుక్రేక్షితేన = శుక్రవీక్షణముతో; సహితే = కూడినను; సౌమ్యదృష్టే యది = శుభులచే చూడబడినను; తజ్జ్ఞాః = వేత్తలు, విచిత్రపాత్రం = చిత్రములైన పాత్రలను; ప్రవదంతి = చెప్పుచున్నారు.

తా:- శని లగ్నాధిపతితో కూడి షష్ఠమందు ధనాధిపతితో కూడియున్నవానికి లోహపాత్ర యుండదు. ధనాధిపతి బలుడై శుక్రదృష్టి కలిగినను, శుభులచే చూడబడినను విచిత్రమైన పాత్రలుండునని వేత్తలు చెప్పుదురు.

19. భుక్తీశ్వరే కేంద్రగతే బలాఢ్యే
శుక్రామరేజ్యేందుసుతైర్బలాఢ్యైః ।

తై రేవ యుక్తో యది వీక్షితో వా
పుమా నవాప్నోతి ఫలం విశేషతః ।

టి.- భుక్తీశ్వరే = ధనాధిపతి; బలాఢ్యే కేంద్రగతే = బలవంతుడై కేంద్రగతుడైనను; శుక్రామరేజ్యేందుసుతైః = శుక్రబృహస్పతిబుధులలో నెవరచేతనైన చూడబడినను, కలసినను; బలాఢ్యః = బలవంతుడగును, తైరేవ = శుక్రబృహస్పతిబుధులచే; వీక్షితః = చూడబడినను; పుమాన్ = పురుషుడు; విశేషతః ఫలం = విస్తారంబలమును; అవాప్నోతి = పొందుచున్నాడు.

తా :- ధనాధిపతి బలవంతుడై కేంద్రగతుడైనను శుక్రబృహస్పతిబుధులలో నెవరిచేతనైన కలసినను, చూడబడినను బలవంతు డగును. శుక్రాది మూడుగ్రహములచే చూడబడిన విశేషబలవంతు డగును.

20. భుక్తిస్థానేఽశుభయుతే తదీశేఽశుభసంయుతే ।
జన్మప్రభృతి దారిద్ర్యం భిక్షాన్నం ప్రాప్నుయాన్నరః ।

టి .- భుక్తిస్థానే = ధనస్థానము; అశుభయుతే = పాపులతో కూడిన; తదీశే = ధనాధిపతి; అశుభసంయుతే = పాపులతోకూడిన; నరః = మానవుడు; జన్మప్రభృతి = పుట్టినది మొదలు; దారిద్ర్యం = దరిద్రమును; భిక్షాన్నం = భిక్షాన్నమును; ప్రాప్నుయాత్ = పొందును.

తా :- ధనస్థానము పాపులతో కూడి ధనాధిపతి పాపులతో కూడినను ఆమానవుడు పుట్టినది మొదలు దారిద్ర్యమును భిక్షాన్నమును పొందును.

21. తత్స్థానాధిపతౌ రాహుయుక్తే తత్క్షేత్రగే యది ।
షష్ఠే చ దంతపతనం తథైవ బుధసంయుతే ।

టీ :- తత్స్థానాధిపతౌ = ద్వితీయాధిపతి; రాహుయుక్తే = రాహువుతో కూడి; తత్క్షేత్రగే = రాహుక్షేత్రమందున్నను; షష్ఠే = షష్ఠస్థానము, బుధసంయుతే = బుధునితో కూడినను; దంతపతనం = దంతము లూడిపోవును.

తా :- ద్వితీయాధిపతి రాహువుతో కూడి రాహుక్షేత్రమందున్నను, షష్ఠస్థానము బుధునితో కూడినను పళ్ళు ఊడిపోవును.

22. జీవే ద్వితీయే సుఖగే సుఖేశే
శుక్రేక్షితే పాపదృశావిహీనే ।
పూర్ణేందుదృష్టే యది మాననాథే
భాగ్యస్థితే వాక్యకళాప్రవీణః ॥

టీ :- జీవే = గురుడు; ద్వితయే = ద్వితీయస్థానమందున్నను; సుఖేశే = చతుర్థాధిపతి; సుఖగే = చతుర్థమందున్నను; పాపదృశా = పాపునియొక్క దృష్టితో; విహీనే = రహితమై; శుక్రేక్షితే = శుక్రునిచే చూడబడినను; మాననాథే = దశమాధిపతి; భాగ్యస్థితే = భాగ్యమందుండి; పూర్ణేందుదృష్టే = పూర్ణచంద్రునిచే చూడబడిన; వాక్యకళా = వక్తృత్వమునందు; ప్రవీణః = సమర్థుడగును.

తా :- గురుడు ద్వితీయస్థానమందుండినను, చతుర్థాధిపతి చతుర్థమందున్నను, పాపునియొక్క దృష్టి లేకుండగా శుక్రునిచే చూడబడుచు దశమాధిపతి భాగ్యస్థానమందుండి పూర్ణచంద్రునిచే చూడబడినను వాక్చాతుర్యము కలవాడగును.

23. కుటుంబే వా కళత్రే వా పాపదృగ్యోగసంయుతే ।
తాదృశే యది నాథేన కళత్రాంతరభాగ్భవేత్ ॥

టీ:- కుటుంబే వా = కుటుంబస్థానముకాని; కళత్రే వా = కళత్రస్థానముగాని; పాపదృగ్యోగసంయుతే = పాపసంబంధముగాని, చూడబడినగాని; కళత్రాంతరభాక్ = ద్వితీయకళత్రవంతుడగును; నాథేన యది = కళత్రస్థానాధిపతితో కూడిన, తాదృశః = అట్టికళత్రము కలవాడగును.

తా:- కుటుంబస్థానములోకాని, కళత్రస్థానములోకాని పాపులున్నను, వారిచే చూడబడినను ద్వితీయకళత్రవంతుడగును. కళత్రస్థానాధిపతితో కూడినను అట్లే జరుగును.

24. నాథకారకభావానాం బలాబలవశా త్తదా।
ద్వితీయస్థానపే సర్వం ఫల మేత త్ప్రచక్షతే॥

టీ:- ధనకారక భావానాం = అధిపతిభావకారకులయొక్క; బలాబలవశాత్ = ప్రాబల్యదౌర్బల్యవశమువల్ల; ద్వితీయస్థానపే = ద్వితీయాధిపతివిషయమై; ఏతత్ = ఈ; సర్వంఫలం = సమస్తఫలము; ప్రచక్షతే = చెప్పుచున్నారు.

తా:- అధిపతిభావకారకులయొక్క బలదుర్బలములవల్ల ద్వితీయస్థానాధిపతివిషయమై ఈవిధముగానే సమస్తఫలము చెప్పవలెను.

25. గ్రహయోగేక్షణాభ్యాం తు బలాబలవశా త్తదా।
ధనేశ్వరఫలం ప్రోక్తం శ్రీమద్వేంకటశర్మణా।

టీ:- గ్రహయోగేక్షణాభ్యాం = గ్రహములసంబంధముచేతను, చూపులచేతను; బలాబలవశాత్ = ప్రాబల్యదౌర్బల్యములవలన; ధనేశ్వరఫలం = ధనాధిపతియొక్క ఫలము; శ్రీమద్వేంకటశర్మణా = వేంకటశర్మచే; ప్రోక్తం = చెప్పబడినది.

తా :- గ్రహములసంబంధముచేతను, చూపులచేతను, బలాబలములచేతను ధనాధపతియొక్క ఫలము శ్రీ వేంకట శర్మచే చెప్పబడినది.

26. ధనాధిపః కోణపసంయుతశ్చే
న్మహాధనీ భూపతిభాగ్యయోగః ।
జనానుకంపీ బహుపోషకశ్చ
విద్యాధికో మందిరసౌఖ్యవాంశ్చ ।

టీ :- ధనాధిపః = ధనాధిపతి; కోణపసంయుతశ్చేత్ = కోణాధిపతితో కలిసినయెడల; మహాధనీ = చాలధనవంతుడున్ను; భూపతి భాగ్యయోగః = రాజభోగములతో కూడినవాడును; జనానుకంపీ = జనులయందు దయగలవాడును; బహుపోషకః = చాలామందిని పోషించువాడును; విద్యాధికః = అధికవిద్య కలవాడును; మందిర సౌఖ్యవాంశ్చ = గృహసౌఖ్యమును పొందినవాడును అగును.

తా :- ధనాధిపతి కోణాధిపతితో కలసినయెడల చాల ధనవంతుడు, రాజభోగములతో కూడుకొనినవాడు, జనరంజకుడు, చాలమందిని పోషించువాడు, విద్యచే అధికుడు, ఇంటివల్ల సుఖమును పొందువాడు నగును.

ద్వితీయభావ స్సమాప్తః.

# అథ తృతీయ భావః

1. శుభగ్రహాణాం భవనే చ తస్య
తృతీయరాశౌ శ్రవణే కథానామ్ ।
పుణ్యాలయానాం యది పాపరాశౌ
క్రూరశ్చ తత్కర్మణి చోర మాహుః ॥

టీ:- తృతీయరాశౌ = మూడవరాశి; శుభగ్రహాణాం = శుభగ్రహములయొక్క; భవనే = ఇంటియున్న; పుణ్యాలయానాం = పుణ్యమునకు నిలయమైన; కథానాం = కథలయొక్క; శ్రవణే = వినుట యందు; రుచిః = అభిరుచికలుగును; పాపరాశౌ = ఈతృతీయమందు; పాపోయది = పాపుడున్న; తత్కర్మణి = ఆపనియందు; చోరమాహుః = చోరునిగా చెప్పుచున్నారు

తా:- తృతీయస్థానము శుభగ్రహముల ఇల్లైన పుణ్యములకు నిలయమైన కథలను వినుటయం దభిరుచి కలుగును. పాపరాశియై పాపగ్రహమున్న ఆపనులయందు చోరుడగును. అనగా పుణ్యకథలు వినుటయం దాసక్తి యుండదు.

2. ధైర్యాధిపే రాహుయుతే చ రాశి
నాథాన్వితే రాహుయుతే విలగ్నే ।
సర్పాద్భయం విక్రమరాశినాథే
బుధేన యుక్తే గళరోగవన్తః ॥

టీ:- ధైర్యాధిపే = తృతీయరాశ్యధిపతి; రాహుయుతే = రాహువుతో కలసిన; విలగ్నే = లగ్నము; రాశినాథాన్వితే = తృతీయ రాశ్యధిపతితో కూడినను; సర్పాత్ = సర్పమువలన; భయం = భయము కలుగును; విక్రమరాశినాథే = తృతీయాధిపతి; బుధేన =

బుధునితో; యుక్తే = కూడిన; గళరోగవన్తః = గళరోగముగల వారగుదురు.

తా :- తృతీయరాశ్యధిపతి రాహువుతో కూడినను, లగ్నములో రాహువున్నను, తృతీయరాశ్యధిపతితో కూడినను సర్పమువల్ల భయము కలుగును. తృతీయరాశ్యధిపతి బుధునితో కూడిన గళరోగము కలవాడగును.

3. భ్రాతృపే కారకే వాపి శుభయోగే శుభేక్షితే ।
భావే చ బలసంపూర్ణం భ్రాతౄణాం వర్ధనం భవేత్ ।

టీ :- భ్రాతృపే = భ్రాతృస్థానాధిపతిగాని; కారకేవాపి = భ్రాతృకారకుడుగాని; శుభయోగే = శుభులతో కలిసినను; శుభేక్షితే = శుభులచే చూడబడినను; భావే చ = భావము, బలసంపూర్ణే = బలముగా నున్న; భ్రాతౄణాం = అన్నదమ్ములయొక్క; వర్ధనం = వృద్ధి; భవేత్ = అగును.

తా :- భ్రాతృస్థానాధిపతిగాని, భ్రాతృకారకుడుగాని శుభులతో కలసినను, చూడబడినను సంపూర్ణ బలవంతుడైనచో సోదరాభివృద్ధి కలుగును.

4. త్రిగ్రహే భ్రాతృభావేశే త్రిగ్రహర్క్షత్రగేపి వా ।
భగినీ స్యాత్తదా భ్రాతా పుంగ్రహః పుంగ్రహే యదా ।

టీ :- భ్రాతృభావేశే = భ్రాతృస్థానాధిపతి; త్రిగ్రహే = మూడు గ్రహములు కలవాడైనను; త్రిగ్రహర్క్షత్రగేపివా = మూడుగ్రహములుగల క్షేత్రములోనున్నను; భగినీస్యాత్ = ఆడపిల్ల యుండును; యదా = ఎప్పుడు; పుంగ్రహే = పురుషగ్రహమున్నచో; భ్రాతా స్యాత్ = సోదరు డుండును.

తా :- భ్రాతృస్థానాధిపతి మూడు గ్రహములతో కలసి నను, ముగ్గురు గ్రహములున్న క్షేత్రములో నున్నను సోదరి కలుగును. ఆసంబంధములో పురుష గ్రహమున్నచో సోదరుడు పుట్టును.

5. అంగారకసమాయుక్తే భ్రాతృమాతృగ్రహాధిపౌ ।
అపి మాతృగృహస్థే చ సోదరోత్పత్తి రీరితః ॥

టీ :- భ్రాతృమాతృగృహాధిపౌ = తృతీయచతుర్థాధిపతులు; అంగారక సమాయుక్తే = కుజునితో కూడినను; మాతృగృహస్థేపి చ = చతుర్థ తృతీయాధిపతులు చతుర్థస్థానములో నున్నను; సోదరోత్పత్తిః = సోదరుడు కలుగునని; ఈరితః = చెప్పబడినది

తా :- తృతీయచతుర్థాధిపతులు కుజునితో కూడినను, తృతీయచతుర్థాధిపతులు చతుర్థమందున్నను సోదరుడు కలుగునని చెప్పబడినది.

6 నాశస్థితే సోదరనాథభౌమే
పాపేక్షితే సోదరనాశ మాహుః ।
పాపేక్షితే పాపయుతే తథైవ
భ్రాతౄన్ సముత్పాద్య వినాశయేచ్చ ॥

టీ :- సోదరనాథభౌమే = తృతీయాధిపతి కుజుడై; నాశస్థితే = అష్టమమందుండి; పాపేక్షితే = పాపులచే చూడబడిన; సోదరనాశం = భ్రాతృనాశనమును; ఆహుః = చెప్పుచున్నారు; తథైవ = ఆవిధముగా; పాపేక్షితే = పాపులచే చూడబడిన; పాపయుతే = పాపులతో కూడిన; భ్రాతౄన్ = సోదరులను; సముత్పాద్య = కలిగించి; వినాశయేచ్చ = నాశనము చేయును.

తా :- తృతీయాధిపతి కుజుడు అయి, అష్టమమందుండి పాపులచే చూడబడిన సోదరులయొక్క నాశనమును చెప్పుచున్నారు. ఆవిధముగా పాపులతో కలసినను, చూడబడినను సోదరులను కలిగించి నాశనమును చేయునని చెప్పుచున్నారు.

7. భ్రాతృక్షేత్రగతే వాపి భ్రాతృస్థానాధిపేక్షితే ।
మహత్సౌఖ్యకరం బ్రూయాద్భ్రాతృవృద్ధిర్భవిష్యతి ॥

టీ :- భ్రాతృక్షేత్రగతే వాపి = భ్రాతృస్థానమందు ఉండబడిన రాహువైనను; భ్రాతృస్థానాధిపేక్షితే = భ్రాతృస్థానాధిపతిచేత చూడబడినను; మహత్సౌఖ్యకరం = మహత్సౌఖ్యమును కలుగజేయునని; బ్రూయాత్ = చెప్పవలయును; భ్రాతృవృద్ధిః = సోదరులవృద్ధియున్ని; భవిష్యతి = అగుచున్నది.

తా :- భ్రాతృస్థానాధిపతిచే చూడబడిన రాహువైనను భ్రాతృస్థానాధిపతి రాహువుచే చూడబడినను చాల సౌఖ్యవంతుడు, సోదరవృద్ధి కలవాడు అగును

8. భ్రాతృస్థానే శశియుతే సప్తసంఖ్యాస్తు సోదరాః ।
తన్మధ్యే హి ప్రణాశశ్చ శుక్రయుక్తేక్షణేన వా ॥

టీ :- భ్రాతృస్థానే = తృతీయస్థానము; శశియుతే = చంద్రునితో కూడిన; సప్తసంఖ్యాః = ఏడుగురు; సోదరాః = సోదరులు; శుక్రయుక్తేక్షణేన వా = శుక్రునితో కూడినను, చూడబడినను; తన్మధ్యే = ఆసోదరులలో; ప్రణాశో హి = నాశము కలుగును.

తా :- తృతీయస్థానము చంద్రునితో కూడిన ఏడుగురు సోదరులుందురు. ఆతృతీయస్థానము శుక్రునితో కూడినను, చూడబడినను ఆసోదరులలో నాశము కలుగును.

9. భ్రాతృస్థానాధిపే పాపే దుస్స్థానస్థో యదా భవేత్ ।
ఉత్తరభ్రాతృజననం నాశ మాయాతి నిశ్చయమ్ ।

టీ :- భ్రాతృస్థానాధిపే = భ్రాతృస్థానాధిపతి; పాపే = పాపుడై; దుస్స్థానస్థః = దుస్థానమందున్నవాడై; యదా = ఎప్పుడు; భవేత్ = అగునో; తదా = అప్పుడు; నిశ్చయం = తప్పనిసరిగా; ఉత్తరభ్రాతృజననం = తరువాతిసోదరులయొక్క పుట్టుక; నాశం = నాశమును; ఆయాతి = పొందుచున్నది.

తా:- భ్రాతృస్థానాధిపతి పాపుడై దుస్థానమందున్నచో అప్పుడు తరువాతిసోదరులయొక్క నాశము అగును.

10. పాపగ్రహే సోదరభావయుక్తే
స్వోచ్చేఽథ వా పాపనిరీక్షితే వా ।
తదీశ్వరే పాపఖగాంతరస్థే
సహోదరాణాం కథయంతి నాశమ్ ।

టీ :- పాపగ్రహే = పాపగ్రహము, సోదరభావయుక్తే = సోదరభావాధిపతితో కలసిన, స్వోచ్చే = ఉచ్చపట్టిన; అథ వా = లేక; పాపనిరీక్షితే వా = పాపులచే చూడబడినను; తదీశ్వరే = తృతీయాధిపతి; పాపఖగాంతరస్థే = పాపమధ్యస్థుడైనను; సహోదరాణాం = సోదరులయొక్క; నాశం = నాశమును; కథయంతి = చెప్పుచున్నారు.

తా :- సోదరభావాధిపతి పాపులతో కలసినను, ఉచ్చపట్టినను, పాపులచే చూడబడినను తృతీయస్థానాధిపతి పాపమధ్యస్థుడైనను సోదరులకు నాశమును చెప్పుచున్నారు.

11. శౌర్యాధిపే స్వోచ్చతిరికోణకేంద్రే
కర్మాధిపేన సహితో యది వీక్షితో వా ।

వినా స్వరాశ్యాం యది జన్మకాలే
శుక్రేఽపి తుంగగ్రహభావసంస్థే ॥

టీ :- శౌర్యాధిపే = తృతీయాధిపతి, స్వోచ్చత్రికోణకేంద్రే = తనకు ఉచ్చక్షేత్రమందున్నను కోణకేంద్రములయిందున్నను; కర్మాధిపేన సహాలః వీక్షితో వా = దశమాధిపతితో కలసినను, చూడబడినను; జన్మకాలే = జన్మలగ్నమందు; శుక్రే = శుక్రగ్రహము; స్వరాశ్యాం వినా యది = తనరాశిలో మినహాయించి; తుంగగ్రహభావసంస్థే = ఉచ్చగ్రహముతో ఉచ్చభావాధిపతితో కలసినను, సోదరవినాశము కలుగును.

తా :- తృతీయాధిపతి తనకు ఉచ్చక్షేత్రమందున్న కోణములయందును, కేంద్రములయందును ఉన్నను, దశమాధిపతితో కూడినను, చూడబడినను జన్మలగ్నమందు శుక్రుడు తనరాసులు మినహాయించి ఉచ్చగ్రహముతోను ఉచ్చభావాధిపతితో కలసినయెడల సోదరవినాశమగును.

12. బుధోద్భవే వాసరనాథపుత్ర
యుక్తే భవే ద్భీకరసర్పదష్టః ।
భవే త్తదా హృత్కృతజాడ్యయుక్తో
కేత్వన్వితే మందయుతే తథైవ ॥

టీ :- బుధోద్భవే = బుధక్షేత్రము; వాసరనాథపుత్రయుక్తే = శనితో కూడుకున్నను; భీకరసర్పదష్టః భవేత్ = పాముచేత కరువబడినవాడగును; కేత్వన్వితే = కేతువుతో కూడినను, తథైవ = అట్లే, మందయుతే = శనితో కూడినను; తదా = అప్పుడు; హృత్కృతజాడ్యయుక్తః = హృదోగ్రముతో కూడినవాడై; భవేత్ = అగును.

తా :- బుధుడు శనితో కూడిన పాముచే కఱవబడినవాడగును. కేతువుతో కూడినచో హృద్రోగము గలవాడగును.

13. లగ్నే గురౌ విక్రమనాథయుక్తే
చతుష్పదేభ్యః ప్రవదంతి భీతిమ్ ।
గవాం భయం వా జలరాశిలగ్నే
జలే ప్రమాదో భవతి ధ్రువం చ ॥

టీ.- లగ్నే = లగ్నమునందు; గురౌ = బృహస్పతి, విక్రమనాథయుక్తే = తృతీయాధిపతితో కలసిన; చతుష్పదేభ్యః = చతుష్పాదజంతువులవల్ల; భీతిం = భయమును; ప్రవదంతి = చెప్పుచున్నారు; గవాం వా = గోవులవల్లనుండిగాని; భయం = భయమును; ప్రవదంతి = చెప్పుచున్నారు; జలరాశిలగ్నే = లగ్నము జలరాశియై; జీవే = గురుడు; తృతీయాధిపతితో కలసియున్న; జలే ప్రమాదః = జలమునందు ప్రమాదము; భవతి = అగుచున్నది; ధృవం = నిశ్చయముగా ప్రవదంతి = చెప్పుచున్నారు.

తా :- లగ్నమునందు బృహస్పతియుండి తృతీయాధిపతితో కలసిన చతుష్పాదజంతువులవల్ల, గోవులవల్ల భయము చెప్పుచున్నారు. లగ్నము జలరాశియై అచ్చట గురుడు తృతీయాధిపతితో కలసిన జలమువలన ప్రమాదము తప్పక కలుగునని చెప్పుచున్నారు.

14. విచిత్రమాల్యాభరణం తథైవ
పాపేక్షితే తల్లయ మాహు రార్యాః ।
శుక్రే స్తృతీయే యది మాత్రికం చ
జీవే తథాఽన్యాభరణం వదంతి ॥

టీ :- లగ్నే = లగ్నమందు; గురౌ = గురుడున్న; విచిత్రమాల్యాభరణం = చిత్రమాలలు, చిత్రాభరణములు ధరించును; తథైవ = గురు డావిధముగానుండి; పాపేక్షితే = పాపులచే చూడబడిన; తల్లయం = ఆవిచిత్రమాల్యాభరణముల నాశమును; ఆర్యాః = పెద్దలు; ఆహుః = చెప్పుచున్నారు; శుక్రః = శుక్రుడు; తృతీయే యది = తృతీయమందున్న; మౌక్తికం చ = ముత్యాలహారమును ధరించును; జీవేతు = బృహస్పతి తృతీయమందున్న; అన్యాభరణం = ఇతర ఆభరణములను ధరించునని; వదంతి = చెప్పుచున్నారు.

తా :- గురుడు లగ్నమునందున్న విచిత్రమాలికలు, విచిత్రాభరణములు ధరించును. ఆలగ్నమందు గురుడుండి పాపులచే చూడబడిన ఆభరణనాశమని పెద్దలు చెప్పుదురు. శుక్రుడు తృతీయమందున్న ముత్యాలహారములు ధరించును. ఆతృతీయమందు గురుడున్న ఇతరాభరణములు ధరించునని చెప్పుచున్నారు.

తృతీయభావస్సమాప్తః

# అథ చతుర్థభావః

1. హృదయే శుభసంయుక్తే స్వోచ్చమిత్రగృహాన్వితే ।
శుభగ్రహాణాం మధ్యస్థే నిష్కాపట్యం వినిర్దిశేత్ ॥

టీ :- హృదయే=చతుర్థము; శుభసంయుక్తే=శుభులతోకూడినను; స్వోచ్చమిత్రగృహాన్వితే = తనకు ఉచ్చమైన లేక మిత్రగృహములో నున్నను; శుభగ్రహాణాం = శుభగ్రహములయొక్క; మధ్యస్థే = మధ్యమున్నను; నిష్కాపట్యం = కపటము లేక పోవుటను వినిర్దిశేత్ = చెప్పవలెను.

తా :- చతుర్థము శుభగ్రహములతోకూడినను లేక తనకు ఉచ్చమైనను లేక మిత్రక్షేత్రమందున్నను శుభగ్రహ మధ్యనున్నను కపటములేనివాడని చెప్పవలెను.

2. హృదయే పాపసంయుక్తే స్వోచ్చమిత్రగృహాన్వితే ।
పాపాంతరే వా హృదయే హృత్కాఠిన్యం వినిర్దిశేత్ ॥

టీ :- హృదయే=చతుర్థము; పాపసంయుక్తే=పాపులతోకూడినను; స్వోచ్చమిత్రగృహాన్వితే = తనకు ఉచ్చపట్టిన మిత్రగృహమందుండినను, హృదయే = హృదయస్థానము, పాపాంతరే = పాపమధ్యస్థమైనను; హృత్కాఠిన్యం=హృదయకాఠిన్యమును, వినిర్దిశేత్ = చెప్పవలయును.

తా :- చతుర్థము పాపులతోకూడినను స్థానాధిపతికి ఉచ్చపట్టినను మిత్రక్షేత్రమందుండినను హృదయస్థానము పాపమధ్యస్థమైనను కఠినహృదయము కలవాడని చెప్పవలెను.

3. హృదయే గురుసంయుక్తే [illegible] పీడితే ।
హృదయే వహ్నిరోగశ్చ నిశ్చయో జాయతే నరః ।

హృదయే = హృదయమునందు; నరః = మానవుడు; హృద్రోగః = హృద్రోగముకలవాడై: జాయతే = అగును (పుట్టుచున్నాడు.)

తా :- చతుర్థ స్థానమందు గురుడుండినను కుజరవుల దృష్టికలిగినను మానవుడు హృదయరోగముకలవాడై పుట్టును, లేక అగును.

4. సుఖే గురౌ శోభనఖేచరే వా
సౌమ్యాంతరే తద్భవనే చ సౌమ్యే ।
జీవేన దృష్టే యది నా తదీశే
సౌమ్యేక్షితే వా సుఖవాన్ నర స్యాత్ ।

టీ :- సుఖే = చతుర్థస్థానమందు, గురౌ = బృహస్పతియున్నను; శోభనఖేచరే = శుభగ్రహమున్నను; తద్భవనేచ = ఆచతుర్థమునందే సౌమ్యేచ = బుధుడైనను; సౌమ్యాంతరే = ఇతరశుభగ్రహ మున్నను; తదీశే = ఆచతుర్థాధిపతి: జీవేన = గురుని చే; దృష్టే = చూడబడినను; సౌమ్యేక్షితే వా = శుభగ్రహములచె చూడబడినను; సుఖవాన్ = సుఖవంతుడు, స్యాత్ = అగును.

తా :- చతుర్థస్థానమందు గురుడున్నను శుభగ్రహమున్నను ఆచతుర్థమందు బుధుడున్నను ఇతరశుభగ్రహములున్నను ఆచతుర్థాధిపతి గురునిచే చూడబడినను శుభగ్రహములచే చూడబడినను సుఖవంతుడగును.

5 కర్మభాగ్యవిలగ్నే తు స్వోచ్చస్వర్క్ష గృహస్థితే ।
లగ్నపేన చ దృష్టే చేజ్జలే వై దుఃఖ మాప్నుయాత్ ।

టీ:-కర్మభాగ్యవిలగ్నేతు=కర్మాధిపతికి భాగ్యాధిపతికి లగ్నమందు; స్వోచ్చస్వర్క్ష గృహస్థితే = తనకుఉచ్చపట్టినను స్వక్షేత్రమందున్నను; లగ్నపేన = లగ్నాధిపతిచే కర్మాధిపతిగాని, భాగ్యాధిపతిగాని;, దృష్టిచేత్ = చూడబడిన; జలేవై దుఃఖ మాప్నుయాత్ = జలము వలన దుఃఖమును పొందును.

తా :- కర్మాధిపతి భాగ్యాధిపతి లగ్నమందుండినను, ఉచ్చస్వక్షేత్రమందున్నను కర్మాధిపతిగాని, భాగ్యాధిపతి గాని లగ్నాధిపతిచే చూడబడిన జలముచే దుఃఖమును పొందును.

6 శుక్రేందువిద్యాబహుపూజితానాం
క్షేత్రే సుఖే పూర్ణబలాన్వితానామ్ ।
శుభాన్వితే శోభసదృష్టిపాతే
జాతో నరః పూర్ణసుఖాన్వితస్స్యాత్ ॥

టీ :- సుఖే క్షేత్రే = చతుర్థము; శుక్రేందువిద్యాబహుపూజితానాం = శుక్ర, చంద్ర, బృహస్పతులు; పూర్ణబలాన్వితానాం = పూర్ణబలవంతులైనను; శుభాన్వితే = శుభులతో కూడినను; శోభన దృష్టిపాతే = శుభగ్రహములదృష్టి పడినను; జాతః నరః = పుట్టిన మానవుడు; పూర్ణసుఖాన్వితః = సంపూర్ణసుఖవంతుడై; స్యాత్ = అగును

తా :- చతుర్థములో శుక్రచంద్రబృహస్పతులు పూర్ణ బలవంతులై యున్నను, ఆచతుర్థము శుభులతో కూడినను, శుభగ్రహదృష్టి యున్నను, పుట్టిన మానవుడు సంపూర్ణ సుఖ వంతు డగును.

7. పాపై ర్బహుత్వే సుఖరాశియుక్తే
తదీశ్వరే చారివిమూఢయోగే ।
పాపాన్వితే వా యమసూనుయుక్తే
జాతం ప్రభుత్వం సముపైతి లోకే ।

టీ :- పాపైర్బహుత్వే = చాలమంది పాపులు; సుఖరాశియుక్తే = చతుర్థరాశితో కూడినను; తదీశ్వరే = ఆ చతుర్థాధిపతి; అరివిమూఢయోగే = శత్రువుతో సంబంధించినను; పాపాన్వితే వా = పాపులతో కూడినను; యమసూనుయుక్తే = సూర్యునితో కూడినను; జాతః = పుట్టినవాడు; లోకే = లోకమందు; ప్రభుత్వం = ప్రభుత్వమును; సముపైతి = పొందుచున్నాడు.

తా :- చతుర్థమందు బహుపాపులున్నను ఆచతుర్థాధిపతి శత్రుగ్రహముతో సంబంధించినను, పాపులతో కూడినను, సూర్యునితో కూడినను ప్రభుత్వము పొందుచున్నాడు.

8. లగ్నేశ్వరే హీనబలే సుఖస్థే
నీచర్షయుక్తే యది వా సపాపే ।
జలగ్రహేణాపి యుతే సుఖేశే
జలప్రయాణే జలరాశిమగ్నః ।

టీ:- లగ్నేశ్వరే = లగ్నాధిపతి; హీనబలే = దుర్బలుడై; సుఖస్థే = చతుర్థమందుండగా; నీచర్షయుక్తే = నీచక్షేత్రమునందున్నను; సపాపే యది వా = పాపునితో కూడినను; జలగ్రహేణ = జలరాశ్యధిపతితో; యుతే = కూడినను; సుఖేశే = చతుర్థాధిపతి; జలప్రయాణే = ఓడ ప్రయాణములో; జలరాశిమగ్నః = సముద్రములో మునిగినవాడు అగును.

తా :- లగ్నాధిపతి దుర్బలుడై చతుర్థమందున్నను, నీచక్షేత్రమందున్నను, పాపులతో కూడినను, చతుర్థాధిపతి ఓడప్రయాణములో సముద్రమున మునిగినవాడగును.

9. లగ్నాధిపేన సంయుక్తే స్వక్షేత్రే తుర్యనాయకే ।
అకస్మాద్గృహసంప్రాప్తి స్సుహృదం బాధతే ఖలు ॥

టీ :- తుర్యనాయకే = చతుర్థాధిపః; స్వక్షేత్రే = తనక్షేత్రమందు; లగ్నాధిపేన = లగ్నాధిపతితో; సంయుక్తే = కూడిన; అకస్మాద్గృహసంప్రాప్తిః = తలువనితలంపుగా గృహప్రాప్తి యగును; సుహృదం బాధతే ఖలు = స్నేహితుని బాధించువాడగును.

తా :- చతుర్థాధిపతి చతుర్థమందు స్వక్షేత్రవర్తియై లగ్నాధిపతితో కలసియున్న తలవనితలంపుగా గృహప్రాప్తి కలుగును. అయినను స్నేహితుని బాధించువాడగును.

10. స్వోచ్చే తు మిత్రే స్వగృహే త్రికోణే
గృహాధిపే కేంద్రగతే బలాఢ్యే ।
సౌమ్యేక్షితే సౌమ్యయుతే తథైవ
మావశ్యకం మందిరలాభ మాహుః ॥

టీ :- మిత్రే = చతుర్థమునందు; స్వోచ్చే = తనకు ఉచ్చ పట్టినను; స్వగృహే = తనయిల్లు అయినను; గృహాధిపే = చతుర్థాధిపతి; త్రికోణే = త్రికోణములయందుగాని; కేంద్రగతే = కేంద్రమును పొందిగాని; బలాఢ్యే = బలుడైనను; సౌమ్యేక్షితే = శుభులచే చూడబడినను; సౌమ్యయుతే = సౌమ్యులతో కూడినను; అవశ్యకం = తప్పనిసరిగా; మందిరలాభం = గృహలాభమును; ఆహుః = చెప్పుచున్నారు.

తా :- చతుర్థమునందు తనకు ఉచ్చపట్టినను, తనఇల్లు అయినను, చతుర్థాధిపతి కేంద్రమందున్నను, త్రికోణములను పొంది బలుడైనను, శుభులతో కూడినను, చూడబడినను తప్పనిసరిగా గృహలాభము కలుగునని చెప్పుచున్నారు.

11. ధనేశలాభేశసమన్వితే వా
క్షేత్రే తదీశేఽప్యథ కారకే వా ।
విశేషతశ్చే చ్ఛుభదృష్టియుక్తే
ప్రభూతభూపా ద్గృహ మాహు రార్యాః ।

టీ :- క్షేత్రే=చతుర్థము, తదీశే=చతుర్థాధిపతిగాని; కారకే = కారకుడుగాని, ధనేశలాభేశసమన్వితే = ధనాధిపతిలాభాధిపతులతో కలసిన; విశేషతః = విశేషించి, శుభదృష్టియుక్తే = శుభులదృష్టితో కూడినను; ప్రభూతభూపాత్ = గొప్పప్రభువువల్ల; గృహం=గృహము వచ్చునని, ఆర్యాః = పెద్దలు, ఆహుః = చెప్పుదురు.

తా :- చతుర్థముగాని చతుర్థాధిపతిగాని కారకుడుగాని ధనాధిపతిలాభాధిపతులతో కలసిన విశేషించి శుభుల దృష్టితో కూడినను గొప్పప్రభువువల్ల గృహము వచ్చునని పెద్దలు చెప్పుచున్నారు.

12. గృహేశే చరరాశిస్థేఽచరరాశిగతేఽపి వా ।
విదేశే గృహలాభ స్స్యా ద్యది సౌమ్యవిలోకితే ।

టీ :- గృహేశే=గృహాధిపతి; చరరాశిస్థే=చరరాశియందున్నను; అచరరాశిగతేపివా=స్థిరరాశియందున్నను; సౌమ్యవిలోకితేయది=శుభగ్రహములచే చూడబడినచో; విదేశే=పరదేశమందు; గృహలాభః = గృహలాభము; స్యాత్=అగును.

తా:- గృహస్థానాధిపతి చరరాశియందున్నను, స్థిరరాశి యందున్నను శుభగ్రహములచే చూడబడినచో, పరదేశము నందు గృహలాభము కలుగును.

13. దేహాధినాథేన యుతే తు గేహే
గేహాధినాథేపి గృహాదిలాభః ।
యుతే షడాద్యే తు విపర్యయేణ
గృహాధిపే దేహపతౌ చ తద్వత్ ।

టీ:- గేహే = చతుర్థస్థానము; దేహాధినాథేన = లగ్నాధిపతితో; యుతే = కూడినచో; గేహాధినాథేపి = చతుర్థాధిపతి; దేహాధినాథేన = లగ్నాధిపతితో కూడినను; గృహాధిపే = చతుర్థాధిపతియు; దేహపతౌ చ = లగ్నాధిపతియు; షడాద్యే = షష్ఠాష్టమద్వాదశములయందు; విపర్యయేణ = పరివర్తనముచేత; యుతే = కూడినను; తద్వత్ = అవిధముగా; గృహాదిలాభః = గృహలాభము కలుగును.

తా:- చతుర్థస్థానమందు గృహాధిపతి యున్నను చతుర్థాధిపతి లగ్నాధిపతితో కూడినను లగ్నాధిపతిచతుర్థాధిపతులు షష్ఠాష్టమవ్యయములయందు పరివర్తనము కలిగినను కూడినను గృహలాభము కలుగును.

14. మానేశే సుఖరాశిస్థే లాభనాథేన సంయుతే ।
లగ్నే సుఖేశసంయుక్తే బహుళయ్యాదిలాభకృత్ ।

టీ:- మానేశే = దశమాధిపతి; సుఖరాశిస్థే = చతుర్థమందుండి; లాభనాథేన = లాభాధిపతితో; సంయుతే = కలసిన; లగ్నే = లగ్నము; సుఖేశసంయుక్తే = సుఖాధిపతితో కలసిన; బహుళయ్యాదిలాభకృత్ = అనేకశయ్యలు మొదలైనలాభము చేయువాడగును.

తా :- దశమాధిపతి చతుర్థమునందుండి లాభాధిపతితో కలసినను లగ్నాధిపతి సుఖస్థానాధిపతితో కలసినను అనేక శయ్యలు మొదలగునవి కలుగును.

15. గృహేశే కర్మరాశిస్థే కర్మేశే గృహమాగతే।
బలయుక్తో ధరాసూనుః బహుక్షేత్రం వినిర్దిశేత్ ।

టీ :- గృహేశే = చతుర్థాధిపతి; కర్మరాశిస్థే = దశమస్థానమందుండగా; కర్మేశే = కర్మాధిపతి; గృహమాగతే = చతుర్థమందుండగా; ధరాసూనుః = కుజుడు, బలయుక్తః = బలవంతుడైనచో; బహుక్షేత్రం = చాలభూమికలుగుటను; వినిర్దిశేత్ = చెప్పవలెను

తా :- చతుర్థాధిపతి దశమస్థానమందుండి ఆదశమాధిపతి చతుర్థమునందుండి కుజుడు బలవంతుడైనచో చాలాభూమి కలవాడగును.

16. కుజాధిష్ఠితరాశీశో చతుర్థాధిపసంయుతః ।
చతుర్థే వా స్థితో జాతః బహుక్షేత్రసమన్వితః ।

టీ :- కుజాధిష్ఠితరాశీశః = కుజునిచే అధిష్ఠించబడిన రాశినాధుడు; చతుర్థాధిపసంయుతః = చతుర్థాధిపతితో కలసినను; చతుర్థే = చతుర్థమందు; స్థితో వా = ఉన్నను; జాతః = పుట్టినవాడు; బహుక్షేత్రసమన్వితః = చాలభూములతో కూడినవాడగును.

తా :- కుజునిచే అధిష్ఠించబడిన రాశినాధుడు చతుర్థాధిపతితో కలసినను, చతుర్థమందున్నను పుట్టినజాతకుడు చాలభూములతో కూడినవాడగును.

17. చతుర్థస్థేక్షితే భౌమే బహుక్షేత్రార్జితో నరః ।
భాగ్యరాజ్యాధిపశ్చైవ తత్ఫలం చ న సంశయః ।

టీ :- భౌమే = కుజుడు; చతుర్థస్థేక్షితే = చతుర్థమందున్న వానిచే చూడబడిన; నరః = మానవుడు; బహుక్షేత్రార్జికః = చాల భూములు సంపాదించువా డగును; భాగ్యరాజ్యాధిపః = భాగ్య రాజ్యాధిపతి కలసియున్నను; తత్ఫలం = ఆఫలమే (చాలభూములు సంపాదించు వాడే యగును); న సంశయః = సందేహము లేదు.

తా :- కుజుడు చతుర్థమందున్న గ్రహముచే చూడబడి నపుడు పుట్టిన మానవుడు చాలభూములు సంపాదించువా డగును భాగ్యరాజ్యాధిపతులు కలసినను ఆఫలమే సందే హములేకుండగ కలుగును.

18 స్వతుంగగస్థే హిబుకాధినాథే
స్వక్షేత్రభే మిత్రగృహే స్థితే వా ।
శుభగ్రహై స్సౌమ్యనిరీక్షితే చ
క్షేత్రాదివృద్ధిం ప్రవదే న్నరాణామ్ ॥

టీ :- హిబుకాధినాథే = చతుర్థాధిపతి; స్వతుంగగస్థే = తనకు ఉచ్ఛస్థానమందున్నను; స్వక్షేత్రభే = స్వక్షేత్రమందున్నను, మిత్ర గృహే స్థితేవా = మిత్రక్షేత్రమందున్నను; శుభగ్రహైః = శుభగ్రహ ములచేతనున్ను; సౌమ్యనిరీక్షితే చ = బుధునిచే చూడబడినను; క్షేత్రాదివృద్ధిం = భూముల బాహుళ్యమును; నరాణాం = మనుష్యు లకు; ప్రవదేత్ = చెప్పవలయును.

తా :- చతుర్థాధిపతి తనకు ఉచ్ఛస్థానములోనున్నను, స్వక్షేత్రమందున్నను, మిత్రక్షేత్రమందున్నను, శుభగ్రహ ములచేతను, బుధునిచేతను చూడబడినను నరులకు చాలభూము లుండునని చెప్పవలయును.

19. క్షేత్రేశ్వరే క్షేత్రగతే బలాఢ్యే
లగ్నే బలిష్ఠే యది గేహనాథే ।
శుభగ్రహైః ర్దృష్టిసమాగమే వా
క్షేత్రస్స్వకీయే నవకే చ జాతః ।

టీ :- క్షేత్రేశ్వరే = క్షేత్రాధిపతి; క్షేత్రగతే = క్షేత్రమందుండి; బలాఢ్యే = బలుడైనను; లగ్నే = లగ్నమందు; గేహాధినాథే = చతుర్థాధిపతి; బలిష్ఠే యది = బలుడైనను, శుభగ్రహైః = శుభగ్రహములచే; దృష్టిసమాగమే వా = దృష్టికలిగినను; జాతః = జాతకుడు; నవకే = క్రొత్తదైన; స్వకీయే = తనదైన; క్షేత్రః = పొలమును సంపాదించువాడగును.

తా :- చతుర్థాధిపతి చతుర్థమందున్నను, లగ్నమందు చతుర్థాధిపతి బలుడైయుండి శుభగ్రహములచే చూడబడుచుండగా పుట్టినజాతకుడు క్రొత్తగా పొలమునుసంపాదించువాడగును.

20. కళత్రకారకః క్షేత్రే తదీశే వా కళత్రభే ।
తదీక్షితేఽథవా మైత్రే కళత్రాత్ క్షేత్రమాదిశేత్ ।

టీ :- కళత్రకారకః = కళత్రకారకుడు, క్షేత్రే = లగ్నమునందుండి; తదీశే = లగ్నాధిపతి; కళత్రభేవా = కళత్రస్థానమందున్నను; అథవా = లేక; తదీక్షితే = అతనిచే చూడబడినను; మైత్రే = మిత్రక్షేత్రమందున్నను; కళత్రాత్ = భార్యవలన, క్షేత్రం = పొలమును; ఆదిశేత్ = చెప్పవలయును.

తా :- కళత్రకారకుడు లగ్నమందుండి, లగ్నాధిపతి కళత్రస్థానమందున్నను లేక అతనిచే చూడబడినను, మిత్ర

క్షేత్రమందున్నను భార్యవల్ల భూమి సంక్రమించుననని చెప్ప వలయును.

21. క్షేత్రేశ్వరే క్షేత్రగతే బలాఢ్యే
షష్ఠే స్థితే వా గృహరాశినాథే ।
షష్ఠేశ్వరాత్ క్షేత్రపతౌ బలాఢ్యే
శత్రోస్సకాశాచ్చ ధరా ముపైతి ।

టీ :- క్షేత్రేశ్వరే = లగ్నాధిపతి; క్షేత్రగతే = లగ్నగతుడై; బలాఢ్యే = బలవంతుడైనను; గృహరాశినాథే = చతుర్థాధిపతి; షష్ఠే స్థితేవా = ఆరింటనున్నను; షష్ఠేశ్వరాత్ = షష్ఠాధిపతికంటె; క్షేత్రపతౌ = లగ్నాధిపతియై బలాఢ్యే = బలవంతుడైనను; శత్రోస్సకాశాత్ = శత్రువువల్ల, ధరాం = భూమిని; ఉపైతి = పొందుచున్నాడు.

తా :- లగ్నాధపతి లగ్నమందుండి బలవంతుడైనను, చతుర్థాధిపతి ఆరింట నున్నను, లగ్నాధిపతి షష్ఠాధిపతియై బలవంతుడైనను శత్రువువలనకూడా భూమిని పొందుచున్నాడు.

22. క్షేత్రేశ్వరే పాపయుతే ధనస్థే
నీచారిగే క్షేత్రవినాశ మేతి ।
స్వోచ్చస్థితే తద్భవనేశ్వరే వా
పాపాన్వితే విక్రియ మేతి భూమిః ।

టీ :- క్షేత్రేశ్వరే = లగ్నాధిపతి; ధనస్థే = ధనస్థానమందుండినను; పాపయుతే = పాపులతోకలిసినను; నీచారిగే = నీచస్థానములోనున్నను, శత్రుస్థానములోనున్నను, క్షేత్రవినాశం = భూమియొక్క నాశమును; ఏతి = పొందుచున్నాడు; తద్భవనేశ్వరే వా = లగ్నాధిపతి; పాపాన్వితే =

పాపులతో కలిసి; స్వోచ్చస్థితే = తనకు ఉచ్చపట్టిన; భూమిః = భూమి; విక్రియం = విక్రయించుటను; ఏతి = పొందుచున్నది.

తా :- లగ్నాధిపతి ధనస్థానమందున్నను, పాపులతో కలిసినను, నీచస్థానములో నున్నను, శత్రుక్షేత్రములోనున్నను భూమియొక్క నాశమును పొందును. లగ్నాధిపతి పాపులతో కలిసి తనకు ఉచ్చపట్టినను భూవిక్రియ మగుచున్నది.

23. వ్యయేశే సుఖరాశిస్థే తదీశే వ్యయ మాశ్రితే ।
గురుణా వీక్షితే వాపి వాహనాప్తిం వినిర్దిశేత్ ॥

టీ :- వ్యయేశే = వ్యయాధిపతి; సుఖరాశిస్థే = చతుర్థమందుండి; తదీశే = చతుర్థాధిపతి; వ్యయం = వ్యయమును; ఆశ్రితే = ఆశ్రయించియుండగా (పొంది); గురుణా = బృహస్పతిచే, వీక్షితే పి వా = చూడబడినను; వాహనాప్తిం = వాహనలాభమును; వినిర్దిశేత్ = చెప్పవలయును.

తా :- వ్యయాధిపతి చతుర్థమందును, చతుర్థాధిపతి వ్యయమందును ఉండగా బృహస్పతిచే చూడబడినచో వాహన లాభమును చెప్పవలయును

24. చంద్రః పశ్యతి భార్గవం యదిభవేచ్చంద్రాత్తృతీయే గురుః
శుక్రా ద్వ్యక్రమసంస్థితే యదిశశీ చాందోళికావాహనం ।
జీవో వా భృగుణా యుతేఽపి హిబుకే స్యాద్యుక్తతద్వాహనం
నేత్రే ధర్మయుతే సుఖేశభవనే సంబంధిభూమిస్థితిః ॥

టీ :- చంద్రః = చంద్రుడు; భార్గవం = శుక్రుని; పశ్యతి యది = చూచినను; చంద్రాత్ = చంద్రునికంటె; తృతీయే = తృతీయమందు; గురుః = గురుడున్నను; శశీ = చంద్రుడు; శుక్రాత్ = శుక్రునికంటె;

విక్రమసంస్థితే యది = తృతీయమందున్నను; ఆందోళికావాహనం = పాలకీవాహనముండును; జీవో వా = బృహస్పతి; భృగుజా = శుక్రునితో; సుతే = పంచమమందుగాని; హిబుకే = చతుర్థమందుగాని; స్యాత్ = ఉన్నట్లైతే; యుక్తతద్వాహనం = యుక్తమైనవాళ్ల వాహనముండును; నేత్రే = ద్వితీయస్థానము; ధర్మయుతే = దశమాధిపతితో కూడియుండగా; సుఖేశభవనే = చతుర్థాధిపతి ఇంటనున్న; సంబంధిభూమిస్థితిః = సంబంధికుల భూమి వచ్చును.

తా:- చంద్రుడు శుక్రుని చూచుచున్నను, తృతీయమందు గురుడున్నను, చంద్రుడు విక్రమస్థితితో తృతీయమందున్నను పాలకీవాహన ముండును.

గురుడు శుక్రునితో చతుర్థమందుగాని, పంచమమందుగాని యుండిన వాహనయోగము గల్గును. ద్వితీయస్థానము దశమాధిపతితో కలిసి చతుర్థాధిపతి ఇంటనున్న జ్ఞాతులనుండి భూమి సంక్రమించును.

25. వాహనాధిపతౌ జీవే భృగుక్షేత్రస్థితే యది।
చంద్రేణ వీక్షితే వాఽపి హ్యాశ్వారూఢో భవేన్నరః॥

టీ:- వాహనాధిపతౌ = చతుర్థాధిపతియైన; జీవే = బృహస్పతి; భృగుక్షేత్రస్థితేయది = శుక్రక్షేత్రములోనున్నను; చంద్రేణ = చంద్రునిచే; వీక్షితేపి వా = చూడబడినను; నరః = మానవుడు; అశ్వారూఢః = గుఱ్ఱము వాహనముగా కలవాడై; భవేత్ = అగును.

తా :- చతుర్థాధిపతియైన గురుడు శుక్రక్షేత్రమందున్నను, చంద్రునిచే చూడబడినను ఆమానవుడు గుఱ్ఱము వాహనముగా కలవాడగును.

26. భాగ్యస్థితే వాహనరాశినాథే
శుక్రేపి జీవే శుభరాశియుక్తే ।
భాగ్యేశ్వరే కోణచతుష్టయే వా
బహుప్రదేశా చ్చ తురంగయానమ్ ॥

టీ :- వాహనరాశినాథే= వాహనాధిపతి; భాగ్యస్థితే = భాగ్యమందున్నను; శుక్రేపి = శుక్రుడుగాని, జీవే = గురుడుగాని; శుభరాశియుక్తే= శుభరాశినిపొందినను; భాగ్యేశ్వరే= భాగ్యాధిపతి; కోణచతుష్టయేవా = కోణమునందుగాని చతుర్థమునందుగాని యున్నను; బహుప్రదేశాత్ =చాలదూరమునుండి తురంగయానం = అశ్వప్రయాణము చేయును.

తా :- వాహనాధిపతి భాగ్యస్థానమందున్నను, గురుడుగాని శుక్రుడుగాని శుభగ్రహరాశిసపొందినను, భాగ్యాధిపతి కోణమందుగాని, చతుర్థమందుగానియున్నను అశ్వవాహనము కలిగి చాలదూరము ప్రయాణముచేయువాడగును.

27. బంధుకర్తార్థగే చంద్రే కోణేశేన చ సంయుతే ।
తత్కారకే బలాఢ్యే వా బంధూనా ముపకారకృత్ ॥

టీ :- చంద్రే= చంద్రుడు; అర్థగే= ద్వితీయమందుండి; కోణేశేన= కోణాధిపతితో; సంయుతే= కూడినను; బంధుకర్తా = బంధువులు కలవాడగును, తత్కారకే= బంధుకారకుడు; బలాఢ్యేవా = బలవంతుడైన; బంధూనాం= బంధువులకు; ఉపకారకృత్ = ఉపకారము చేయువాడగును.

తా :- చంద్రుడు ద్వితీయమందుండి కోణాధిపతితో కలిసిన బంధువులుకలవాడును. బలవంతుడైన బంధువులకు ఉపకారముచేయువాడును అగును.

28. బంధుస్థానేశ్వరే సౌమ్యే శుభగ్రహనిరీక్షితే ।
శశీ చ బలసంయుక్తో బంధుపూజ్యో నరో భవేత్ ।

టీ :- బంధుస్థానేశ్వరే=బంధుస్థానాధిపతి; సౌమ్యే=శుభుడై; శుభగ్రహనిరీక్షితే = శుభగ్రహములచే చూడబడినను; శశీ = చంద్రుడు; బలసంయుక్తః=బలముతోకూడినవాడైన; నరః = మానవుడు; బంధుపూజ్యః=బంధువులచే పూజించబడినవాడై; భవేత్ =అగును.

తా :- బంధుస్థానాధిపతి శుభుడై శుభగ్రహములచే చూడబడినను, చంద్రుడు బలవంతుడైనను ఆమానవుడుబంధువులచే పూజించబడినవాడగును.

29. లగ్నపే మాతృభావే చ మాతృపే లగ్నగేపి వా ।
చంద్రసంబంధయోగేన మాతృసౌఖ్యం వినిర్దిశేత్ ।

టీ :- లగ్నపే = లగ్నాధిపతి; మాతృభావే చ = చతుర్థమును పొందినను; మాతృపే = చతుర్థాధిపతి, లగ్నగేపి వా = లగ్నమందున్నను, చంద్రసంబంధయోగేన = చంద్రసంబంధముచే; మాతృసౌఖ్యం = మాతృసౌఖ్యమును, వినిర్దిశేత్ = చెప్పవలెను.

తా :- లగ్నాధిపతి చతుర్థమందున్నను, చతుర్థాధిపతి లగ్నమందున్నను, చంద్రునితో సంబంధమున్నను మాతృసౌఖ్యముకలవాడగును.

30. మాతృస్థానాధిపే కేంద్రే కోణే లాభే స్థితే యది ।
మాతృసౌఖ్యాన్వితో భోగీ వాహనాదివివృద్ధిమాన్ ।

టీ :- మాతృస్థానాధిపే=మాతృస్థానాధిపతి; కేంద్రే=కేంద్రము నందుగాని; కోణే వా = కోణమునందుగాని; లాభే = లాభస్థానమందుగాని; స్థితే యది = ఉన్నచో; మాతృసౌఖ్యాన్వితః = మాతృ

సౌఖ్యముతో కూడినవాడును; భోగీ = భోగము కలవాడును; వాహనాదివివృద్ధిమాన్ = వాహనాదివృద్ధి కలవాడును అగును.

తా :- మాతృస్థానాధిపతి కేంద్రమందుగాని, కోణమందుగాని, లాభమందుగాని ఉన్నచో మాతృసౌఖ్యముతో కూడినవాడును, వాహనాదివృద్ధి కలవాడును అగును.

31. కుజే లాభాధిపయుక్తే మాతృకారకవీక్షితే ।
సపత్నీమాతృసంబంధం జాయతే నాత్ర సంశయః ॥

టీ :- కుజే = కుజుడు; లాభాధిపయుతే = లాభాధిపతితో కూడి; మాతృకారకవీక్షితే = మాతృకారకునిచే చూడబడిన; సపత్నీమాతృసంబంధం = సవతితల్లి సంబంధము; జాయతే = కలుగును; న సంశయః = సందేహములేదు.

తా :- కుజుడు లాభాధిపతితో కూడి మాతృకారకునిచే చూడబడిన సవతితల్లి సంబంధము సందేహము లేకుండ కలుగును.

32. చంద్రే బలిష్ఠే యది వా భృగౌ వా
సౌమ్యేక్షితే శోభనభావయుక్తే ।
చతుష్టయే మాతృగృహే బలాఢ్యే
మాతుశ్చ దీర్ఘాయు రుదాహరన్తి ॥

టీ :- చంద్రే = చంద్రుడు; బలిష్ఠే యది = బలవంతుడైన; భృగౌ వా = శుక్రుడు; సౌమ్యేక్షితే = బుధునిచే చూడబడిన; శోభనభావయుక్తే = శుభభావాధిపతితో కూడినను; చతుష్టయే మాతృగృహే = చతుర్థమైన మాతృస్థానము; బలాఢ్యే = బలముగా నున్న; మాతుః = తల్లికి; దీర్ఘాయుః = దీర్ఘాయుర్దాయమును; ఉదాహరన్తి = చెప్పుచున్నారు.

తా :- చంద్రుడు బలవంతుడై, శుక్రుడు బుధునిచే చూడబడుచు శుభభావాధిపతితో కూడినను, మాతృస్థానము బలముగా నున్నను తల్లికి దీర్ఘాయుర్దాయము కలుగును.

33. నిశాకరే పాపయుతే స్మగే వా
భృగౌ తథైవం జననీవినాశః ।
సుఖే శనౌ మాతృవినాశ మేతి
పాపేక్షితేచే ద్యచిరేణ నాశః ।

టీ :- నిశాకరే = చంద్రుడు; పాపయుతే = పాపులతో కలిసి; స్మరే = సప్తమమందున్నను; తథా = అవిధముగా; భృగౌ = భృగుడు పాపులతో కలిసి సప్తమమందున్నను, జననీవినాశః = తల్లియొక్క నాశమగును; శనౌ = శని; సుఖే = చతుర్థమందున్న; మాతృవినాశం = తల్లియొక్క నాశమును; ఏతి = పొందుచున్నాడు; పాపేక్షితే చేత్ = (శని) పాపులచే చూడబడిన; అచిరేణ = తొందరగా; నాశః = మాతృనాశమగును.

తా :- చంద్రుడు పాపులతో కలిసి సప్తమమందున్నను అట్లే శుక్రుడు పాపులతో కలిసి సప్తమమందున్నను తల్లి యొక్క నాశమగును. శని చతుర్థమందున్నను తల్లి మరణించును. ఆ శని పాపులచే చూడబడుచున్నచో తొందరలో మాతృవినాశమగును.

34. పాపగ్రహాణాం భవనే శనౌ వా
పాపాన్వితే మాతృవినాశ మేతి ।
శుభేక్షిత శ్చే చ్చిరకాలమృత్యు
ముదాహర న్త్యత్రి మహానుభావాః ।

టీ :- శనౌ = శని; పాపగ్రహాణాం = పాపగ్రహములయొక్క; భవనే = ఇంటిలో; పాపాన్వితే = పాపులతో కూడిన; మాతృవినాశం = తల్లి పోవుటను; ఏతి = పొందుచున్నాడు; శుభేక్షితశ్చేత్ = (శని) శుభులచే చూడబడిన; మహానుభావాః = పండితులు; అత్ర = ఈ తల్లి విషయమై; చిరకాలమృత్యుం = చిరకాలమునకు మృత్యు విషయమును; ఉదాహరంతి = చెప్పుచున్నారు.

తా :- శని పాపగ్రహముల యింటనుండి పాపులతో కూడిన తల్లి మరణమును పొందుచున్నది. శని శుభులచే చూడబడిన తల్లి చిరకాలము జీవించునని పండితులు చెప్పుచున్నారు.

చతుర్థభావ స్సమాప్తః

# అథ పంచమభావః

1. బుద్ధిస్థానాధిపే సౌమ్యే శుభదృష్టిసమన్వితే ।
బుద్ధిస్థానే శుభయుతే తీవ్రబుద్ధి ర్న సంశయః ॥

టీ :- బుద్ధిస్థానాధిపే సౌమ్యే=బుధుడు పంచమస్థానాధిపతియై; శుభదృష్టిసమన్వితే = శుభునిదృష్టితోకూడిన; బుద్ధిస్థానే శుభయుతే= పంచమస్థానము శుభులతోకూడినను; తీవ్రబుద్ధిః = సూక్ష్మబుద్ధి కలవాడగును; న సంశయః = సంశయము లేదు.

తా :- బుధుడు పంచమస్థానాధిపతియై శుభులదృష్టితో కూడినను, పంచమస్థానము శుభులతో కూడినను సందేహము లేకుండ సూక్ష్మబుద్ధి కలవాడగును.

2. లగ్నే తథా రిఃఫగతే దినేశే
చంద్రే త్రికోణే యది వా ధరాజే ।
ఉన్మాదబుద్ధి స్సజలోదరో వా
జాతో హితే కల్మషబుద్ధియుక్తః ॥

టీ :- రిఃఫగతే=వ్యయమును పొందిన; దినేశే = రవి; లగ్నే= లగ్నమునందున్నను; చంద్రే = చంద్రుడుగాని; ధరాజే యది వా= కుజుడుగాని; త్రికోణే = త్రికోణములందున్నను: ఉన్మాదబుద్ధిః = ఉన్మాదబుద్ధికలవాడగును; వా = లేక; సజలోదరః = జలోదరముతో కూడినవాడైనను అగును; అట్టి, జాతః = జాతకుడు; హితే = మిత్రునియందు; కల్మషబుద్ధియుక్తః = కల్మషబుద్ధితో కూడినవాడు అగును.

తా :- వ్యయాధిపతియైన సూర్యుడు లగ్నమందున్నను, చంద్రుడుగాని, కుజుడుగాని త్రికోణములందున్నను, ఉన్మాద

బుద్ధి కలవాడగును. లేక జలోదరము కలవాడుకాని మిత్రుల యందు కల్మషబుద్ధితో కూడుకొనినవాడుగాని యగును.

3. బుద్ధిస్థానాధిపే పాపే అనిష్టస్థానసంస్థితే ।
బుద్ధిమందకరం బ్రూయా దితి కేరళనిశ్చయః ॥

టీ :- బుద్ధిస్థానాధిపే = బుద్ధిస్థానాధిపతి; పాపే = పాపుడై; అనిష్టస్థానసంస్థితే = శత్రుస్థానములం దున్న; బుద్ధిమందకరం = బుద్ధి మాంద్యము కలవానిగా, బ్రూయాత్ = చెప్పవలసినది; ఇతి కేరళ నిశ్చయః = ఇది కేరళశాస్త్ర నిశ్చయము.

తా :- బుద్ధిస్థానాధిపతి పాపుడై శత్రుస్థానములో నున్నచో బుద్ధిమాంద్యము కలవాడగునని కేరళశాస్త్రము యొక్క నిర్ణయము.

4. లగ్నత్రికోణే దిననాథచంద్రౌ
శౌర్యే గురౌ చంద్రసమన్వితే వా ।
సన్మానబుద్ధి శ్చ భవే త్తదానీం
స్వదారచారీ యది జన్మకాలే ॥

టీ :- దిననాథచంద్రౌ = రవిచంద్రులు; లగ్నత్రికోణే = లగ్న మందుగాని, త్రికోణమందుగాని; గురౌ = బృహస్పతి; చంద్రసమ న్వితే వా = చంద్రునితో కూడినను, శౌర్యే = తృతీయమందున్నను; సన్మానబుద్ధిః = మంచిబుద్ధిమంతుడై; తదానీం = అప్పుడు; జన్మ కాలే = జీవితకాలమునందు ; స్వదారచారీ = తనభార్యయందే ప్రవ ర్తించువాడై; భవేత్ = అగును.

తా :- రవిచంద్రులు లగ్నమందుగాని, త్రికోణము లందుగాని యుండి బృహస్పతి చంద్రునితో కూడి తృతీయమం

దున్నచో మంచి బుద్ధిమంతుడై జీవితకాలము తనభార్యయందే ప్రవర్తించువాడగును.

5. పంచమాధిపసంయుక్తే సద్గ్రహైస్సంస్థితే భవేత్ ।
తత్ర ప్రమాణం దేవౌఘే ఉపాసనపరో భవేత్ ॥

టీ :- తత్ర = పంచమస్థానము; పంచమాధిపసంయుక్తే = పంచమాధిపతితో కూడిన; సద్గ్రహైః = శుభగ్రహములతో; సంస్థితే = కూడినచో; దేవౌఘే ప్రమాణం = దేవతలయందు ప్రమాణము; భవేత్ = అగును; ఉపాసనపరః = ఉపాసనపరుడు; భవేత్ = అగును.

తా:- పంచమాధిపతి పంచమస్థానమందుండి శుభగ్రహములతో కూడినచో దేవతలయందు ప్రమాణము కలవాడును ఉపాసనాపరుడును అగును.

6. రవీజ్యౌ వైష్ణవౌ జ్ఞేయౌ శిఖీ రాహు శ్శివస్య చ ।
హిమాంశు ర్గాణపత్యశ్చ దుర్గాభక్తో బుధస్తు చ ॥

టీ :- రవీజ్యౌ = రవిగురులు; వైష్ణవౌ = విష్ణుభక్తులని; జ్ఞేయౌ = తెలిసికొనతగినవారు; శిఖీ = కేతువు, రాహుః = రాహువు; (పంచమమందున్న) శివభక్తుడగును; హిమాంశుః = చంద్రుడున్న; గాణపత్యః = గణపతిభక్తుడగును; బుధస్తు చ = బుధుడున్నచో; దుర్గాభక్తః = దుర్గోపాసకుడు అగును.

తా :- రవిగురులు పంచమమందున్నచో విష్ణుభక్తులని, రాహుకేతువులు పంచమమందున్న శివభక్తులనియు చంద్రుడు పంచమమందున్నచో గణపతిభక్తులనియు బుధుడు పంచమమందున్నచో దుర్గాభక్తు లగుదురని తెలిసికొనవలెను.

7. పంచమే భానుసంబంధే సూర్యశంకరపాలకః ।
చంద్రే తథావిధే జాతే యక్షిణీ దేవతా భవేత్ ।

టీ :- పంచమే=పంచమమందు; భానుసంబంధే=సూర్యసంబంధమున్న; సూర్యశంకరపాలకః=సూర్యశంకరులు దేవతలు కలవాడగును; చంద్రే = చంద్రుడు; తథావిధే = పంచమమందు; జాతే=ఉండగా, యక్షిణీ దేవతా = యక్షిణీ దేవతగా; భవేత్ =అగును.

తా :- పంచమమందు సూర్యుడున్నచో సూర్యశంకరులు దేవతలుగా కలవాడగును. ఆపంచమమందు చంద్రుడున్నచో యక్షిణీ దేవతోపాసన కలవాడగును.

8. జననే బలినస్సర్వే స్వోచ్చమిత్రాదికేంద్రగాః ।
నో కదాచిద్భవత్యేవ దేవతాంతరదూషకః ।

టీ :- జననే=లగ్నమందు, బలినః = బలవంతులందరు, స్వోచ్చమిత్రాదికేంద్రగాః = తమతమ ఉచ్చపట్టి మిత్రక్షేత్రము కేంద్రమును పొందిన; ఏవం = ఈవిధముగా, కదాచిత = ఎప్పుడును, నోభవతి = కాదు; దేవతాంతరదూషకః = ఇతర దేవతల దూషించువాడగును. అనగా నాస్తికుడగును.

తా :- లగ్నమందు బలవంతులందరు ఉచ్చస్వక్షేత్రమిత్రక్షేత్రకేంద్రములయందున్నయెడల ఈవిధముగా ఎప్పుడును కాదు; ఇతర దేవతలను దూషించువాడగును.

9. విక్రమాధిపతౌ సౌమ్యే కేంద్రే వేదవిదాంవరః ।
విక్రమేశే గురౌ వాపి ప్రస్థుధక్షిపరాయణః ।

టీ :- విక్రమాధిపతౌ = తృతీయాధిపతి, సౌమ్యే = శుభుడై; కేంద్రే = కేంద్రమందున్నను, వేదవిదాంవరః = వేదశక్తులలో శ్రేష్ఠ

దగును; గురౌ = బృహస్పతి; విక్రమేశే వా = తృతీయాధిపతియైనను; విష్ణుభక్తిపరాయణః = విష్ణుభక్తుడగును.

తా :- తృతీయాధిపతి శుభుడై కేంద్రమందున్నచో వేదవేత్తలలో శ్రేష్ఠుడగును. బృహస్పతి తృతీయాధిపతియైనను విష్ణుభక్తుడగును.

10. విక్రమేశే భృగౌ వాపి కమలానాయకప్రియః ।
విక్రమే శని రర్కో వా కమలానాయకప్రియః ॥

టీ:- భృగౌ వా = శుక్రుడు; విక్రమేశే = తృతీయాధిపతియైనను; కమలానాయకప్రియః = విష్ణుభక్తుడగును; శనిః = శనిగాని; అర్కో వా = సూర్యుడుగాని; విక్రమే = తృతీయమందున్న; కమలానాయకప్రియః = విష్ణుభక్తుడగును.

తా :- శుక్రుడు తృతీయాధిపతియైనచో విష్ణుభక్తుడగును. శనిగాని, సూర్యుడుగాని తృతీయమందున్నయెడల విష్ణుభక్తి కలవాడగును.

11. పుత్రకారకఖేటస్తు స్త్రీక్షేత్రే వర్తతే యది ।
భవేచ్చ స్త్రీప్రజా తస్య పుంక్షేత్రే పుత్రవాన్భవేత్ ॥

టీ :- పుత్రకారకఖేటస్తు = పుత్రకారకుడగు గురుడు, స్త్రీక్షేత్రే = స్త్రీక్షేత్రమందున్న, తస్య = వానికి; స్త్రీప్రజా = స్త్రీసంతానము; భవేత్ = కలుగును; పుంక్షేత్రే = పురుషక్షేత్రమందు (ఆగురుడున్న) పుత్రవాన = పుత్రసంతానము కలవాడు; భవేత్ = అగును.

తా :- పుత్రకారకుడగు గురుడు స్త్రీక్షేత్రమందున్నచో వానికి స్త్రీసంతానము కలుగును. పుంక్షేత్రమున గురుడున్న యెడల పుత్రసంతానము కలవాడగును.

12. లగ్నేశే పుత్రభావస్థే పుత్రేశే బలసంయుతే।
పరిపూర్ణబలే జీవే పుత్రప్రాప్తిర్న సంశయః॥

టీ :- లగ్నేశే=లగ్నాధిపతి; పుత్రభావస్థే = పుత్రభావము నందున్నను; పుత్రేశే=పుత్రస్థానాధిపతి; బలసంయుతే=బలవంతుడైనను; జీవే=గురుడు; పరిపూర్ణబలే=పరిపూర్ణ బలవంతుడైనను; పుత్రప్రాప్తిః= పుత్రసంతానము కలుగును; న సంశయః=సందేహములేదు

తా :- లగ్నాధిపతి పుత్రభావమందుండి పుత్రస్థానాధిపతి బలముకలవాడై గురుడు పరిపూర్ణబలవంతుడైనను సందేహము లేకుండ పుత్రసంతానము కలుగును.

13. పుత్రస్థానగతే భౌమే మేషసింహాళిమీనగే।
జీవదృష్టిగతే వాపి పుత్రప్రాప్తిం వినిర్దిశేత్॥

టీ :- భౌమే=కుజుడు; పుత్రస్థానగతే = పుత్రస్థానమును పొంది; మేషసింహాళిమీనగే = మేషసింహవృశ్చికమీనరాసులయందున్నను, జీవదృష్టిగతే వాపి = గురుదృష్టి పొందినను; పుత్రప్రాప్తిం=పుత్రప్రాప్తిని; వినిర్దిశేత్=చెప్పవలెను.

తా :- కుజుడు పుత్రస్థానమును పొంది మేషసింహవృశ్చికరాసులయందుండినను, గురుదృష్టి పొందినను పుత్రప్రాప్తి చెప్పబడుచున్నది.

14 పుత్రేశే స్మరసంస్థితే నవమపే యుక్తేఽథవా తద్గృహే
కర్కాటాళివృషస్థితే ఫణిశశీశుక్రైకి తే సంయుతే।
జాతాస్త్రీ పురుషాలయే స్థితియుతం దృష్ట్వా చ
పుత్రోద్భవం
జీవే స్వంయుతపంచమే తనుగతే పుత్రోద్భవం నిశ్చితమ్॥

**టీ :-** పుత్రేశే = పుత్రస్థానాధిపతి; స్మరసంస్థితే = సప్తమమం దున్నను; నవమపే = నవమాధిపతి; కర్కాటాలివృషస్థితే = కర్కాటక వృశ్చిక వృషభములందుండి; ఫణిశశిశుక్రేక్షితే = రాహుచంద్రశుక్రులచే చూడబడిన; పురుషాలయే = పురుషక్షేత్రములో; జాతా స్త్రీ = స్త్రీ పుట్టిన; పుత్రోద్భవం = పుత్రునియొక్క పుట్టుకను; దృష్ట్వా = చూచి; తనుగతే జీవే = లగ్నగతుడైన గురుడు; సంయుతపంచమే = పంచమములో నున్న; పుత్రోద్భవం = పుత్రుడు కలుగుట; నిశ్చితం = నిశ్చయము.

**తా :-** పుత్రస్థానాధిపతి సప్తమమందున్నను, నవమాధిపతి కర్కాటక, వృషభ, వృశ్చికములయందుండి రాహు శుక్రచంద్రులచే చూడబడినను, పురుషక్షేత్రములో స్త్రీ సంతానము కలిగినట్లైతే జీవించదు. తనుపరి గర్భమందు పుత్రుడు కలిగినచో చూచి ప్రథమసంతానముస్థితిని నిర్ణయించుకొనవలెను. లగ్నమందున్న గురునకు పంచమాధిపతి సంబంధమున్న పుత్రసంతానము కలుగును.

15. కుటుంబాత్మజకర్మేశాః కేంద్రస్థా యది జన్మని ।
గురౌ బలాన్వితే వాపి పుత్రప్రాప్తిం వినిర్దిశేత్ ।

**టీ :-** జన్మని = జన్మలగ్నములో; కుటుంబాత్మజకర్మేశాః = ద్వితీయ పంచమ దశమాధిపతులు; కేంద్రస్థాః = కేంద్రములయందున్నను; గురౌ = బృహస్పతి; బలాన్వితే వాపి = బలవంతుడైనను; పుత్రప్రాప్తిం = పుత్రుడు కలుగుటను; వినిర్దిశేత్ = చెప్పవలయును.

**తా :-** జన్మలగ్నములో కుటుంబాధిపతి, పంచమాధిపతి, దశమాధిపతులున్నను, కేంద్రములందున్నను, బృహ

స్పతి బలవంతుడైనను, పుత్రసంతానము కలుగునని చెప్ప వలయును.

16. లగ్నపుత్రాధిపౌ కేంద్రే శుభగ్రహసమన్వితౌ ।
కుటుంబేశే బలాఢ్యే వా పుత్రప్రాప్తిం వినిర్దిశేత్ ।

టీ :- లగ్నపుత్రాధిపౌ = లగ్నపంచమాధిపతులు; కేంద్రే = కేంద్రమందుండి; శుభగ్రహసమన్వితౌ = శుభగ్రహములతో కూడి నను; కుటుంబేశే = ద్వితీయాధిపతి; బలాఢ్యే వా = బలవంతుడైనను; పుత్రప్రాప్తిం = పుత్రుడు కలుగుటను; వినిర్దిశేత్ = చెప్పవలయును.

తా :- లగ్నపంచమాధిపతులు కేంద్రమునందుండి శుభగ్రహములతో కూడినను, కుటుంబాధిపతి బలవంతుడైనను పుత్రుడు కలుగునని చెప్పవలయును.

17. లగ్నేశే దారభావస్థే భాగ్యేశే దారసంయుతే ।
ద్వితీయేశే విలగ్నస్థే పుత్రప్రాప్తిం వినిర్దిశేత్ ।

టీ :- లగ్నేశే = లగ్నాధిపతి; దారభావస్థే = కళత్రస్థానమందున్నను; భాగ్యేశే = భాగ్యాధిపతి; దారసంయుతే = కళత్రస్థానములో నున్నను; ద్వితీయేశే = ద్వితీయాధిపతి; విలగ్నస్థే = లగ్నమందున్నను; పుత్రప్రాప్తిం = పుత్రుడు గలుగుటను; వినిర్దిశేత్ = చెప్పవలెను.

తా :- లగ్నాధిపతి కళత్రస్థానములో నున్నను, భాగ్యాధిపతి కళత్రస్థానములో నున్నను, ద్వితీయాధిపతి లగ్నములో నున్నను పుత్రప్రాప్తిని చెప్పవలెను.

18. సుతభే శుభమధ్యస్థే శుభదృష్టియుతేఽథ వా ।
సుతభే సంయుతే వాఽపి పుత్రప్రాప్తిం వినిర్దిశేత్ ।

టీ:- సుతభే = పుత్రస్థానము ; శుభమధ్యస్థే = శుభమధ్యమందున్నను; శుభదృష్టియుతేథ వా = లేక శుభదృష్టితోకూడినను; సుతభే = పంచమము; సంయుతే వాఽపి = లేక పుత్రస్థానాధిపతితో కూడినను; పుత్రప్రాప్తిం = పుత్రుడు కలుగుటను; వినిర్దిశేత్ = చెప్పవలెను.

తా :- పుత్రస్థానము శుభమధ్యస్థమైనను శుభులచే చూడబడినను, పుత్రస్థానాధిపతి పుత్రస్థానమందున్నను పుత్రసంతానము చెప్పవలెను.

19. లగ్నపుత్రాధిపౌ యుక్తౌ వన్యోన్యం తౌ తు వీక్షితౌ ।
పరస్పరక్షేత్రగౌ వా పుత్రయోగా ఇమే స్మృతాః ॥

టీ :- లగ్నపుత్రాధిపౌ = లగ్నపంచమాధిపతులు, యుక్తౌ = కలసియున్నను; తౌతు = వారు; అన్యోన్యం = పరస్పరము; వీక్షితౌ = చూడబడినను; పరస్పరక్షేత్రగౌ వా = పరస్పరక్షేత్రములలో ఉండినను; ఇమే = ఇవి; పుత్రయోగాః = పుత్రయోగములని; స్మృతాః = చెప్పబడినవి.

తా :- లగ్నపంచమాధిపతులు కలసియున్నను వారు పరస్పరసంబంధము కలవారైనను, వారికి పరివర్తనము కలిగినను ఇది పుత్రయోగముగా చెప్పబడుచున్నది.

20. లగ్నాత్పంచమగే జీవే జీవాత్పంచమగే శనౌ ।
మందాత్పంచమగే రాహౌ పుత్రమేకం వినిర్దిశేత్ ॥

టీ :- లగ్నాత్ = లగ్నమునుండి; జీవే = గురుడు; పంచమగే = పంచమమందున్నను, జీవాత్ = గురునికంటె, శనౌ = శని, పంచమగే = పంచమమందున్నను; రాహౌ = రాహువు, మందాత్ = శనికంటె, పంచమగే = పంచమమందున్నను; ఏకంపుత్రం = కుమారుడొక్కడే యని; వినిర్దిశేత్ = చెప్పవలెను.

తా :- లగ్నమునకు పంచమములో గురుడును గురునకు పంచమములో శనియు శనికి పంచమములో రాహువు నున్నచో ఒకకుమారుడుండు నని చెప్పవలయును.

21. పుత్రస్థానే బుధక్షేత్రే మందక్షేత్రేఽథ వా భవేత్ ।
బుధమందయుతే దృష్టే తదా దత్తాదయ స్స్మృతాః ।
(పాఠాంతరము- దత్తసుతస్స్మృతః ।)

టీ :- పుత్రస్థానే — పుత్రస్థానము; బుధక్షేత్రే = బుధక్షేత్రమైనను, అథవా = లేక, మందక్షేత్రే = శనిక్షేత్రము; భవేత = అయినను; బుధమందయుతే = బుధశనులతో కూడినను, దృష్టే = చూడబడినను; తదా = అప్పుడు, దత్తాదయః = దత్తుడు మొదలైనవారు; స్మృతాః = చెప్పబడిరి.

తా :- పుత్రస్థానము బుధక్షేత్రమైనను లేక శనిక్షేత్రమైనను శనిబుధులతో కూడినను చూడబడినను దత్తుడు మొదలైనవారు పుత్రులౌదురని చెప్పబడుచున్నది. ఔరస పుత్రుడు ఉండడు.

22. సుతగతి ర్బలవాంశ్చ శుభేక్షితో
రిపుగృహే శనివీక్షణసంగతః ।
యది తదా పురుషో భువి జాయతే
స హి భవత్యపి చాన్యసుతః ఖలు ।

టీ :- బలవాన్ = బలవంతుడు, శుభేక్షితశ్చ = శుభులచే చూడబడిన; సుతగతః = కుమారస్థానమున, స్థిత = ఉన్నది; రిపుగృహే = శత్రుగృహమున, శనివీక్షణసంగతః = శనిదృష్టియున్నట్టున; తదా = అప్పుడు; భువి = లోకమున; పురుషః = పురుషుడు; జాయతే = పుట్టు

చున్నాడు; సహి=అతడు (పుట్టినకుమారుడు); అన్యసుతశ్చ = ఇతరులకు కుమారుడై (దత్తపుత్రుడు), భవతి ఖలు=... నున్నాడు.

తా :- పుత్రస్థానాధిపతి బలవంతుడై శుభులచేత చూడబడిన పుత్రసంతానము కలుగును. శత్రుస్థానములో నున్న శని పుత్రస్థానాధిపతిని చూచుచున్న ఆదశా కాలములో పుట్టిన పుత్రుడు అన్యులకు దత్తకుమారు డగును.

23. వాగీశా త్పంచమే చైవ తథా ధర్మాంగపుత్రగః ।
షడాదిత్రయసంయుక్తే న భవేత్ పుత్రజన్మ చ ॥

టీ :- పంచమే=పంచమమందు; వాగీశాత్ = బృహస్పతియున్న; తథా = అప్పుడు;ధర్మాంగపుత్రగః = ధర్మసంతానముకలుగును; షడాది త్రియసంయుక్తః = షష్ఠాష్టమ ద్వాదశములలో బృహస్పతి యున్న యెడల; పుత్రజన్మచ = పుత్రసంతానము, న భవేత్ = కలుగదు

తా:- పంచమమందు బృహస్పతియున్న అప్పుడు ధర్మ సంతానము కలుగును. ఆబృహస్పతి షష్ఠాష్టమద్వాదశము లలోనున్న పుత్రసంతానము కలుగదు.

24. సుతేశకర్మనాథౌ వా పాపర్క్షే పాపసంయుతౌ ।
హాహాకారంహాతాత్మా చ పుత్రశోకార్తిమాన్భవేత్ ॥

టీ :- సుతేశకర్మనాథౌవా = పంచమరాజ్యాధిపతులు; పాపర్క్షే = పాపక్షేత్రమందు; పాపసంయుతౌ = పాపులతోకూడినను; హాహాకార హాతాత్మాచ = హాహాకార... తో బాధపడిన మనస్సు...లవాడై, పుత్ర శోకాదిమాన్ = పుత్రశోకముచే బాధపడువాడు, భవేత్ = అగును.

తా :- పుత్రస్థానాధిపరాజ్యాధిపతులు పాపక్షేత్రమం

దున్నను పాపులతో కలసినను పుత్త్రశోకముచే హాహాకారము కలవాడగును.

25. మందస్య రాశౌ సుతభావసంస్థే
మందేన యుక్తే శనివీక్షిత శ్చేత్ ।
దత్తా న్మహోత్రి శ్చ శని ర్బుధో వా
క్రీత స్సుత స్తస్య నరస్య వాచ్యః ।

టీ.- మందస్యరాశౌ=శనిరాశి; సుతభావసంస్థే=పుత్రస్థానమైనను; మందేన యుక్తే=శనితోకూడినను, శనివీక్షితశ్చేత్=శనిచే చూడబడినను, దత్తాత్ మహోత్రిః=దత్తపుత్త్రునివలన శోకముకలుగును; శనిః=శనిగాని; బుధోవా = బుధుడుగాని పంచమమందున్న; తస్య = ఆ; నరస్య = మానవునకు; క్రీతః = కొనబడిన; సుతః = కుమారుడగునని; వాచ్యః=చెప్పవలయును.

తా :- శనిస్థానము పుత్రస్థానమైనను, శనితోకూడినను శనిచే చూడబడినను ఆమానవునకు క్రీతపుత్త్రుడగునని చెప్ప వలయును.

26. పుత్త్రస్థానగతే రాహౌ సర్పఘాతా త్సుతక్షయః ।
భౌమే పంచమభావస్థే జాతం పుత్త్రం వినాశయేత్ ।

టీ :- రాహౌ=రాహువు; పుత్త్రస్థానగతే=పుత్రస్థానమును పొందిన; సర్పఘాతాత్=పాముకాటువలన, సుతక్షయః=కుమారుని మరణమగును; భౌమే=కుజుడు; పంచమభావస్థే=పుత్రస్థానములోనుండ, జాతం=పుట్టిన; పుత్త్రం=కుమారుని; వినాశయేత్=నశింపజేయును.

తా :- పుత్త్రస్థానములో రాహువున్న పాముకాటు

వలన కుమారుని మరణము కలుగును. పుత్రస్థానమందు కుజుడున్న పుట్టినపుత్రుని నశింపజేయును.

27. పాపగ్రహాః రిఃఫసుతాష్టమస్థాః
వంశస్య విచ్ఛేదకరా అవశ్యం ।
నిశాకరే లగ్నగతే చ జీవే
తత్సప్తమే భూమిసుత శ్శని ర్వా ॥

టీ :- పాపగ్రహాః = పాపగ్రహములు; రిఃఫసుతాష్టమస్థాః = పంచమాష్టమద్వాదశములలో నున్న; అవశ్య = తప్పక; వంశస్య = వంశమునకు; విచ్ఛేదకరాః = నాశనము చేయుదురు, నిశాకరే = చంద్రుడు; జీవేచ = బృహస్పతియు; లగ్నగతే = లగ్నమందున్నచో; తత్సప్తమే = లగ్నాత్సప్తమమందు; భూమిసుతః = అంగారకుడును; శనిః = శనియున్నను; వంశవిచ్ఛేదకరః = వంశనాశనము చేయును.

తా :- పాపగ్రహములు పంచమాష్టమద్వాదశములలో నున్న తప్పక వంశనాశమును చేయుదురు. చంద్రబృహస్పతులు లగ్నముననుండి లగ్నమునకు సప్తమస్థానములో కుజశనులున్నచో వంశనాశనము చేయుదురు.

పంచమభావము సమాప్తము.

# అథ షష్ఠభావః

1. షష్ఠేశభావే రిపువృద్ధియుక్తే
దేహే వ్రణం చాపి వదన్తి సన్తః ।
శుభాన్వితే శస్త్రహతం వ్రణం చ
స్వల్పం భవేత్తస్య సులాంఛనం వా ।

టీ:- షష్ఠేశభావే=షష్ఠస్థానము; రిపువృద్ధియుక్తే = శత్రువృద్ధితో కూడిన; సన్తః = సజ్జనులు, దేహే = దేహమందు; వ్రణం = వ్రణమును; వదన్తి = చెప్పుచున్నారు. శుభాన్వితే = షష్ఠభావము శుభులతో కూడినచో, శస్త్రహతం = శస్త్రములచే కొట్టబడిన; వ్రణం = దెబ్బ; స్వల్పం = కొద్దియైనను; తస్య = వానికి; సులాంఛనం = గుర్తు బాగుగా నుండును.

తా:- షష్ఠస్థానము శత్రువృద్ధితో కూడిన దేహమందు వ్రణ ముండునని సజ్జనులు చెప్పుచున్నారు. షష్ఠస్థానము శుభులతో కూడినవానికి శత్రువులచే కొట్టబడినదెబ్బ గుర్తుగా నుండును.

2. రవిరాహూ కృష్ణవర్ణం కుర్యాతాం వపుషి ధ్రువం ।
చంద్రకేతూ తమశ్శుక్ర శ్శ్వేతచిహ్నం కటీతటే ।

టీ:- రవిరాహూ = రవిరాహువులు షష్ఠమందున్న; వపుషి = శరీరమునందు; కృష్ణవర్ణం = నల్లనిరంగుగల వ్రణమును, కుర్యాతాం = చేయుదురు, చంద్రకేతూ = చంద్రకేతువులుగాని. తమశ్శుక్రః = రాహువుగాని శుక్రుడుగాని షష్ఠమందున్న, కటీతటే = కటిప్రదేశమందు, శ్వేతచిహ్నం = తెల్లనిమచ్చ యుండును.

తా :- రవిరాహువులు షష్ఠమందున్న శరీరమునందు నల్లనిమచ్చలను కలిగింతురు. చంద్రకేతువులుగాని, రాహు, శుక్రులుగాని షష్ఠమందున్న తెల్లనిమచ్చలు కటిప్రదేశమునం దుండును.

3. భౌమార్కబుధజీవా శ్చ దక్షిణే లాంఛనం వదేత్ ।
క్షీణేందుశుక్రమందాశ్చ మూర్ధన్యంలాంఛనంభవేత్ ॥

టీ :- భౌమార్కబుధజీవాశ్చ=కుజరవిబుధబృహస్పతులు షష్ఠమందున్న, దక్షిణే = కుడిభాగమందు, లాంఛనం = మచ్చను వదేత్ = చెప్పవలెను, క్షీణేందుశుక్రమందాశ్చ = క్షీణచంద్రశుక్రశనులు షష్ఠమందున్న, మూర్ధన్యం = శిరస్సంబంధమగు, లాంఛనం=గుర్తు, భవేత్— అగును.

తా :- కుజరవిబుధబృహస్పతులు షష్ఠమందున్న కుడిభాగమున మచ్చయుండుననియు, క్షీణచంద్రశుక్రశనులు షష్ఠమందున్న శిరమునందు మచ్చ యుండుననియు చెప్పవలెను.

4. శుక్రస్య వదనే పృష్ఠే కుజస్యాంశే బృహస్పతేః ।
హృదయే జ్ఞస్య చంద్రస్య మూర్ధ్ని భాగే కటీతటే ॥

టీ:- శుక్రస్య = షష్ఠమందున్న, శుక్రునియొక్క, వదనే—ముఖమునందును, కుజస్య = షష్ఠమందున్న కుజునియొక్క, పృష్ఠే = వీపు యందును, బృహస్పతేః = షష్ఠమందున్న బృహస్పతియొక్క, అంశే = భుజమునందును, జ్ఞస్య = షష్ఠమందున్న బుధునియొక్క, హృదయే = హృదయమునందును, చంద్రస్య = షష్ఠమందున్న చంద్రునియొక్క, మూర్ధ్ని = శిరమునందును, కటీతటే = కటిప్రదేశమునందును మచ్చలుండును.

తా :- శుక్రుడు షష్ఠమందున్న ముఖమునందును, కుజుడున్న తుంటియందును, గురుడున్న భుజమునందును, బుధుడున్న హృదయమందును, చంద్రుడున్న శిరఃకటిభాగము లందును మచ్చలుండును.

5. ఊరౌ శనౌ పదే రాహౌ లాంఛనాని భవన్తి చ ।
స్థితే దృష్టే భవేచ్చిహ్న మితి శాస్త్రవిదో విదుః ॥

టీ :- శనౌ = శని; స్థితే దృష్టే చ = (షష్ఠమందు) ఉన్నను, చూడబడినను, ఊరౌ = తొడయందు; లాంఛనాని, = మచ్చలు, భవంతిచ = ఉండును, రాహౌ = రాహువున్నను, చూచినను, పదే = కాలుమీద మచ్చలుండును. ఇతి = ఈలాగునని, శాస్త్రవిదః = శాస్త్రవేత్తలు, విదుః = చెప్పుచున్నారు.

తా :- శని షష్ఠమందున్నను, చూచినను తొడల యందు మచ్చలుండును. రాహువు షష్ఠమందున్నను, చూచినను కాలుమీద మచ్చలు ఉండునని శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు.

6. గుర్వధిష్ఠితరాశీశః శుక్రేణ సహితో యది ।
జాతస్య దక్షిణే పార్శ్వే లాంఛనం పరికీర్తితమ్ ॥

టీ :- గుర్వధిష్ఠితరాశీశః = గురుడున్న రాశ్యధిపతి; శుక్రేణ సహితో యది = శుక్రునితో కూడిన; జాతస్య = జాతకునకు; దక్షిణే = కుడి; పార్శ్వే = ప్రక్కన; లాంఛనం = మచ్చ; పరికీర్తితం = చెప్పబడినది.

తా :- గురుడున్న రాశ్యధిపతి శుక్రునితో కూడిన జాతకునకు కుడిపార్శ్వమున మచ్చలుండునని చెప్పబడినది.

7. శత్రుస్థానాధిపే దేహే రాహుకేతుసమన్వితే ।
దేహవ్రణం భవే త్తస్య జాతస్య మనుజస్య వా ॥

టీ:- శత్రుస్థానాధిపే = షష్ఠస్థానాధిపతి: దేహే = లగ్నమునందు; రాహుకేతుసమన్వితే = రాహు కేతు[illegible]తో [illegible]కూడియున్న: జాతస్య = పుట్టిన; మనుజస్య = మానవునకు; దే[illegible] = శరీ[illegible] వ్రణం = వ్రణము; భవేత్ = అగును.

తా:- షష్ఠస్థానాధిపతి లగ్నమునందు రాహుకేతువులతో కూడియున్న చో మనుజునకు శరీరమునందు వ్రణము పుట్టును.

8. రాహుర్ధ్వజ స్తనుగత స్తనుపే చ దుస్థే
దేహే సరాహుశిఖినా వ్రణకా[illegible] స్స్యాత్ ।
దుస్థానపస్య శిఖిరాహుయుతే [illegible] [illegible]
యద్వా గళగ్రహగళా[illegible] [illegible] ॥

టీ:- రాహుర్ధ్వజః = [illegible] తనుగతః = లగ్నమందున్నను, తనుపేచ = [illegible] స్థే = షష్ఠమందున్నను; సరాహుశిఖినా = రాహు కేతు[illegible], దేహే = దేహమునందు; వ్రణకా[illegible] = వ్రణము[illegible] [illegible] స్యాత్ = అగును; యద్వా = లేక; దుస్థానపస్య = దుష్ఠానప[illegible] శిఖిరాహు[illegible] = కేతురాహువులతోకూడిన: భుక్తౌ = భుక్తి[illegible], [illegible]గళరో[illegible]కల్యవాన్ = గళరోగముతో బాధపడువాడు అగును

తా:- రాహువు [illegible] కేతువు[illegible] లగ్నమందున్న చో లగ్నాధిపతి షష్ఠమందున్నను [illegible] రాహు కేతువులచే చూడబడినను దేహమునందు వ్రణములు కలవాడగును. లేక షష్ఠాధి

పతి రాహుకేతువులతో కూడిన (భుక్తి) కంఠమందు గళరోగ ముతో బాధితుడగును.

శ్లో. లగ్నాధ శ్చేందుపుత్రో క్షితితనయసితౌ నాయకౌ క్వాపి సంస్థో
యుక్తో స్వర్భానునా వా భవతి హి మనుజః కేతునా శ్వేతకుష్ఠీ ।
ఆదిత్యో [illegible] యుక్తే తదనుశశియుతే వక్త్ర [illegible] కుష్ఠీ
సర్వేలగ్నాధనాథా వ్యయరిపునిధనస్థా స గ్రస్తాపగండః ।

టీ:- లగ్నాధ [illegible] పుత్రో = లగ్నాధిపతియు [illegible] బుధుడును, క్షితి తనయసితౌ [illegible] = [illegible], స్వర్భానునా = రాహువుతో గాని; కేతునా వా = [illegible] గాని, యుక్తః = కూడిన, మనుజః = మను ష్యుడు; శ్వేతకుష్ఠీ = [illegible]; భవతి = అగును, ఆదిత్యః = సూర్యుడు, [illegible] = తెలుపగువాని; [illegible] యుతే = [illegible] యుం డును, కుష్ఠీ = [illegible], స్వర్భా = రాహువు, లగ్నాధ నాథః = లగ్నాధిపతియు, [illegible] స్థానగః = వ్యయషష్ఠాష్టమ ములయందున్న; [illegible] కలవాడగును.

తా:- షష్ఠభావము [illegible] లగ్నాధిపతి బుధకుజచంద్రులు రాహువుతో గాని కేతువుతో గాని కూడినచో ఆమనుష్యుడు తెల్లకుష్ఠు కలవాడగును. సూర్యుడు కుజునితో కూడిన శనితో కూడిన ముఖమునందును తుంటియందును కుష్ఠరోగము కల వాడగును. రాహువు లగ్నాధిపతి షష్ఠాష్టమవ్యయములం దున్న వొండిపోయిన గండస్థలము కలవాడగును.

10. చంద్రే మేషే వృషే వా కుజశనిసహితే శ్వేతకుష్ఠీ సరోగో
జైత్రేయారిందుమందా మిమఝవనగతాః కర్కటే స్థితా వా
అంగే సౌఖ్యేన హీనాః పరమకలుషకృత్ దంతకుష్ఠీ నర
స్స్యాత్
వాగీశో భార్గవో వా యది రిపుగృహగో మూర్తిగః
క్రూరఖేటః ।

టీ :- చంద్రే మేషే వృషే వా = చంద్రుడు మేషమందుగాని వృషభమందుగాని; కుజశనిసహితే = కుజశనులతో కలిసిన; శ్వేతకుష్ఠీ = తెల్లకుష్ఠుగలవాడుగాని; సరోగో వా = రోగముతో కూడినవాడుగాని యగును; జైత్రేయారిందుమందామిమఝవనగతాః కర్కటే స్థితా వా = బృహస్పతి చంద్రశనులు మీనకర్కటతులలయందు ముగ్గురుకలిసి స్థానములలోనున్న; అంగే = శరీరమునందు; సౌఖ్యేన = సుఖముచే; హీనాః = లేనివారును; పరమకలుషకృత్ = చాలపాపములు చేసినవాడును అగును; వాగీశః = బృహస్పతిగాని; భార్గవో వా = శుక్రుడుగాని; రిపుగృహగః = షష్ఠమందున్న; మూర్తిగః = శరీరమందున్న, క్రూరఖేటైః = పాపగ్రహములదృష్టిగాని కలిసిగానియున్న; దంతకుష్ఠీనరః = దంతములయందు కుష్ఠురోగముగలవాడు; స్యాత్ = అగును.

తా :- చంద్రుడు మేషమందుగాని వృషభమందుగాని కుజశనులతో కూడిన తెల్లకుష్ఠు కలవాడుగాని రోగములతో కూడినవాడుగాని యగును. బృహస్పతి చంద్రశనులు ముగ్గురు తులయందుగాని మీనమందుగాని కర్కాటకమందుగాని స్థానములలో కలిసియున్న శరీరసౌఖ్యములేనివాడును చాల పాపమును చేయువాడునగును. గురుడుగాని శుక్రుడుగాని షష్ఠమందున్నను (శరీర

మందు)లగ్నమందున్ననూ పాపగ్రహముల దృష్టిగాని, పాపులతో కలిసిగానియున్న దంతములయందు కుష్ఠురోగము కలవాడగును.

11. సమసప్తగతో భౌమో లగ్నే భాస్కరశీతగః ।
గురుశుక్రౌ యదా షష్ఠే తదా కష్టం సమాదిశేత్ ।

టీ :- లగ్నే = లగ్నమునందు; భౌమః = కుజుడు; భాస్కరశీతగః = రవిచంద్రులున్ను; సమసప్తగతః = సమసప్తమమును పొందినను; గురుశుక్రౌ = గురుశుక్రులు; యదా = ఎప్పుడు; షష్ఠే = షష్ఠమందుందురో, తదా = అప్పుడు, కష్టం = కష్టమును; సమాదిశేత్ = చెప్పవలెను.

తా :- లగ్నమందు కుజుడును రవిచంద్రులు సప్తమము పొందినను, గురుశుక్రులు షష్ఠమందుండినను అప్పుడు కష్టము కలుగునని చెప్పబడుచున్నది.

12. షష్ఠాధిపే సౌరియుతే స్వగేహే
స్వరంధ్రగే దృష్టియుతే తథైవ ।
రాహౌ చ దృష్టే యది హీనరోగః
భౌమేశదృష్టోపి చ గర్భరోగః ।

టీ :- షష్ఠాధిపే = షష్ఠస్థానాధిపతి, సౌరియుతే = శనితోకూడినను; తథైవ = ఆవిధముగా; స్వగేహే = తనయింటనున్నను, స్వరంధ్రగే = అష్టమస్థానమందున్నను, దృష్టియుతే = (అష్టమాధిపతిచే) చూడబడినను, రాహౌ చ = రాహువున్ను, దృష్టే యది = దృష్టితోకూడినన్ను, హీనరోగః = నీచరోగముకలవాడగును; భౌమేశదృష్టోపి = (షష్ఠాధిపతి) కుజునిచే చూడబడినను, గర్భరోగః = గర్భరోగము [illegible]

తా :- షష్ఠస్థానాధిపతి శనితోకూడి శనియింటిలోనున్ననూ అష్టమమందున్నను అష్టమాధిపతిచే చూడబడినను రాహువు అష్టమాధిపతిచే చూడబడినను నీచరోగము కలవాడగును. షష్ఠాధిపతి కుజునిచే చూడబడిన గర్భరోగముకలవా డగును.

13. షష్ఠస్థానగతే చంద్రే పాపదృష్టే చ సౌమ్యగే ।
ఉదరే ప్లీహరోగ స్స్యా దితి జ్యోతిర్విదో విదుః ॥

టీ :- చంద్రే = చంద్రుడు, సౌమ్యగే = బుధునితోకూడి, షష్ఠస్థానగతే = షష్ఠస్థానమును పొంది, పాపదృష్టే = పాపులచేచూడబడిన, ఉదరే = ఉదరమునందు (కడుపులో), ప్లీహరోగః = ప్లీహరోగము కలవాడు, స్యాత్ = అగును, ఇతి = ఈరీతిగా, జ్యోతిర్విదః = జ్యోతిశ్శాస్త్ర వేత్తలు, విదుః = చెప్పుదురు.

తా :- చంద్రుడు బుధునితోకూడి షష్ఠస్థానమందుండి పాపులచే చూడబడిన ఉదరమునందు (కడుపులో) ప్లీహరోగము కలవాడగునని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు చెప్పుదురు.

14. షష్ఠే భూమిసుతే వాపి తదీశే పాపసంయుతే ।
తదీశే పాపసందృష్టే శూలరోగప్రమేహభాక్ ॥

టీ :- భూమిసుతే = కుజుడు; షష్ఠే = షష్ఠమందున్నను; తదీశే = షష్ఠాధిపతి; పాపసంయుతే = పాపులతో కలసినను; తదీశే = షష్ఠాధిపతి; పాపసందృష్టే = పాపులచే చూడబడినను; శూలరోగప్రమేహభాక్ = శూలరోగప్రమేహములు కలవాడగును.

తా :- కుజుడు షష్ఠమందున్నను, షష్ఠాధిపతి పాపులతో కలసినను, పాపులచే చూడబడినను శూలప్రమేహరోగములు కలవాడగును.

15. రోగస్థానగతే సూర్యే తద్భావే శుభసంయుతే ।
పాపదృష్టియుతే భానౌ పైత్తికం రోగమాదిశేత్

టీ.- సూర్యే = సూర్యుడు; రోగస్థానగతే = రోగస్థానమును పొందినను; తద్భావే = రోగస్థానము; శుభసంయుతే = శుభులతో కూడినను; భానౌ = సూర్యుడు; పాపదృష్టియుతే = పాపులదృష్టితో కూడినను; పైత్తికం = పైత్యరోగమును; ఆదిశేత్ = చెప్పవలయును.

తా :- సూర్యుడు రోగస్థానమును పొందినను, రోగస్థానము శుభులతో కూడినను, సూర్యుడు పాపులదృష్టితో కూడినను పైత్యరోగము కలవాడగుని చెప్పవలయును.

16. శ్లేష్మవాతోద్ధత స్సౌమ్యే తథాభూతే విశేషతః ।
తదీశేజ్యే త్రిదోషీ స్యాత్ శుక్రే శూలాతిసారగః ।

టీ :- సౌమ్యే = బుధుడు; తథాభూతే = అటువంటివాడు కాగా (పాపదృష్టిసంబంధములో నున్న); విశేషతః = విశేషించి; శ్లేష్మవాతోదితః = శ్లేష్మము, వాతము కలవాడగును; తదీశేజ్యే = షష్ఠస్థానాధిపతియైన బృహస్పతి; పాపయుతే = పాపులతో కూడినను, చూడబడినను; త్రిదోషీ = వాతపిత్తకఫదోషములు కలవాడు అగును; శుక్రే = శుక్రుడు పాపదృష్టి కలిగినను, పాపులచే చూడబడినను; శూల = శూలరోగము; అతిసారగః = అతిసారరోగము కలవాడు; స్యాత్ = అగును.

తా :- బుధుడు పాపదృష్టి, పాపసంబంధము కలవాడైన విశేషించి శ్లేష్మవాతము కలవాడగును. షష్ఠస్థానాధిపతి యగు గురుడు పాపదృష్టి కలిగినను, చూడబడినను వాతపి త

కఫదోషములు కలవాడగును శుక్రుడు పాపులతో కూడినను చూడబడినను శూల, అతిసారరోగము కలవాడగును.

17. సప్తమాధిపషష్ఠేశే కేతుసంబంధవీక్షితే ।
రక్తకాసం చ కాసం చ రోగోత్పత్తి ర్న సంశయః ॥

టీ :- సప్తమాధిపషష్ఠేశే = సప్తమషష్ఠాధిపతులు; కేతుసంబంధ వీక్షితే = కేతువుతో సంబంధమున్నను, చూడబడినను; రక్తకాసం చ కాసం చ = రక్తకాసము, కాసము అను; రోగోత్పత్తిః = రోగముల పుట్టుక యగును; న సంశయః = సందేహము లేదు.

తా :- సప్తమషష్ఠాధిపతులు కేతువుతో కూడినను, చూడబడినను రక్తకాస, కాసరోగములు పుట్టును; సందేహము లేదు.

18 షష్ఠే కుజే బుధయుతే భృగుచంద్రదృష్టే
సౌమ్యేన దృష్టే చ యదా తదైవ ।
శ్వాసక్షయాదివ్రణరోగసుదీర్ఘపీడాం
కుర్వంతి దోష మనిశం శుభ మన్యథా స్యాత్ ॥

టీ :- షష్ఠే = షష్ఠమునందు; కుజే = కుజుడు; బుధయుతే = బుధునితో కూడి; భృగుచంద్రదృష్టే = శుక్రచంద్రులచే చూచుట; యదా = ఎప్పుడో; తదా = అప్పుడు; శ్వాసక్షయాదివ్రణరోగ సుదీర్ఘపీడాం = శ్వాస, క్షయ, వ్రణములు మొదలగు దీర్ఘరోగబాధలను; దోషం = దోషమును; కుర్వంతి = చేయుచున్నారు; అన్యథా = అట్లు లేనిచో; శుభం = శుభము; స్యాత్ = అగును.

తా :- షష్ఠస్థానమందు కుజుడు బుధునితో కూడి శుక్ర

చంద్రులచే ఎప్పుడు చూడబడునో అప్పుడు శ్వాసక్షయ వ్రణాది రోగబాధలను, దోషములను చేయుచున్నాడు. అట్లు చూడబడనియెడల శుభము కలుగును.

19. చంద్రేశే రాహుసంయుక్తే తదీశే చంద్రకోణగే ।
ద్వాదశే షోడశాబ్దాత్ప్రాగ్ గ్రంధిమేహాదిపిత్తదః ॥

టీ :- చంద్రేశే = చంద్రలగ్నము; రాహుసంయుక్తే = రాహువుతో కలసినను; తదీశే = చంద్రలగ్నాధిపతి; చంద్రకోణగే = చంద్రునకు కోణమందున్నను; ద్వాదశే=ఆచంద్రలగ్నాధిపతి ద్వాదశమందున్నను; షోడశాబ్దాత్ప్రాక్ = పదహారుసంవత్సరముల లోపువనే; గ్రంధిమేహాదిపిత్తదః = గ్రంధిమేహపిత్తరోగముల నిచ్చునదగును.

తా:- చంద్రలగ్నము రాహువుతో కూడినను, చంద్రలగ్నాధిపతి చంద్రునకు కోణమందున్నను, చంద్రలగ్నాధిపతి ద్వాదశమందున్నను పదహారుసంవత్సరములకు లోపువ గ్రంధిమేహపిత్తరోగముల నిచ్చునదగును.

20. రసాధిపా శ్శుభా స్సర్వే నీరసాః పాపఖేచరాః ।
శుభాశుభానాం తద్యోగే బలాధిక్యే రసాధికమ్ ।

టీ :- సర్వే శుభాః=సమస్తమైన శుభగ్రహములు; రసాధిపాః= రసాధిపతులై యున్నారు; పాపఖేచరాః = (సమస్తమైన) పాపగ్రహములు; నీరసాః = నీరసులు; శుభాశుభానాం = శుభపాపులయొక్క; తత్ = ఆ; యోగే = కలయిక; బలాధిక్యే=బలమధికముగ నున్నచో; రసాధికం = ధాతుపుష్టి యధికముగానుండును.

తా :- సమస్తమైన శుభగ్రహములు రసస్థానాధిపతులైతే ధాతుపుష్టి కలవారగుదురు. సమస్తమైన పాపగ్రహములు

షష్ఠస్థానములో నున్న నీరసముగలవా రగుదురు. షష్ఠస్థానములో శుభపాపులకు సంబంధమున్నను, అధిక బలము పట్టినను అధికమైన ధాతుపుష్టి యుండును.

21. శుభాధిక్యే రసాధిక్యం హ్యన్యథాఽరసభాజనమ్ ।

శుభాధిక్యే = రిపుస్థానమందు అధికశుభు లున్నచో; రసాధిక్యం= ధాతుపుష్టి అగును; అన్యథా = శుభులు అధికముగా లేకపోయిన; అరసభాజనం = ధాతుపుష్టి లేకపోవుటయు కలుగును.

తా :- షష్ఠస్థానమందు అధికశుభు లున్నచో ధాతుపుష్టి యుండును. అట్లుగాక శుభులు అధికముగా లేనిచో ధాతుపుష్టి యుండదు.

షష్ఠభావ స్సమాప్తః ।

# అథ సప్తమ భావః

1. షష్ఠేశ సప్తమాధీశౌ వ్యయాధిపసమన్వితౌ ।
భానుజే వీక్షితే చైవ మూత్రకృచ్ఛ్రం వినిర్దిశేత్ ।

టీ :- షష్ఠేశసప్తమాధీశౌ = షష్ఠసప్తమాధిపతులు; వ్యయాధిప సమన్వితౌ=వ్యయాధిపతితోకూడినను; భానుజేన=శనిచే; వీక్షితేచైవ= చూడబడినను; మూత్రకృచ్ఛ్రం = మూత్రకృచ్ఛ్రమనువ్యాధిని; వినిర్దిశేత్=చెప్పవలెను.

తా :- షష్ఠసప్తమాధిపతులు వ్యయాధిపతితోకూడి శనిచే చూడబడిన మూత్రకృచ్ఛ్ర మను వ్యాధిని చెప్ప వలెను.

2. సప్తమే బహవః పాపా స్తదీశే షష్ఠసంస్థితే ।
మూత్రకృచ్ఛ్రం భవే త్తస్య రాహుదృష్టోపి రోగభాక్ ।

టీ :- సప్తమే=సప్తమస్థానమందు;బహవః=చాలమంది; పాపాః= పాపులున్నచో; తదీశే=సప్తమాధిపతి; షష్ఠస్థితే = ఆరింటనున్నను; మూత్రకృచ్ఛ్రం=మూత్రకృచ్ఛ్రమనువ్యాధి; తస్య=వానికి; భవేత్ = అగును; రాహుదృష్టోపి=రాహువుచే చూడబడినను; రోగభాక్=రోగ ములు కలవాడగును.

తా :- సప్తమస్థానమందు చాలమంది పాపులుండి సప్తమాధిపతి ఆరింటనుండిన మూత్రకృచ్ఛ్రమను వ్యాధి కలవాడగును. రాహువుచే చూడబడినను రోగములు గల వాడగును.

3. క్షోణీపుత్రేణ యుక్తౌ ప్రథమసురగురూ లగ్నతః షష్ఠగో౽యం
కామాధిక్యం నరాణాం జనయతి నియతం పాపదృష్టేర్విశేషాత్ ।
కావ్యస్త్వీయాశయాస్తే తదను మిథునగాః కామవాన్మానవశ్చే
న్మృత్యౌ సప్తాశ్వసూనుర్ధనుషి చ వృషభే చేత్పుమానల్పకామః ॥

టీ :- ప్రథమసురగురూ = రవిగురులు, క్షోణీపుత్రేణ = కుజునితో; యుక్తౌ = కూడినను; అయం = సప్తమాధిపతి, లగ్నతః = లగ్నమునుండి; షష్ఠగః = ఆరింటనుపొందినను; నరాణాం = మానవులకు; కామాధిక్యం = కామముయొక్క అధిక్యమును; జనయతి = పుట్టించుచున్నాడు; పాపదృష్టేః = పాపులదృష్టి యొక్క; విశేషాత్ = విశేషమువలన, నియతం = తప్పక; కామాధిక్యం = కామమధికముగానుండును, తేషు అతి, కావ్యస్త్వీయాశయః = శుక్రుడు శుక్రమిత్రులు; తదను = తరువాత; మిథునగాః = మిథునములో శుక్రుడుగాని శుక్రమిత్రులుగానియున్న; మానవః = మానవుడు; కామవాన్ = కామముకలవాడగును; మృత్యౌ = అష్టమమందుగాని; ధనుషి చ = ధనస్సునందుగాని, వృషభే = వృషభమందుగాని; సప్తాశ్వసూనుశ్చేత్ = శనియున్న; పుమాన్ = పురుషుడు; అల్పకామః = అల్పకామముకలవాడగును.

తా :- రవిగురులు కుజునితో కూడుకొన్నను సప్తమాధిపతి లగ్నమునుండి షష్ఠమందున్నను మానవులకు కామాధిక్యమును పుట్టించుచున్నాడు. విశేషించి పాపుల దృష్టియున్న తప్పక కామాధిక్యముండును. శుక్రుడు శుక్రమిత్రులు •

తరువాత మిథునమునయున్నచో మానవుడు కామముకల వాడగును. అష్టమమందుగాని, ధనుస్సునందుగాని వృషభ మందుగాని శనియున్న పురుషుడు [illegible] కామము కలవాడగును.

4. కుటుంబేశకళత్రేశషష్ఠేశాః కావ్య ఏవ చ ।
తిష్ఠంతి లగ్నే నిత్యం చ పరదారాంశ్చ గచ్ఛతి ।

టీ :- కుటుంబేశ=ద్వితీయాధిపతి; కళత్రేశ = కళత్రస్థానాధిపతి; షష్ఠేశాః=షష్ఠాధిపతులు; కావ్యఏవచ=శుక్రుడును; లగ్నే=లగ్నమందు; తిష్ఠంతిచేత్=ఉన్నచో; నిత్యం = ఎప్పుడును; పరదారాన్ = పరభార్యలను; గచ్ఛతి=పొందుచున్నాడు.

తా :- ద్వితీయాధిపతి, కళత్రస్థానాధిపతి, షష్ఠాధిపతులు శుక్రుడును లగ్నమందున్నట్లైన ఎప్పుడును పరభార్యల పొందువాడగును.

5. కళత్రకారకక్షేత్రే కుజో రాహు ర్యదా భవేత్ ।
విధవాగమనం పుంసా మితి కేరళసమ్మతమ్ ।

టీ :- కుజః రాహుః=కుజుడు, రాహువు; కళత్రకారకక్షేత్రే= కళత్రకారకుడైన శుక్రక్షేత్రమందు; యదా=ఎప్పుడు; భవేత్ = ఉండునో; తదా=అప్పుడు; పుంసాం=పురుషులకు; విధవాగమనం=విధవాస్త్రీగమనమని; కేరళసమ్మతం = కేరళశాస్త్రాభిప్రాయము.

తా :- కుజరాహువులు కళత్రకారకుడైన శుక్రుని క్షేత్రమున నెప్పుడుందురో అప్పుడు పురుషులకు విధవాస్త్రీగమన మని కేరళశాస్త్రసమ్మతము.

6. మఖేశే కుజసంయుక్తే మఖేశే సప్తమే స్థితే ।
శనిదృష్టే రవియుతే స జారో విధవాంగతః ।

టీ :- మత్తేశే — కళత్రస్థానాధిపతి; కుజసంయుక్తే — కుజునితో కలసినను, మత్తేశాంచతుర్థాధిపతి; షష్ఠమే స్థితే — షష్ఠమమందుండి; శనిదృష్టే — శనిచే చూడబడి; రవియుతే — సూర్యునితో కలసినను; సః — వాడు; జారః — జారుడై; విధవాం — విధవాస్త్రీని; గతః — పొందినవా డగుచున్నాడు.

తా :- కళత్రస్థానాధిపతి కుజునితో కలసినదైన చతుర్థాధిపతి షష్ఠమమందుండి శనిచే చూడబడి సూర్యునితో సంబంధించినదైతే వాడు జారుడై విధవాసంగమును పొందుచున్నాడు.

7. కళత్రకారకో లోకే గురురాహుయుతో యది ।
స్వభవే బ్రాహ్మణీసంగో విధవా మపి గచ్ఛతి ।

టీ :- కళత్రకారక — శుక్రకాంకుడు; గురురాహుయుతో యది — గురురాహువులతో కలసినయెడల; స్వభవే — తనజీవితములో; బ్రాహ్మణీసంగః — బ్రాహ్మణస్త్రీ సాంగత్యమును; విధవామపి — విధవాస్త్రీని; గచ్ఛతి — పొందుచున్నాడు.

తా :- కళత్రకారకుడు గురురాహువులతో కలసిన యెడల తనజీవితములో బ్రాహ్మణస్త్రీసాంగత్యమును, విధవా సాంగత్యమును పొందుచున్నాడు.

8. కళత్రకారకో భౌమేన యుతోపి తథాస్థితః ।
సంయోగో రజకస్త్రీణాం నీచస్త్రీసంగమోపి వా ।

టీ :- కళత్రకారకః — కళత్రకారకుడు; భౌమేన యుతోపివా — కుజునితో కలసినను; తథాస్థితః — కుజుడు కళత్రస్థానమం దున్నను; రజకస్త్రీణాం — రజకస్త్రీలయొక్క; సంయోగః — సంయోగముగాని; నీచ స్త్రీణాం — నీచస్త్రీలయొక్క; సంగమోపి — సాంగత్యముగాని కలుగును.

తా :- కళత్రకారకుడు శుక్రునితో కలసినను, శుక్రుడు కళత్రస్థానమందున్నను రజకస్త్రీయొక్కగాని నీచస్త్రీయొక్కగాని సంగమము కలుగును.

9. సప్తమే బుధసంయుక్తే గర్భిణీసంగమో భవేత్ ।
తద్యోగే మాతృకం దోషం వదేత్ కేరళనిశ్చయః ॥

టీ :- సప్తమే బుధసంయుక్తే = సప్తమమందు బుధుడున్న; గర్భిణీ సంగమః = గర్భిణీసాంగత్యము; భవేత్ = అగును; తద్యోగే = ఆ గర్భిణీ సంయోగము ప్రాప్తించిన; మాతృకందోషం = మైలదోషము; వదేత్ = చెప్పవలసినదని; కేరళనిశ్చయః = కేరళసిద్ధాంతము.

తా :- సప్తమమందు బుధుడున్నచో గర్భిణీస్త్రీసాంగత్యము చేయువాడగును. ఆగర్భిణీసంయోగము ప్రాప్తించినవానికి మైలదోషమని కేరళసిద్ధాంతము.

10. షష్ఠే తృతీయే వ్యయగే చ మందే
భృగౌ సుఖే నేత్రపసంయుతే వా ।
పాపేక్షితే చేత్ పరదారగామీ
శుభేక్షితే చేత్ బహుదారగామీ ॥

టీ :- మందే = శని; షష్ఠే = షష్ఠమందుగాని; తృతీయే = తృతీయమందుగాని; వ్యయగే చ = వ్యయమునుగాని పొందినను, భృగౌ = శుక్రుడు; సుఖే = సుఖస్థానమగు; నేత్రపసంయుతే = ద్వితీయాధిపతితో కలసినను; పాపేక్షితే చేత్ = పాపులచే చూడబడినను; పరదారగామీ = పరదారాగమనము చేయువాడును; శుభేక్షితే చేత్ = శుభులచే చూడబడినచో, బహుదారగామీ = బహుభార్యలను పొందువాడగును.

తా :- శని షష్ఠమందుగాని, తృతీయమందుగాని, వ్యయమందుగాని యుండి శుక్రుని ద్వితీయాధిపతితో కలిసి పాపులచే చూడబడిన పరభార్యలను కూడువాడగును. శుభులచే చూడబడినచో బహుభార్యలను పొందువాడగును.

11. సుఖేశ్వరే భూమిసుతేన యుక్తే
సుఖేక్షితే పాపనిరీక్షితే వా ।
చండాంశుసంయుక్తనవాంశనాథే
తథావిధే మాతరి దోష మాహుః ॥

టీ :- సుఖేశ్వరే = సప్తమస్థానాధిపతి; భూమిసుతేన = కుజునితో; యుక్తే = కూడినను; భూమిసుతే = కుజుడు; సుఖేక్షితే = చతుర్థాధిపతిచే చూడబడినను; చండాంశుసంయుక్తనవాంశనాథే = సూర్యునితో కలసిన నవాంశాధిపతి; తథావిధే = సుఖస్థానాధిపతిచే చూడబడినను, పాపులచే చూడబడినను; మాతరి = తల్లివిషయమై; దోషం = దోషమును; ఆహుః = పెద్దలు చెప్పుదురు.

తా :- సప్తమస్థానాధిపతి కుజునితో కూడినను, చతుర్థాధిపతిచే చూడబడినను, పాపులచే చూడబడినను, సూర్యునితో కలసిన నవాంశాధిపతి ఆవిధముగా సుఖస్థానాధిపతిచే చూడబడినను, పాపులచే చూడబడినను తల్లివిషయమై దోషమును పెద్దలు చెప్పుచున్నారు. (అనగా తల్లివరుసగల స్త్రీని పొందును.)

12 పాపేక్షితే పాపయుతే నవాంశే
దివాకరే వా యది కేంద్రరాశౌ ।
క్రూరే సుఖే వా యది పాపదృష్టే
జాతో నర స్స్యాదిహ మాతృగామీ ॥

టీ :- దివాకరే = సూర్యుడు; నవాంశే = నవాంశయందు; పాపేక్షితే = పాపులచే చూడబడినను పాపయుతే = పాపులతో కూడినను; కేంద్రరాశౌ యది = కేంద్రరాసులయందున్నను; సుఖే = చతుర్థాధిపతి; క్రూరైః = పాపులై; పాపదృష్టే = పాపులచే చూడబడినను; జాతః = పుట్టిన; నరః = మానవుడు; ఇహ = ఇక్కడ (ఈగ్రహ కట్టునందు); మాతృగామీ = మాతృగమనము చేసినవాడగును.

తా :- సూర్యుడు నవాంశలగ్నమును పొంది పాపులచే చూడబడినను, కలసినను, కేంద్రరాసులలో నున్నను, చతుర్థాధిపతి పాపులచే చూడబడుచుండగా పుట్టిన మానవుడు మాతృగమనము చేసినవాడగును.

13. పాపేక్షితే వా సుఖభావనాథే
పాపాన్వితే శత్రుదృశా విహీనే ।
దారేశ్వరే లగ్నపతౌ విహీనే
జాతో నరో మాతృసమానగామీ ॥

టీ :- సుఖభావనాథే = సుఖస్థానాధిపతి; పాపేక్షితే = పాపులచే చూడబడినను; పాపాన్వితే = పాపులతో కూడినను; శత్రుదృశా = శత్రుదృష్టితో; విహీనే = లేకపోయినను; దారేశ్వరే = సప్తమాధిపతి; లగ్నపతౌ = లగ్నాధిపతియు; విహీనే = శత్రుదృష్టి లేకున్న; జాతః = పుట్టిన; నరః = మానవుడు; మాతృసమానగామీ = తల్లివంటిదానితో కలిసినవాడగును.

తా :- సుఖస్థానాధిపతి పాపులతో కలిసినను, చూడబడినను, శత్రుగ్రహములదృష్టి లేకపోయినను, సప్తమాధిపతి లగ్నాధిపతి శత్రుదృష్టి లేకున్నను పుట్టినమానవుడు తల్లివంటిదానితో కలియువాడగును

14. తృతీయషష్ఠౌ వ్యయదారభావౌ
శత్రుగ్రహైః పశ్యత ఏవ గూఢం ।
భావాః చతుర్ణాం యది మిత్రదృష్టి
గుప్తా భవేయుః శ్శతసంఖ్య మేతి ।

టీ :- తృతీయషష్ఠౌ=తృతీయషష్ఠ భావములు; వ్యయదారభావౌ= వ్యయసప్తమభావములు; శత్రుగ్రహైః = శత్రుగ్రహములచే; పశ్యత ఏవ = చూడబడిన; గూఢం = రహస్యముగా జరుగును; చతుర్ణాం = నలుగురయొక్క; భావాః = భావములు; మిత్రదృష్టిగుప్తా యది= మిత్రగ్రహములచే చూడబడిన; శతసంఖ్యం = శతమును; ఏతి = పొందుచున్నాడు.

తా: - తృతీయషష్ఠవ్యయసప్తమభావములు శత్రుగ్రహములచే బాగుగ చూడబడిన రహస్యముగా వ్యభిచారము జరుగును. పైనాలుగుభావములు మిత్రగ్రహములచే చూడబడిన నూర్గురు స్త్రీలను పొందినవాడగును.

15. హీనాంగనాసంగమనం పణిత్సు
మందే గురౌ సప్తమగే భృగౌ వా ।
గుహ్యం భవత్యత్ర నరస్య కామం
బుధే తు వేశ్యాగమనం భవేద్ధి ।

టీ :- మందే=శని; గురౌ = గురుడును; భృగౌ వా = శుక్రుడు గాని; సప్తమగే=సప్తమమందున్న చో: నరస్య=మనుజునకు; అత్ర= లోకమున; హీనాంగనాసంగమనం = నీచస్త్రీ సంబంధము; పణిత్సు = వైశ్యులయందును (సంగమము); కామం = మిక్కిలి; గుహ్యం = రహస్యముగా; భవతి = అగుచున్నది; బుధేతు = బుధుడు సప్తమము

మీందున్నచో, వేశ్యాగమనం = భోగపుస్త్రీ సంభోగము; భవేద్ధి = అగును.

తా :- శనిగురులుగాని శుక్రుడుగాని సప్తమమందున్నచో నీచస్త్రీలతో సంచరించువాడగును. బుధుడు సప్తమమందున్నచో వైశ్యస్త్రీలతోగాని లేక వేశ్యతోగాని రహస్యముగా సంచరించువాడగును.

16. మందే సూర్యే సుఖే భౌమే పశుజం మైథునం భవేత్ ।
రాహుః కళత్రగే వాపి సుఖే తాదృశ మైథునమ్ ।

టీ :- సుఖే = కళత్రస్థానమునందు; మందే = శనిగాని; సూర్యే = సూర్యుడుగాని; భౌమే = కుజుడుగాని ఉన్న, పశుజం = పశువులవల్ల పుట్టిన; మైథునం = మైథునము; భవేత్ = అగును; రాహుః = రాహువు; కళత్రగేవాపి = కళత్రస్థానమును పొందినను; తాదృశ మైథునం = అట్టి మైథునము, భవత = అగుచున్నది.

తా :- కళత్రస్థానమందు శనిగాని, సూర్యకుజులుగాని ఉన్న పశుమైథునము కలుగును. రాహువు కళత్రస్థానములో నున్న అట్టిమైథునము కలుగును.

17. శనైశ్చరే భృగుయుతే అథవా భృగువీక్షితే ।
భృగుక్షేత్రగతే వాపి భగచుంబనకృన్నరః ।

టీ :- శనైశ్చరే = శని; భృగుయుతే = శుక్రునితో కలసినను; అథవా = లేక; భృగువీక్షితే = శుక్రునిచే చూడబడినను; భృగుక్షేత్రగతేవివా = శుక్రక్షేత్రమును పొందినను; నరః = మానవుడు; భగచుంబనకృత్ = భగమును చుంబనము చేయువాడగును.

తా :- శని శుక్రునితో కలిసినను లేక శుక్రునిచే చూడ

బడినను, శుక్రక్షేత్రములో నున్నను ఆమానవుడు భగచుం[illegible]
చుంబించువాడగును.

18. సురేశతుంగే శుభసప్తమస్థే క్షితిసుతే సప్తమరాశిసంస్థే
అనేకభార్యః శనిరాహుశుక్రైః కామాంధకారీ
భగచుంబనం చ ।

టీ:- సురేశతుంగే = బృహస్పతికి ఉచ్చస్థానమైన కర్కాటకమును; శుభసప్తమస్థే = శుభసప్తమమందున్నను; క్షితిసుతే = కుజుడు; సప్తమరాశిసంస్థే = సప్తమమందున్నను; శనిరాహుశుక్రైః = శనిరాహుశుక్రులు; సప్తమరాశిసంస్థే = సప్తమరాశియందున్నను; కామాంధకారీ = కామాంధుడును; అనేకభార్యః = బహుభార్యలు కలవాడును; భగచుంబనం చ = భగచుంబనము చేయువాడును అగును.

తా:- బృహస్పతి తనకు ఉచ్చస్థానములోనుండి సప్తమస్థానమందు శుభగ్రహములు ఉన్న బహుభార్యలు కల[illegible]డగును. కుజుడు సప్తమమందున్న కామాంధు డగును. సప్తమస్థానమందు శనిశుక్రరాహువు లున్నచో భగచుంబన[illegible] చేయువాడగును.

19. క్రూరే కళత్రేశయుతే త్రికోణే
తత్కారకే పాపసమన్వితే వా ।
కుటుంబరాశౌ యది వాత్రి నూనం
దూరే వివాహం కథయంతి సన్తః ।

టీ:- త్రికోణే = కోణములయందు; క్రూరే = పాపగ్రహముం[illegible] కళత్రేశయుతే = కళత్రస్థానాధిపతితో కలసినను; తత్కారకే = కళత్రకారకుడు; పాపసమన్వితే వా = పాపులతో గూడి[illegible]

...రాశౌ = ద్వితీయస్థానము; పాపసమన్వితే = పాపులతో కూడి నను; దూరే = ఆలస్యముగా; వివాహం = వివాహమును; సన్తః = సజ్జనులు; కథయంతి = చెప్పుచున్నారు.

తా :— త్రికోణములయందు పాపగ్రహములు కళత్రస్థానాధిపతితో కూడినను, కళత్రకారకుడు పాపులతో కూడినను, ద్వితీయస్థానము పాపులతో కూడినను ఆలస్యముగా వివాహము జరుగునని సజ్జనులు చెప్పుచున్నారు.

20. కుటుంబే వా విలగ్నే వా దారాస్థానే శుభేతరః ।
నీచారాతిగృహస్థశ్చే ద్దూరే వైవాహికం భవేత్ ।

టీ :— కుటుంబే = ద్వితీయమందుగాని; లగ్నే = లగ్నమందుగాని; దారాస్థానే = సప్తమమందుగాని; శుభేతరః = పాపగ్రహము లున్నను; నీచారాతిగృహస్థశ్చేత్ = నీచస్థానములో యున్నను, శత్రుక్షేత్రమందున్నను; దూరే వైవాహికం = ఆలస్యముగా వివాహము; భవేత్ = జరుగును.

తా :— ద్వితీయమందుగాని, లగ్నమందుగాని, సప్తమమందుగాని పాపగ్రహములున్నను, ఆ పాపగ్రహములకు నీచస్థానమైనను, శత్రుక్షేత్రమైనను ఆలస్యముగా వివాహముజరుగును.

21. దారేశే స్వోచ్చరాశిస్థే కారకే శుభసంయుతే ।
తద్గతే బలహీనే తు కళత్రాన్తరభాగ్భవేత్ ।

టీ :— దారేశే = సప్తమాధిపతి; స్వోచ్చరాశిస్థే = తన ఉచ్చరాశిలో నున్నను; కారకే = కళత్రకారకుడు, శుభసంయుతే = శుభులతో కూడినను; తద్గతే = కళత్రస్థానాధిపతి; బలహీనేతు = బలము లేనివాడైనను; కళత్రాన్తరభాక్ = మరియొక కళత్రమును పొందును...

తా:- సప్తమాధిపతి ఉచ్చరాశిలో నున్నను, కళత్రకారకుడు శుభులతో కూడినను, కళత్రస్థానాధిపతి బలహీనుడైనను మరియొక కళత్రమును పొందువాడగును. అనగా ద్వితీయ కళత్రజాతకు డగును.

22. కళత్రాధిపతౌ లగ్నే ద్వితీయాధిపసంయుతే ।
రాహుణా వీక్షితే తత్ర కళత్రం జారిణీ భవేత్ ।

టీ:- లగ్నే = లగ్నమందు; కళత్రాధిపతౌ = కళత్రస్థానాధిపతి, ద్వితీయాధిపసంయుతే = ద్వితీయాధిపతితో కలసినను; రాహుణా = రాహువుచేత; వీక్షితే = చూడబడినను; తత్ర = ఆకళత్రస్థానము; కళత్రం = భార్య; జారిణీ = జారత్వముకలది; భవేత్ = అగును.

తా:- లగ్నమందు కళత్రస్థానాధిపతి ద్వితీయస్థానాధిపతితో కలిసి రాహువుచే చూడబడిన భార్య జారత్వముకలది యగును.

23. జామిత్రే మందభౌమస్థే తదీశే మందభౌమభే ।
వేశ్యా వా జారిణీ వాపి తస్య భార్యా న సంశయః ॥

టీ:- జామిత్రే = సప్తమస్థానము; మందభౌమస్థే = శనికుజులతో కూడినను; తదీశే = సప్తమాధిపతి; మందభౌమభే = శనికుజుల క్షేత్రములలో నున్నను; తస్య = వానియొక్క, భార్యా = భార్య, వేశ్యా వా = వేశ్యావృత్తి కలదిగాని; జారిణీ వా = జారిణిగాని; భవేత్ = అగును; న సంశయః = సంశయము లేదు.

తా:- సప్తమస్థానము శనికుజులతో కూడినను, సప్తమాధిపతి శనికుజుల క్షేత్రములలో నున్నను వాని భార్య వేశ్యావృత్తి కలదిగాని, జారిణిగాని యగును; సందేహము లేదు.

24. స్త్రీగ్రహః పాపసంయుక్తస్సప్తమస్థో యదా భవేత్ ।
తదా దైవవిదో వాచ్యం భార్యా చ వ్యభిచారిణీ ।

టీ:- స్త్రీగ్రహః=స్త్రీగ్రహము; పాపసంయుక్తః=పాపులతోకలిసి; యదా=ఎప్పుడు, సప్తమస్థః=సప్తమమందున్నవాడై; భవేత్=అగునో; తదా=అప్పుడు; తస్య=వానియొక్క: భార్యా=భార్య; వ్యభిచారిణీ=వ్యభిచరించునదని; దైవవిదః=దైవజ్ఞులు; వాచ్యం=చెప్పతగినది.

తా:- స్త్రీగ్రహము పాపులతోకూడి ఎప్పుడు సప్తమమందుండునో అప్పుడు వాని భార్య జారిణి యగునని దైవజ్ఞులు చెప్పతగినది.

25 ఏకగ్రహే చతుర్థస్థే దారేశే ఫణిసంయుతే ।
పాపగ్రహేణ సంద్రుష్టే జారయోగో న సంశయః ।

టీ:- ఏకగ్రహే=ఒకగ్రహము; చతుర్థస్థే=చతుర్థమందున్న; దారేశే=సప్తమాధిపతి; ఫణిసంయుతే=రాహువుతోకలసినను; పాపగ్రహేణ=పాపగ్రహముచేత; సంద్రుష్టే=చూడబడినను; జారయోగః=జారయోగము; న సంశయః=సందేహములేదు.

తా:- ఒకగ్రహము చతుర్థమందుండి సప్తమాధిపతి రాహువుతో కలిసినను పాపగ్రహములచే చూడబడినను జారయోగము అగును; సంశయము లేదు.

26. మందక్షేత్రే కుజే శుక్రే మందేన యుతవీక్షితే ।
వేశ్యా వా జారిణీ వాపి తద్భార్యా కులటా భవేత్ ।

మందక్షేత్రే=శనిక్షేత్రమునందు; కుజే=కుజుడుగాని; శుక్రే=శుక్రుడుగాని; మందేన=శనితో; యుత=కూడినను; వీక్షితే=చూడబడిన

కూడినను; యస్య=వానియొక్క; దారాః=భార్య, వేశ్యావా=వేశ్యగాని; జారిణీవా=జారిణిగాని; కులటా=వ్యభిచరించునదిగాని; భవేత్=అగును.

తా:- శనిక్షేత్రమందు కుజుడుగాని శుక్రుడుగాని ఉండి శనితో కూడినను చూడబడినను వాని భార్య వేశ్యగాని, జారిణిగాని, కులటగాని యగును.

27. దారాపతౌ మందశశిగృహస్థే
శన్యారదృష్టే చ కళత్రదారః ।
దారాపతౌ పాపయుతే కుటుంబే
భౌమేన దృష్టే యది జారదారాః ॥

టీ:- దారాపతౌ=సప్తమాధిపతి; మందశశిగృహస్థే=శనిచంద్రుల యింటిలో నున్నను; శన్యారదృష్టే చ = శనికుజులచే చూడబడినను; కళత్రదారః=భార్యకువశుడైయుండును; దారాపతౌ = సప్తమాధిపతి; పాపయుతే = పాపులతోకూడినను; కుటుంబే = కుటుంబస్థానము; భౌమేన=కుజునిచేత; దృష్టేయది = చూడబడినను; జారదారాః = వ్యభిచరించు భార్యకలవాడగును.

తా:- సప్తమాధిపతి శనిచంద్రుల ఇంటిలోనుండి శన్యంగారకులచే చూడబడినను, కూడినను భార్యకు దాసుడగును. సప్తమాధిపతి పాపులతో కూడినను, కుటుంబస్థానము కుజునిచే చూడబడినను వ్యభిచరించు భార్యకలవాడగును.

28. సప్తమేశయుతే భౌమే రాహుణా చ నిరీక్షితే ।
భృగుణా సంయుతే దృష్టే కళత్రం భ్రష్టయోగభాక్ ॥

టీ:- భౌమే = కుజుడు; సప్తమేశయుతే=సప్తమాధిపతితో కలిసి రాహుణాచ = రాహువుచే; నిరీక్షితే = చూడబడినను; భృగుణా=

గురుణాన్వితో; సంయుతే = కూడినను; దృష్టేచ = చూడబడినను; కళత్రం = భార్య; భ్రష్టయోగదాక్ = భ్రష్టయోగమును పొందినది అగును.

తా :- కుజుడు సప్తమాధిపతితో కలిసి రాహువుచే చూడబడినను గురునితో కూడినను చూడబడినను భార్య భ్రష్టయోగమును పొందినదగును. (అనగా కులము చెడిన దగును.)

79. కళత్రగే రాహుధరాసుతే చ
స్వజాతిభ్రష్టాన్యకులప్రవేశా।
చంద్రే గురౌ సంయుతవీక్షితేచేత్
ఆయుర్వ్యహీనిం మునయో వదంతి।

టీ :- రాహుధరాసుతేచ = రాహుకుజులు; కళత్రగే = కళత్రస్థానము పొందినను; స్వజాతిభ్రష్టా = తన జాతితో భ్రష్టయై; అన్యకులప్రవేశా = ఇతరకులములో ప్రవేశించినదగును; చంద్రే = చంద్రుడును; గురౌ = బృహస్పతియు; సంయుతవీక్షితేచేత్ = కలిసియున్నను, చూచుచున్నను; ఆయుర్వ్యహీనిం = ఆయుర్దాయముయొక్క హానిని; మునయః = మునీశ్వరులు; వదంతి = చెప్పుచున్నారు.

తా :- కుజరాహువులు కళత్రస్థానమును పొందిన జాతిభ్రష్టయై ఇతరకులమున ప్రవేశించును. చంద్రుడును, గురుడును కలిసియున్నను, చూచినను ఆయుర్దాయము హానికి ఉండదని మునీశ్వరులు చెప్పుచున్నారు.

80. సౌమ్యే చ షష్ఠగే భౌమే రంధ్రగే చ నర స్వదా।
పరదారాపహారీ స్యాద్ దాత్మస్తుతిపరాయణః।

టీ :- భౌమే=కుజుడు; రంధ్రగే = అష్టమస్థానమం దుండియు; సౌమ్యే చ = బుధుడు; షష్ఠగే = షష్ఠస్థానమందుండిన; నరః=మనుష్యుడు; సదా=ఎల్లప్పుడు; పరదూషణశీలీ = ఇతరులను దూషించు స్వభావము గలవాడును; ఆత్మస్తుతిపరాయణః = తనను పొగడుకొను వాడును; స్యాత్ = అగుచున్నాడు.

తా :- కుజుడు అష్టమస్థానమందుండి, షష్ఠస్థానమున బుధుడున్నచో పరదూషకుడును, తనగొప్పతనము ప్రకటించుకొనువాడును అగును.

ఇతి కళత్రభావ స్సమాప్తః ।

# అథ అష్టమ భావః

1. ఆయుర్యోగా స్త్రయః ప్రోక్తా స్స్వల్పమధ్యచిరాయుషః।
ద్వాత్రింశ త్స్వల్ప మాయుశ్చ మధ్యమాయు స్తతో భవేత్ ।

2. సప్తతేః పరిత శ్చోర్ధ్వం పూర్ణమాయు ర్వదంతి చ।
క్రమేణ తత్ప్రవక్ష్యామి పూర్వశాస్త్రానుసారతః ।

టీ:- ఆయుర్యోగాః = ఆయుర్దాయయోగములు, త్రయః = మూడువిధములుగా; ప్రోక్తాః = చెప్పబడినవి; ద్వాత్రింశత్ = ముప్పది రెండుసంవత్సరములు; స్వల్పం ఆయుశ్చ = అల్పాయుర్దాయముగను; తతః = తరువాత, సప్తతేః పరిత = డెబ్బది సంవత్సరములకుపూర్వమువఱకు; మధ్యమాయుః = మధ్యమాయుర్దాయముగను; భవేత్ = అగును. తతశ్చోర్ధ్వం = అటుపిమ్మట, పూర్ణమాయుః = పూర్ణాయుర్దాయమును; వదంతి = చెప్పుచున్నారు. పూర్వశాస్త్రానుసారతః = పూర్వశాస్త్రము ననుసరించి, తత్ = ఆయుర్దాయవిషయమును; క్రమేణ = క్రమముగా; ప్రవక్ష్యామి = చెప్పుచున్నాను.

తా :- ఆయుర్దాయయోగములు మూడురకములుగా చెప్పబడినవి. 30 వత్సరముల జీవికను అల్పాయుర్దాయముగను, 70 వత్సరములవఱకు నుండెడి జీవికను మధ్యమాయుర్దాయముగను, 70 వత్సరములు దాటి జీవించువానికి పూర్ణాయుర్దాయముగను తెల్పిరి. వాని వివరములు తెల్పెదను.

3. అష్టమాధిపతౌ షష్ఠే వ్యయే వా నీచసంయుతే ।
పాపగ్రహేణ సంయుక్తే అల్పాయుశ్చ భవేన్నరః ।

టీ :- అష్టమాధిపతౌ = అష్టమాధిపతి; షష్ఠే = షష్ఠమందున్నను; వ్యయేశే = వ్యయాధిపతి; నీచసంయుతే = నీచగ్రహములతో కలిసినను; పాపగ్రహేణసంయుక్తే = పాపగ్రహములతో కలిసినను; నరః = మానవుడు; అల్పాయుః = అల్పమైన ఆయుర్దాయము కలవాడై; భవేత్ = అగును.

తా :- అష్టమాధిపతి షష్ఠమందున్నను, వ్యయాధిపతి నీచులతో కూడినను, పాపులతో కూడినను అల్పాయువు కలవాడగును.

౬. రంధ్రే రంధ్రపతిర్బలీ యది తదా రంధ్రేశ్వరో దుర్బలో
లగ్నేశో బలవర్జితో పిచ తథా తస్యాయు రల్పం భవేత్ ।
స్వోచ్చే తద్విపరీత మాయురధికం శంసంతి నైసర్గికం
నిర్దిష్టం చ పరాశరాదిమునిభి ర్జాతం బలం నిర్దిశేత్ ।

టీ :- రంధ్రే = అష్టమమునందు; రంధ్రపతిః = అష్టమాధిపతి; బలీయది = బలవంతుడైనను; తథా = అప్రకారముగా; రంధ్రేశ్వరః = అష్టమాధిపతి; దుర్బలోయది = దుర్బలుడైనను; లగ్నేశః = లగ్నాధిపతి, బలవర్జితోపి = బలహీనుడైనను; తథా = అప్పుడు; తస్య = వానియొక్క; ఆయుః = ఆయుర్దాయము; అల్పం = అల్పమై; భవేత్ = అగును; స్వోచ్చే = అష్టమాధిపతికి ఉచ్చపట్టినప్పుడు; తద్విపరీతం = దానికివిపరీతముగా; అధికం = అధికమైన; ఆయుః = ఆయువు; నైసర్గికం = స్వాభావికముగా; శంసంతి = చెప్పుచున్నారు; ఇతి = ఈలాగునని; పరాశరాదిమునిభిః = పరాశరాదిమునులచే; నిర్దిష్టం = చెప్పబడినదని; జాతం బలం నిర్దిశేత్ = [illegible] బలమును నిర్ణయించవలెను.

తా :- అష్టమమునందు అష్టమాధిపతి బలవంతుడయినను, అప్రకారముగా అష్టమాధిపతి దుర్బలుడయినను లగ్నాధి

షష్ఠ బలహీనుడయినను అప్పుడు. వానియొక్క ఆయుర్దాయము అల్పమైనది అగును. అష్టమాధిపతికి ఉచ్చపట్టినప్పుడు దానికి విపరీతమయిన ఆయుర్దాయమును (అధికమయిన) స్వాభావిక ముగ ప్రశంసించుచున్నారు. ఈలాగునని పరాశరాదిమునుల చేత పుట్టినటువంటి జాతకబలమును పుచ్చుకొని చెప్పబడినది.

5. అష్టమాధిపతౌ కేంద్రే భౌమే లగ్నసమాశ్రితే।
[illegible] త్రిషష్టిస్తు వదే దాయుశ్చతుర్గుణమ్॥

టీ :- అష్టమాధిపతౌ = అష్టమాధిపతి, కేంద్రే = కేంద్రమందు న్నను; భౌమే = కుజుడు, లగ్నసమాశ్రితే = లగ్నమును ఆశ్రయించిన వాడై యుండగా; త్రిషష్టి = అరువదిమూడు; ఆయుః = ఆయుర్దాయము; వదేత్ = చెప్పవలెను.

తా :- అష్టమాధిపతి కేంద్రమందున్నను, కుజుడు లగ్నమందుండగాను అరువదిమూడుసంవత్సరములు జీవించును.

6. అష్టమాధిపతౌ కేంద్రే కోణే వా స్వగృహే స్థితే।
లాభగే స్వోచ్చగే వాపి పూర్ణాయుశ్చ భవేన్నరః॥

టీ :- అష్టమాధిపతౌ కేంద్రే = అష్టమాధిపతి కేంద్రమందున్నను; కోణే వా = కోణమందున్నను; స్వగృహే స్థితే = తనయింటనున్నను, లాభగే = పదకొండవస్థానములో నున్నను; స్వోచ్చగే వాపి = తనకు ఉచ్చపట్టినను, నరః = మానవుడు; పూర్ణాయుః = పూర్ణాయుర్దాయము కలవాడై; భవేత్ = అగును.

తా :- అష్టమాధిపతి కేంద్రమందున్నను, కోణమందున్నను, స్వగృహమందున్నను, పదకొండవస్థానమందున్న తనకు ఉచ్చపట్టినను పూర్ణాయుర్దాయము అగును.

7. రంధ్రేశే కేంద్రకోణస్థే స్వోచ్చే మిత్రాదిసంయుతే ।
లగ్నేశేపి తథా యుక్తే దీర్ఘ మాయు ర్వినిర్దిశేత్ ।

టీ :- రంధ్రేశే=అష్టమాధిపతి; కేంద్రకోణస్థే=కేంద్రకోణముల యందున్నను; స్వోచ్చే = తనకు ఉచ్చపట్టినను; మిత్రాదిసంయుతే = మిత్రులతో కలిసినను; లగ్నేశే = లగ్నాధిపతి; తథాయుక్తే = కేంద్రకోణములలోనున్నను; మిత్రాదులతో కలిసినను; దీర్ఘం = దీర్ఘమైన; ఆయుః=ఆయువును; వినిర్దిశేత్ = చెప్పవలసినది.

తా :- అష్టమాధిపతి కేంద్రకోణములయందున్నను, ఉచ్చపట్టినను, మిత్రులతో కలిసినను, లగ్నాధిపతి కేంద్రకోణములలో నున్నను, మిత్రులతో కలిసినను పూర్ణాయుర్దాయ మని చెప్పవలెను.

8. స్వోచ్చే స్థితే వా యది రంధ్రనాథే
శుభాన్వితే వా శుభదృష్టియుక్తే ।
తథాయుష్కారకే వా బలపూర్ణయుక్తే
జాతస్య దీర్ఘాయు రుదాహరన్తి ।

టీ :- రంధ్రనాథే = అష్టమాధిపతి; స్వోచ్చే = ఉచ్చస్థానమందు; స్థితేవా = ఉన్నను; శుభాన్వితేవా = శుభులతోకూడినను; శుభదృష్టి యుక్తేయదివా=శుభదృష్టితోకూడినను; తథాయుష్కారకే=ఆయుష్కారకుడు; బలపూర్ణయుక్తేవా=పూర్ణబలముతోకూడినను; జాతస్య=పుట్టినవానికి; దీర్ఘాయుః=పూర్ణాయుర్దాయమును; ఉదాహరన్తి = చెప్పుచున్నారు.

తా :- అష్టమాధిపతి ఉచ్చస్థుడైనను, శుభదృష్టితో కూడినను, ఆయుష్కారకుడు పూర్ణబలముతోకూడినను పుట్టిన వానికి దీర్ఘాయుర్దాయమును చెప్పుచున్నారు.

9. రంధ్రేశ్వరేణాపి యుతే విలగ్న
నాథే రిపౌ వా వ్యయరాశియుక్తే ।
అష్టాధిపే వా యది లగ్నయుక్తే
దీర్ఘాయు రస్యేతి శుభేక్షితే చ ॥

టీ :- విలగ్ననాథే = లగ్నాధిపతి; రంధ్రేశ్వరేణాపి = అష్టమాధి పతితో; యుతే = కూడినను; రిపౌ = షష్ఠమందున్నను; వ్యయ రాశియుక్తే = వ్యయస్థానములో నున్నను; అష్టాధిపే వా = అష్టమాధి పతి; లగ్నయుతే = లగ్నముతోకూడి; శుభేక్షితే చ = శుభునిచే చూడబడినను; అస్య = జాతకునకు; దీర్ఘాయుః = దీర్ఘాయుర్దాయము భవేత్ = అగును.

తా :- లగ్నాధిపతి అష్టమాధిపతితో కూడినను, షష్ఠమందున్నను, వ్యయస్థానములో నున్నను, అష్టమాధి పతి లగ్నములో నున్నను, శుభులచే చూడబడినను జాత కునకు దీర్ఘాయుర్దాయము కలుగును.

10. స్వోచ్చే స్థితే వా యది లగ్ననాథే
దీర్ఘాయుషం వా మునయో వదన్తి ।
మందే తథా చింత్య మశేష మాయు
స్స్వర్క్షే చ మిత్రే స్వగృహే స్థితే చ ॥

టీ :- లగ్ననాథే = లగ్నాధిపతి; స్వోచ్చే = ఉచ్చస్థానమందు; స్థితే = ఉన్నను; దీర్ఘాయుః = పూర్ణాయుర్దాయము కలవానినిగా; మునయః = మునులు; వదన్తి = చెప్పుచున్నారు; మందే వా = శని; స్వర్క్షే = తనగృహమందుగాని; మిత్రే = మిత్రగృహమందున్ను

గాని ఉన్న; అశేషం = సమస్తమైన; ఆయుః = ఆయుర్దాయమును; వదన్తి = చెప్పుచున్నారు.

తా :- లగ్నాధిపతి ఉచ్చస్థానమందున్న దీర్ఘాయుర్దాయమును మునులు చెప్పుచున్నారు. తని తనగృహమందు గాని, మిత్రగృహమందుగాని ఉన్న సమస్తమైన ఆయుర్దాయమును చెప్పుచున్నారు.

11 లగ్నేశ్వరాధిష్ఠితరాశినాథో యత్ర స్థిత స్తద్భవనాధి
నాథః ।
యత్ర స్థిత స్తద్భవనేశ్వర శ్చ కేంద్రస్థిత శ్చేద్యది
దీర్ఘ మాయుః ॥

టీ :- లగ్నేశ్వరాధిష్ఠితరాశినాథః = లగ్నాధిపతిచే అధిష్ఠించ బడిన రాశినాథుడు; యత్ర = ఎక్కడ; స్థితః = ఉండునో; తద్భవనాధినాథః = ఆరాశినాథుడు; యత్ర స్థితః = ఎక్కడ ఉండునో; తద్భవనేశ్వరః = ఆరాశినాథుడు; కేంద్రస్థితశ్చేత్ = కేంద్రమందున్న; దీర్ఘం = పూర్ణమైన; ఆయుః = ఆయుర్దాయము.

తా :- లగ్నాధిపతిచే అధిష్ఠించబడిన రాశినాథుడు ఎక్కడ ఉన్నాడో, ఆరాశినాథుడు ఎక్కడ ఉన్నాడో, ఆరాశినాథుడు కేంద్రమందున్న పూర్ణాయుర్దాయము అగును.

12 దినేశ్వరే వా చరరాశియుక్తే
జాత శ్చిరం జీవతి భాగ్యయుక్తః ।
స్వోచ్చే స్థితే వా స్వగృహే స్థితే వా
జాతస్య చాయు స్త్వధికం వదన్తి ।

టీ :- దినేశ్వరే వా=సూర్యుడు; చరరాశియుక్తే = చరరాశితో కూడినను; జాతః = పుట్టినవాడు; భాగ్యయుక్తః = భాగ్యముతో కూడినవాడై; చిరం=చిరకాలము; జీవతి=జీవించుచున్నాడు; స్వోచ్చే= సూర్యుని కుచ్చపట్టినను; స్వగృహే = స్వక్షేత్రమందు; స్థితే వా = ఉన్నను; జాతస్య = పుట్టినవానికి; అధికం = అధికమైన; ఆయుః= ఆయుర్దాయమును; వదంతి = చెప్పుచున్నారు

తా :- సూర్యుడు చరరాశితో కూడినప్పుడు పుట్టిన వాడు భాగ్యముతో కూడినవాడై చిరకాలము జీవించును. లగ్నాధిపతికి ఉచ్చపట్టినను, స్వక్షేత్రమందున్నను పుట్టిన వానికి అధికమైన ఆయుర్దాయమును చెప్పుచున్నారు.

13. అల్పాయుర్దివసః క్షేత్రే శత్రో ర్లగ్నాధిపో యది ।
సమక్షేత్రే మధ్యమాయుష్యం మిత్రే దీర్ఘాయురాదిశేత్ ॥

టీ - లగ్నాధిపః = లగ్నాధిపతి; శత్రోః = శత్రువుయొక్క; క్షేత్రే= క్షేత్రమునందుంటే; అల్పాయుర్దివసః= అల్పాయుర్దాయము కలవాడగును. సమక్షేత్రే = లగ్నాధిపతికి సమక్షేత్రమైనయెడల; మధ్యమం = మధ్యమ; ఆయుష్యం = ఆయుర్దాయము; మిత్రే = మిత్రగృహమందున్న: దీర్ఘాయుః = దీర్ఘాయుర్దాయమును; ఆదిశేత్ = చెప్పవలసినది.

తా :- లగ్నాధిపతి శత్రుక్షేత్రమందున్న అల్పాయుర్దాయమును, లగ్నాధిపతికి సమక్షేత్రమైన మధ్యమాయుర్దాయమును, మిత్రక్షేత్రమందున్న దీర్ఘాయుర్దాయమును చెప్పవలెను.

14. షట్సప్తరంధ్రభావేషు శుభేషు సహితేషు చ ।
త్రికోణాయేషు పాపేషు పూర్ణమాయుర్వినిర్దిశేత్ ।

టీ :- షట్సప్తరంధ్రభావేషు=షష్ఠసప్తమఅష్టమభావములయందు; శుభేషు = శుభులున్నను; సహితేషు = కలిసినను; పాపేషు = పాపులు; త్రిషడాయేషు = తృతీయ షష్ఠలాభములలోనున్నను; పూర్ణం=పూర్ణమైన; ఆయుః = ఆయుర్దాయమును; వినిర్దిశేత్ = చెప్పవలసినది.

తా :- షష్ఠసప్తమఅష్టమభావములయందు శుభులున్నను, వారితో కలిసినను తృతీయషష్ఠలాభములలో పాపులున్నయెడల పూర్ణాయుర్దాయమును చెప్పవలసినది.

15. శనైశ్చరాధిష్ఠితరాశినాథో
యత్ర క్వ వా తిష్ఠతి రాశినాథః ।
గ్లాపుత్రదేవేంద్రగురు శ్చ యత్ర
తుర్యాష్టగౌ చేద్యది దీర్ఘ మాయుః ।

టీ :- శనైశ్చరాధిష్ఠితరాశినాథః = శనిచే అధిష్ఠించబడిన రాశినాథుడు; యత్రక్వవాతిష్ఠతి = ఎక్కడనున్నను; సః రాశినాథః = ఆరాశినాథుడు; యత్ర = ఎక్కడ ఉండునో; గ్లాపుత్రదేవేంద్రగురుః = బుధబృహస్పతులు; తుర్యాష్టగౌ చేత్ = నాల్గింట ఎనిమిదింట నున్నచో; దీర్ఘం = దీర్ఘమైన; ఆయుః = ఆయుర్దాయము; భవతి = అగుచున్నది.

తా :- శనిచే అధిష్ఠించబడిన రాశినాథుడు ఎక్కడనున్నను ఆరాశినాథుడు ఎక్కడఉండునో గురుబుధులు నాల్గింట ఎనిమిదింట నున్నచో దీర్ఘాయుర్దాయము అగుచున్నది.

16. లాభే కేంద్రే త్రికోణే తనునిధనభస్థానపా స్సంస్థితా శ్చేత్
దీర్ఘాయుః పాపఖేటాః పణఫరహిబుకత్రిస్థితాః మధ్యమాయుః ।

హీనాయుః ప్రోక్తమేతే యది జనుషి నృణాం సుగ్రహా
స్తత్తదా వా
క్లీబస్థా రంధ్రగానాం తనుపతిగగనస్వామినూర్యాత్మ
జానామ్ ॥

టీ :- తనునిధనదశస్థానపాః = లగ్నాష్టమదశమస్థానాధిపతులు; లాభే = లాభమందు; కేంద్రే = కేంద్రమందు, త్రికోణే = త్రికోణములయందును; సంస్థితాశ్చేత్ = ఉన్నచో, దీర్ఘాయుః = దీర్ఘాయుర్దాయము పట్టును; పాపఖేటాః = పాపగ్రహములు; పంచరహాబుకత్రిస్థితాః = పంచమచతుర్థతృతీయస్థానములలో ఉన్న; మధ్యమాయుః = మధ్యమాయుర్దాయము; సుగ్రహాః = శుభగ్రహములు, ఆపోక్లీబస్థాః = తృతీయవ్యయములందున్న; తనుపతిగగనస్వామినూర్యాత్మజానాం = లగ్నాధిపదశమాధిపశనులు; రంధ్రగాణాం = అష్టమమందున్న: నృణాం = మనుజులయొక్క; జనుషి = జన్మయందు; హీనాయుః = అల్పాయుర్దాయము; ప్రోక్తం = చెప్పబడినది.

తా :- లగ్నాష్టమదశమస్థానాధిపతులు లాభమందు, కేంద్రమందు, కోణములయందున్నచో దీర్ఘాయుర్దాయము పట్టును. పాపగ్రహములు, పంచమచతుర్థతృతీయస్థానములయందున్నచో మధ్యమాయుర్దాయము పట్టును. శుభగ్రహములు తృతీయవ్యయములందుండి అష్టమమందు లగ్నాధిపదశమాధిపతు లున్నచో అల్పాయుర్దాయము పట్టును.

7. ఆయుస్థానాధిపేవా త్రికభవనగతే పాపయోగే తు సంస్థే
అల్పాయుష్యోత్ర జాతో తనుపతిసహితో జాయతే
క్షీణమాయుః ॥

టీ॥ ఆయుస్థానాధిపే = ఆయుస్థానాధిపతి; త్రిక భవనగతే = తృతీయ స్థానములో నుండి; పాపయోగే తు సంస్థే = పాపసంబంధమున్న; తను పతిసహితే = లగ్నాధిపతితో కూడినను; అత్ర = ఇక్కడ; జాత = పుట్టిన వాడు; అల్పాయుష్యః = అల్పాయుర్దాయము కలవాడై; జాయతే = పుట్టును; శుభేచ = శుభగ్రహము; స్వస్థానస్థే = స్వస్థానములో నున్న; జనుకాం = జన్మను గురించి; నరః = మానవుడు; దర్ఘజీవీ = దీర్ఘ కాలము జీవించును; ద్యుపతౌ = సూర్యుడు; మిత్రసంస్థే = మిత్రునితో కలిసి; నిధనవ్యయగతే = అష్టమవ్యయములందున్న చో; చిరాయుః = దీర్ఘాయుర్దాయము కలుగును.

తా :- ఆయుస్థానాధిపతి తృతీయస్థానములో నుండి పాపసంబంధమున్నను లగ్నాధిపతితో కూడినను ఇక్కడ అల్పాయుర్దాయము కలవాడై పుట్టును. శుభగ్రహములు స్వస్థానములో నున్న మానవుడు జన్మను గురించి దీర్ఘ కాలము జీవించును. సూర్యుడు మిత్రులతో కలిసి అష్టమవ్యయములందున్న చో దీర్ఘాయుర్దాయము కలుగును.

18. ఆయుస్థానగతే దివాకరసుతే రంధ్రాధిపే స్వోచ్చగే
రంధ్రే వా యది సంస్థితే నిజగృహే దీర్ఘాయురేతి ప్రజాః॥
రాహుస్థే త్రిమదాయసంస్థితకుజైః ఖేటైః త్రదన్యైర్యుతే
పూర్ణాయుస్సుతదారసౌఖ్యవిభవాన్ రాశ్యాదిదో షాపహం

టీ॥ దివాకరసుతే = శని; ఆయుస్థానగతే = ఆయుస్థానమును పొందిన; రంధ్రాధిపే = అష్టమాధిపతి; స్వోచ్చగే = తన ఉచ్చస్థానమును పొందినను; రంధ్రే = అష్టమాధిపతి; నిజగృహే = స్వక్షేత్రమందు; స్థితే = ఉన్నను; ప్రజాః = పుత్రులు; దీర్ఘాయుష్యం = దీర్ఘాయుర్దాయమును; [illegible]

షష్ఠములందున్న; శుభైః = శుభులైన; ఖేటైః = గ్రహములచేతను; తదను = అప్రకారమే, వీక్షితే=చూడబడిన; సుతదారసౌఖ్యనికరాత్ = పుత్రులవల్ల భార్యవల్ల సౌఖ్యసముదాయమువల్ల; పాపాదిదోషాపహం = పాపదోషములను పోగొట్టు; పూర్ణాయుః = పూర్ణాయుర్దాయము; భవతి=అగును.

తా :- శని ఆయుస్థానమును పొందినను అష్టమాధిపతి తన ఉచ్చస్థానమును పొందినను అష్టమాధిపతి స్వక్షేత్రమందున్నను పుట్టినవారికి దీర్ఘాయుర్దాయము అగును రాహువు తృతీయషష్ఠములందున్నను శుభులైన గ్రహములచే అప్రకారమే చూడబడినను పుత్రులవల్ల భార్యవల్ల సౌఖ్యసముదాయమును పొంది పాపదోషములను పోగొట్టి పూర్ణాయుర్దాయము కలవాడగును.

19. లగ్నేశే శశిసంయుతే శుభఖగైః దృష్టే చ రంధ్రాధిపే
షష్ఠేశే గురుసంయుతేపి చ తదా ధర్మేశసంవీక్షితే ।
లగ్నేశే మరపూజితేన దశమే యుక్తేథవా వీక్షితే
పూర్ణాయుః పురుషం వదన్తి మునయః శాస్త్రేషు
తత్సమ్మతమ్ ॥

టీ :- లగ్నేశే = లగ్నాధిపతి; శశిసంయుతే = చంద్రునితో కూడినను; రంధ్రాధిపే = అష్టమాధిపతి; శుభఖగైః = శుభగ్రహములచే; దృష్టే = చూడబడినను; షష్ఠేశే = షష్ఠాధిపతి; గురుసంయుతే = గురునితో కూడినను; ధర్మేశసంవీక్షితే = నవమాధిపతిచే చూడబడినను, లగ్నేశే = లగ్నాధిపతి; మరపూజితేన = బృహస్పతితో; యుక్తే = కూడినను-అథవా = లేక; వీక్షితే = చూడబడినను; మునయః = మునులు;

టీ:- ఆయుస్థానాధిపే = ఆయుస్థానాధిపతి; త్రిభవనగతే = తృతీయస్థానములో నుండి; పాపయోగే. తు సంస్థే = పాపసంబంధమున్న; తనుపతిసహితే = లగ్నాధిపతితో కూడినను; అత్ర = ఇక్కడ; జాతః = పుట్టినవాడు; అల్పాయుష్యః = అల్పాయుర్దాయము కలవాడై; జాయతే = పుట్టును; శుభేచ = శుభగ్రహము; స్వస్థానస్థే = స్వస్థానములో నున్న; జనుషాం = జన్మనుగురించి; నరః = మానవుడు; దీర్ఘజీవీ = దీర్ఘకాలము జీవించును; దృష్టికే = సూర్యుడు; మిత్రసంస్థే = మిత్రునితో కలిసి; నిధనవ్యయగతే = అష్టమవ్యయములందున్నచో; చిరాయుః = దీర్ఘాయుర్దాయము కలుగును.

తా :- ఆయుస్థానాధిపతి తృతీయస్థానములో నుండి పాపసంబంధమున్నను లగ్నాధిపతితో కూడినను ఇక్కడ అల్పాయుర్దాయము కలవాడై పుట్టును. శుభగ్రహములు స్వస్థానములో నున్న మానవుడు జన్మను గురించి దీర్ఘకాలము జీవించును. సూర్యుడు మిత్రులతో కలిసి అష్టమవ్యయములందున్నచో దీర్ఘాయుర్దాయము కలుగును.

18. ఆయుస్థానగతే దివాకరసుతే రంధ్రాధిపే స్వోచ్ఛగే
రంధ్రే వా యది సంస్థితే విజగృహే దీర్ఘాయుషః ప్రజాః।
రాహుస్థే త్రిమదాయసంస్థితశుభైః ఖేటైః సదస్వోచ్చితే
పూర్ణాయుస్సుతదారసౌఖ్యవిభవాః త్వాహదిదోషాపహాం

టీ:- దివాకరసుతే = శనిః; ఆయుస్థానగతే = ఆయుస్థానమును పొందిన; రంధ్రాధిపే = అష్టమాధిపతి; స్వోచ్ఛగే = తనఉచ్చస్థానమును పొందినను; రంధ్రే = అష్టమాధిపతి; విజగృహే = స్వక్షేత్రమందు; స్థితే = ఉన్నను; ప్రజాః = ప్రజలు; దీర్ఘాయుష్యం = దీర్ఘాయుర్దాయమును [illegible]

షష్ఠమములందున్న; శుభైః = శుభులైన; ఖేటైః = గ్రహములచేతను; తదిమ = అప్రకారమే, వీక్షితే=చూడబడిన; సుతదార సౌఖ్యనిక రాత్ = పుత్రులవల్ల భార్యవల్ల సౌఖ్యసముదాయమువల్ల; పాపాదిదోషాతపాం= పాపదోషములను పోగొట్టు; పూర్ణాయుః = పూర్ణాయుర్దాయము; భవతి=అగును.

తా :- శని ఆయుస్థానమును పొందినను అష్టమాధిపతి తన ఉచ్చస్థానమును పొందినను అష్టమాధపతి స్వక్షేత్రమందున్నను పుట్టినవారికి దీర్ఘాయుర్దాయము అగును రాహువు తృతీయషష్ఠములందున్నను శుభులైన గ్రహములచే అప్రకారమే చూడబడినను పుత్రులవల్ల భార్యవల్ల సౌఖ్యసముదాయమును పొంది పాపదోషములను పోగొట్టి పూర్ణాయుర్దాయము కలవాడగును.

19. లగ్నేశే శశిసంయుతే శుభఖగై ర్దృష్టే చ రంధ్రాధిపే
షష్ఠేశే గురుసంయుతేపి చ తదా ధర్మేశసంవీక్షితే ।
లగ్నేశే సురపూజితేన దశమే యుక్తేథవా వీక్షితే
పూర్ణాయుః పురుషం వదన్తి మునయః శాస్త్రేషు తత్సమ్మతమ్ ॥

టీ :- లగ్నేశే = లగ్నాధిపతి; శశిసంయుతే = చంద్రునితో కూడినను; రంధ్రాధిపే = అష్టమాధిపతి; శుభఖగైః = శుభగ్రహములచే; దృష్టే = చూడబడినను; షష్ఠేశే = షష్ఠాధిపతి; గురుసంయుతే = గురునితోకూడినను; ధర్మేశసంవీక్షితే = నవమాధిపతిచే చూడబడినను, లగ్నేశే = లగ్నాధిపతి; సురపూజితేన = బృహస్పతితో; యుక్తే = కూడినను; అథవా = లేక; వీక్షితే = చూడబడినను; మునయః = మునులు;

పురుషం = మనుష్యుని; పూర్ణాయుః=పూర్ణాయుర్దాయముకలవానిగా; వదంతి=చెప్పుచున్నారు; శాస్త్రేషు=శాస్త్రములయందు; తత్సమ్మతం= నిశ్చయమని చెప్పుచున్నారు.

తా :- లగ్నాధిపతి చంద్రునితో కూడినను అష్టమాధిపతి శుభగ్రహములచే చూడబడినను షష్ఠాధిపతి గురునితో కూడినను నవమాధిపతిచే చూడబడినను లగ్నాధిపతి బృహస్పతితో కూడినను లేక చూడబడినను మునులు మనుష్యుని పూర్ణాయుర్దాయము కలవానిగా శాస్త్రములయందు నిశ్చయమని చెప్పుచున్నారు.

౨0. అష్టమాధిపతౌ లగ్నే చరరాశౌ స్థితే యది।
చతుర్వింశే భవే న్మృత్యుః రంధ్రేశె స్తేన సంయుతః ॥

టీ :- లగ్నే=లగ్నమునందుగాని; చరరాశౌ = చరరాశియందు గాని; అష్టమాధిపతౌ=అష్టమాధిపతి; స్థితెయది = ఉన్నను; రంధ్రేశః= అష్టమాధిపతి; తేన సంయుతః=లగ్నాధిపతితోను చరరాశ్యధిపతితోను, కలసినను; చతుర్వింశే = ఇరువదినాల్గవయేట; మృత్యుః = చావు; భవేత్=అగును.

తా :- లగ్నమందుగాని, చరరాశియందుగాని అష్టమాధిపతియున్నను అష్టమాధిపతి లగ్నాధిపతితోను చరరాశ్యధిపతితోను కలసినను ఇరువదినాల్గవయేట మరణమగును.

౨1. పంచమే పంచమాధీశే గురౌ రంధ్రనిరీక్షితే।
స్వవాసే మరణం నృణాం భవత్యేవ న సంశయః ॥

టీ :- పంచమాధీశే=పంచమాధిపతి; పంచమే = పంచమమందున్నను; గురౌ =బృహస్పతి; రంధ్రనిరీక్షితే=అష్టమమును చూచినను;

నృణాం=మానవులకు; స్వగృహే=స్వగృహమందే; మరణం=మరణము; భవతి = అగుచున్నది; న సందేహః=సందేహము లేదు.

తా :- పంచమాధిపతి పంచమమందున్నను బృహస్పతి అష్టమస్థానమును చూచినను మానవులకు స్వగృహమందే మరణమగును; సందేహము లేదు.

22. మృత్యుస్థానాధిపే చంద్రే స్థిరరాశిసమన్వితే ।
శనౌ వా స్థిరరాశిస్థే స్వగృహే మరణం ధ్రువమ్ ॥

టీ :- చంద్రే = చంద్రుడు; మృత్యుస్థానాధిపే = మృత్యుస్థానమున కధిపతియై; స్థిరరాశిసమన్వితే=స్థిరరాశియందున్నను; శనౌవా = శనియైనను; స్థిరరాశిస్థే = స్థిరరాశియందున్నను; స్వగృహే = స్వగృహమందు; మరణం = మరణము; ధ్రువం = నిశ్చయము.

తా :- చంద్రుడు మృత్యుస్థానాధిపతియై స్థిరరాశియందున్నను శని స్థిరరాశియందున్నను తనగృహమందే మరణము నిశ్చయము.

23. చంద్రాష్టమాధిపౌ యుక్తౌ శనౌ వా తత్ర సంస్థితే ।
మార్గే మృత్యుం వదేన్నౄణాం కేరళానాం చ సమ్మతమ్ ।

టీ :- చంద్రాష్టమాధిపౌ=చంద్రాష్టమాధిపతులు: యుక్తౌ = కలసినవారై; శనౌ=శని; తత్రసంస్థితే=చంద్రాష్టమాధిపతులున్న చోటనున్న; నృణాం=మానవులకు; మార్గే = త్రోవలో; మృత్యుం = మరణమును; వదేత్=చెప్పవలసినది; కేరళానాంచ సమ్మతం= కేరళశాస్త్రసమ్మతము.

తా :- చంద్రాష్టమాధిపతులు కలిసియుండి శనిచంద్రాష్టమాధిపతు లున్న చోటనున్న మానవులకు మార్గమందు మరణమును చెప్పవలెను; కేరళశాస్త్రసమ్మతము.

పురుషం = మనుష్యుని; పూర్ణాయుః=పూర్ణాయుర్దాయముకలవానిగా; వదంతి=చెప్పుచున్నారు; శాస్త్రేషు=శాస్త్రములయందు; తత్సమ్మతం= నిశ్చయమని చెప్పుచున్నారు.

తా :- లగ్నాధిపతి చంద్రునితో కూడినను అష్టమాధిపతి శుభగ్రహములచే చూడబడినను షష్ఠాధిపతి గురునితో కూడినను నవమాధిపతిచే చూడబడినను లగ్నాధిపతి బృహస్పతితో కూడినను లేక చూడబడినను మునులు మనుష్యుని పూర్ణాయుర్దాయము కలవానిగా శాస్త్రములయందు నిశ్చయమని చెప్పుచున్నారు.

20. అష్టమాధిపతౌ లగ్నే చరరాశౌ స్థితే యది ।
చతుర్వింశే భవే న్మృత్యుః రంధ్రేశ స్తేన సంయుతః ॥

టీ :- లగ్నే=లగ్నమునందుగాని; చరరాశౌ = చరరాశియందు గాని; అష్టమాధిపతౌ=అష్టమాధిపతి; స్థితేయది= ఉన్నను; రంధ్రేశః= అష్టమాధిపతి; తేన సంయుతః=లగ్నాధిపతితోను చంరాశ్యధిపతితోను, కలసినను; చతుర్వింశే = ఇరువదినాల్గవయేట; మృత్యుః = చావు; భవేత్=అగును.

తా :- లగ్నమందుగాని, చరరాశియందుగాని అష్టమాధిపతియున్నను అష్టమాధిపతి లగ్నాధిపతితోను చరరాశ్యధిపతితోను కలసినను ఇరువదినాల్గవయేట మరణమగును.

21. పంచమే పంచమాధీశే గురౌ రంధ్రనిరీక్షితే ।
స్వవాసే మరణం నృణాం భవత్యేవ న సంశయః ॥

టీ :- పంచమాధీశే=పంచమాధిపతి; పంచమే = పంచమమందున్నను; గురౌ =బృహస్పతి; రంధ్రనిరీక్షితే=అష్టమమును చూచినను;

నృణాం = మానవులకు; స్వగేహే = స్వగృహమందే; మరణం = మరణము; భవతి = అగుచున్నది; న సందేహః = సందేహము లేదు.

తా :- పంచమాధిపతి పంచమమందున్నను బృహస్పతి అష్టమస్థానమును చూచినను మానవులకు స్వగృహమందే మరణమగును; సందేహము లేదు.

22. మృత్యుస్థానాధిపే చంద్రే స్థిరరాశిసమన్వితే ।
శనౌ వా స్థిరరాశిస్థే స్వగృహే మరణం ధ్రువమ్ ॥

టీ :- చంద్రే = చంద్రుడు; మృత్యుస్థానాధిపే = మృత్యుస్థానమున కధిపతియై; స్థిరరాశిసమన్వితే = స్థిరరాశియందున్నను; శనౌవా = శనియైనను; స్థిరరాశిస్థే = స్థిరరాశియందున్నను; స్వగృహే = స్వగృహమందు; మరణం = మరణము; ధ్రువం = నిశ్చయము.

తా :- చంద్రుడు మృత్యుస్థానాధిపతియై స్థిరరాశియందున్నను శని స్థిరరాశియందున్నను తనగృహముందే మరణము నిశ్చయము.

23. చంద్రాష్టమాధిపౌ యుక్తౌ శనౌ వా తత్ర సంస్థితే ।
మార్గే మృత్యుం వదేన్నౄణాం కేరళానాంచ సమ్మతమ్ ॥

టీ :- చంద్రాష్టమాధిపౌ = చంద్రాష్టమాధిపతులు; యుక్తౌ = కలసినవారై; శనౌ = శని; తత్రసంస్థితే = చంద్రాష్టమాధిపతులున్న చోటనున్న; నృణాం = మానవులకు; మార్గే = త్రోవలో; మృత్యుం = మరణమును; వదేత్ = చెప్పవలసినది; కేరళానాంచ సమ్మతం = కేరళశాస్త్ర సమ్మతము.

తా :- చంద్రాష్టమాధిపతులు కలిసియుండి శనిచంద్రాష్టమాధిపతు లున్నచోటనున్న మానవులకు మార్గమందు మరణమును చెప్పవలెను; కేరళశాస్త్రసమ్మతము.

24. అష్టమే శే తృతీయే శే యుతే లగ్నపతౌ యది।
తథైవ కుజసంబంధే స్ఫోటకేన మృతి ర్ధ్రువమ్॥

టీ :- అష్టమే శే=అష్టమాధిపతి; తృతీయే శే = తృతీయాధిపతియు; లగ్నపతౌ = లగ్నాధిపతి యు; యుతేయది = కలిసియున్నను; తథైవ= అవిధముగా; కుజసంబంధే=కుజునితో సంబంధమున్నను; స్ఫోటకేన= మశూచికమువల్ల: మరణం = మృత్యువు; ధ్రువం=నిశ్చయము.

తా :-అష్టమాధిపతి తృతీయాధిపతి లగ్నాధిపతి కలిసి యుండి కుజునితో సంబంధమున్న మశూచికముచే మరణము నిశ్చయము.

25. లాభాధిపే శనిక్షేత్రే కుజకేతుయుతేక్షితే।
అగ్నిదాహా ద్భవే న్మృత్యుః నరాణాం నాత్ర సంశయః॥

టీ :- శనిక్షేత్రే=శనిక్షేత్రమునందు; లాభాధిపే = లాభాధిపతి; కుజకేతుయుతేక్షితే = కుజకేతువులతో కూడినను, చూడబడినను; నరాణాం=మానవులకు; అగ్నిదాహాత్=అగ్నిదాహమువల్ల; మృత్యుః= మరణము, భవేత్=అగును.

తా :- శనిక్షేత్రమునందు లాభాధిపతి యుండి కుజ కేతువులతో కలిసినను చూడబడినను మానవులకు అగ్నివల్ల మరణము కలుగును.

26. కుజక్షేత్రే గతే సూర్యే సూర్యక్షేత్రగతే కుజే।
శనిక్షేత్రగతే రాహౌ మృత్యు మగ్నే ర్వినిర్దిశేత్॥

టీ :- సూర్యే=సూర్యుడు, కుజక్షేత్రగతే=కుజక్షేత్రము నుపొంది నను; కుజే=కుజుడు, సూర్యక్షేత్రగతే = సూర్యక్షేత్రములోనున్నను

రాహౌ = రాహువు; శనిక్షేత్రగతే = శనిక్షేత్రమందున్నను; అగ్నేః = అగ్నివల్ల; మృత్యుం = మరణమును; వినిర్దిశేత్ = చెప్పవలసినది.

తా :- సూర్యుడు కుజక్షేత్రమును పొందినను కుజుడు సూర్యక్షేత్రమును పొందినను రాహువు శనిక్షేత్రమందున్నను అగ్నివల్ల మృత్యువును చెప్పవలసినది.

27. శనైశ్చరే రంధ్రనాథయుతే పాపగ్రహేక్షితే ।
జలరాశౌ చ రాత్రీశే జలే మృత్యుం వినిర్దిశేత్ ॥

టీ :- శనైశ్చరే = శని; రంధ్రనాథయుతే = అష్టమాధిపతితోకలసినను; పాపగ్రహేక్షితే = పాపగ్రహముచే కూడబడినను; రాత్రీశే = చంద్రుడు; జలరాశౌ = జలరాశిలో నున్నను, జలే = జలమునందు మృత్యుం = మృత్యువును; వినిర్దిశేత్ = చెప్పవలసినది.

తా :- శని అష్టమాధిపతితో కలిసి పాపగ్రహములచే చూడబడినను, చంద్రుడు జలరాశిలో నున్నను జలమునందు మృత్యువును చెప్పవలెను.

28. దేహాధీశే త్వష్టమేశే శనిరాహుసమన్వితే ।
మరణం శస్త్రయోగాత్తు కేరళాచార్యభాషితమ్ ॥

టీ :- దేహాధీశే = లగ్నాధిపతి; అష్టమేశే = అష్టమాధిపతి; శనిరాహుసమన్వితే = శనిరాహువులతోకూడిన, శస్త్రయోగాత్తు = శస్త్రసంబంధమువల్ల, మరణం = మృత్యువని, కేరళాచార్యభాషితం = కేరళాచార్యునిచే చెప్పబడినది.

తా :- లగ్నాధిపతి అష్టమాధిపతి శనిరాహువులతో కూడిన శస్త్రముచే మరణమని కేరళాచార్యునిచే చెప్పబడినది,

29. మందభౌమయుతే వాపి శనా శత్రౌ చ భూమిజే।
నీచస్థే షష్ఠగే చంద్రే పిశాచాత్పీడతా మృతిః।

టీ :- శనా = శని; శత్రౌ=శత్రువైన; భూమిజే = కుజుడున్ను; యుతే=కలసినట్లైతే; చంద్రే = చంద్రుడు; నీచస్థే = నీచస్థుడయి; షష్ఠగే=షష్ఠస్థానమందుంటే; పిశాచాత్=పిశాచమువల్ల; పీడితా = పీడించబడిన; మృతిః = మరణము కలుగును.

తా:- శని శత్రువైన కుజునితో కలసినట్లైతే చంద్రుడు నీచస్థుడయి షష్ఠమందుంటే పిశాచమువల్ల పీడించబడి మరణము పొందును.

20. లగ్నేశ్వరే వాహననాథయుక్తే
వాగీశ్వరేణాపి యుతే త్వజీర్ణాత్।
ఏత చ్ఛ సర్వం హ్యశుభం శుభం చ
విద్వాన్ విదిత్వా ఫలితం వదేద్ధి।

టీ :- లగ్నేశ్వరే = లగ్నాధిపతి; వాహననాథయుక్తే=చతుర్థాధిపతితోకూడినను; వాగీశ్వరేణాపి యుతే = బృహస్పతితో కూడినను; అజీర్ణాత్=అజీర్ణమువల్ల మృత్యువుకలుగును; ఏవం=ఈప్రకారముగా; శుభంచ అశుభంచ=శుభాశుభములను; సర్వం=సమస్తమును; విదిత్వా=తెలుసుకొని; విద్వాన్ = విద్వాంసుడు; ఏతత్ = పైనతెలిపిన; ఫలితం= ఫలమును; వదేత్ = చెప్పవలయును.

తా :- లగ్నాధిపతి చతుర్థాధిపతితోకూడినను, బృహస్పతితో కూడుకున్నను అజీర్ణమువల్ల మరణము కలుగును. ఈవిధముగా శుభాశుభములను సమస్తమును తెలిసికొని చెప్పవలెను.

31. నిధనభవనపం వా ధర్మపం కర్మపం వా
శుభగసుభవనస్థో యస్తు జీవం ప్రపశ్యేత్
స భవతి చిరజీవీ కీర్తిజీవీ మనుష్యో
విసృజతి నిజదేహం రామ రామేతి జల్పన్ ॥

శుభగసుభవనస్థః = శుభగ్రహక్షేత్రవర్తి అయినవాడు; యస్తు = ఎవడైన; నిధనభవనపం = అష్టమాధిపతినిగాని; ధర్మపం = నవమాధిపతిని గాని; కర్మపం = దశమాధిపతినిగాని;జీవంవా=గురునిగాని; ప్రపశ్యేత్ = చూచునో; సః = ఆమనుష్యుడు; చిరజీవీ=చిరకాలము జీవించు వాడును; కీర్తిజీవీ = కీర్తిచే జీవించువాడును అయి; నిజదేహం=తనశరీరమును; రామరామేతి = రామరామయని; జల్పన్=పలుకుచు; విసృజతి = విడుచుచున్నాడు.

తా :- శుభగ్రహక్షేత్రవర్తి అయినవాడెవడైనను అష్టమాధిపతినిగాని, నవమాధిపతినిగాని, దశమాధిపతినిగాని, గురునిగాని చూచునో ఆమనుష్యుడు చిరకాలము జీవించువాడు, కీర్తిచే జీవించువాడునై తనదేహమును రామరామ యనుచు విడచును.

ఇతి అష్టమోఽధ్యాయః ।

29. మందభౌమయుతే వాపి శనౌ శత్రౌ చ భూమిజే।
నీచస్థే షష్ఠగే చంద్రే పిశాచాత్పీడితా మృతిః।

టీ:- శనౌ = శని; శత్రౌ=శత్రువైన; భూమిజే = కుజుడున్ను; యుతే=కలసినట్లైతే; చంద్రే = చంద్రుడు; నీచస్థే = నీచస్థుడయి; షష్ఠగే=షష్ఠస్థానమందుంటే; పిశాచాత్=పిశాచమువల్ల; పీడితా = పీడించబడిన; మృతిః = మరణము కలుగును.

తా:- శని శత్రువైన కుజునితో కలసినట్లైతే చంద్రుడు నీచస్థుడయి షష్ఠమందుంటే పిశాచమువల్ల పీడించబడి మరణము పొందును.

30. లగ్నేశ్వరే వాహననాథయుక్తే
వాగీశ్వరేణాపి యుతే త్వజీర్ణాత్।
ఏత చ్చ సర్వం హ్యశుభం శుభం చ
విద్వాన్ విదిత్వా ఫలితం వదేద్ధి।

టీ:- లగ్నేశ్వరే = లగ్నాధిపతి; వాహననాథయుక్తే=చతుర్థాధిపతితోకూడినను; వాగీశ్వరేణాపి యుతే = బృహస్పతితో కూడినను; అజీర్ణాత్ = అజీర్ణమువల్ల మృత్యువుకలుగును; ఏవం = ఈప్రకారముగా; శుభంచ అశుభంచ=శుభాశుభములను; సర్వం = సమస్తమును; విదిత్వా = తెలుసుకొని; విద్వాన్ = విద్వాంసుడు; ఏతత్ = పైనతెలిపిన; ఫలితం = ఫలమును; వదేత్ = చెప్పవలయును.

తా:- లగ్నాధిపతి చతుర్థాధిపతితో కూడినను, బృహస్పతితో కూడుకున్నను అజీర్ణమువల్ల మరణము కలుగును. ఈవిధముగా శుభాశుభములను సమస్తమును తెలిసికొని చెప్పవలెను.

31. నిధనభవనపం వా ధర్మపం కర్మపం వా
శుభగసుభవనస్థో యస్తు జీవం ప్రపశ్యేత్ ।
స భవతి చిరజీవి కీర్తిజీవీ మనుష్యో
విసృజతి నిజదేహం రామ రామేతి జల్పన్ ॥

శుభగసుభవనస్థః = శుభగ్రహక్షేత్రవర్తి అయినవాడు; యస్తు = ఎవడైన; నిధనభవనపం = అష్టమాధిపతినిగాని; ధర్మపం = నవమాధిపతిని గాని; కర్మపం = దశమాధిపతినిగాని; జీవంవా = గురునిగాని; ప్రపశ్యేత్ = చూచునో; సః = ఆమనుష్యుడు; చిరజీవీ = చిరకాలము జీవించువాడును; కీర్తిజీవీ = కీర్తిచే జీవించువాడును అయి; నిజదేహం = తనశరీరమును; రామరామేతి = రామరామయని; జల్పన్ = పలుకుచు; విసృజతి = విడుచుచున్నాడు.

తా :- శుభగ్రహక్షేత్రవర్తి అయినవాడెవడైనను అష్టమాధిపతినిగాని, నవమాధిపతినిగాని, దశమాధిపతినిగాని, గురునిగాని చూచునో ఆమనుష్యుడు చిరకాలము జీవించువాడు, కీర్తిచే జీవించువాడునై తనదేహమును రామరామయనుచు విడచును.

ఇతి అష్టమోఽధ్యాయః ।

# అథ నవమభావః

1. భాగ్యాధిపే బంధుగృహే స్థితే వా
శుక్రేణ యుక్తే బహుకాలభాగ్యమ్ ।
ఆందోళికా రాజసమానసౌఖ్యం
సౌభాగ్యవా న్బంధుసమేతసౌఖ్యమ్ ॥

టీ :- భాగ్యాధిపే = నవమాధిపతి, బంధుగృహే = చతుర్థమందు; స్థితే = ఉన్నను; శుక్రేణ యుక్తే = శుక్రునితో కలసినను; సౌభాగ్యవాన్ = సౌభాగ్యము కలవాడై; బహుకాలభాగ్యం = చాలకాలము భాగ్యమును; ఆందోళికా = పాలకియు; రాజసమానసౌఖ్యం = రాజులతో సమానమైన సౌఖ్యమును, బంధుసమేతసౌఖ్యం = బంధువులతో కలసి సుఖమును; లభేత్ = పొందునన్నాడు.

తా :- నవమాధిపతి చతుర్థమందున్నను శుక్రునితో కలసినను సౌభాగ్యముకలవాడై చాలకాలము భాగ్యముతో పాలకీమీద ప్రయాణముచేయువాడును రాజులతో సమానమగు సౌఖ్యమును, బంధువులతో కలసి సుఖపడువాడును అగును.

2. భాగ్యాధిపే వాహనేశయుతే వా శుభవీక్షితే ।
వాహనం దీర్ఘభాగ్యం చ లభతే నాత్ర సంశయః ॥

టీ :- భాగ్యాధిపే = భాగ్యాధిపతి; వాహనేశయుతే = వాహనాధిపతితో కూడినను; శుభవీక్షితే వా = శుభులచే చూడబడినను; దీర్ఘభాగ్యం = చాలభాగ్యమును; వాహనం చ = వాహనమును; లభతే = పొందుచున్నాడు; అత్ర = ఈవిషయమై; న సంశయః = సంశయములేదు

తా. :- భాగ్యాధిపతి వాహనాధిపతితో కూడినను, శుభులచే చూడబడినను చాలభాగ్యమును, వాహనములను పొందుచున్నాడు. ఈవిషయమై సందేహము లేదు.

3. కర్మాధినాథసంయుక్తే భాగ్యేశే శుభమధ్యగే ।
మానే సౌమ్యేన సంయుక్తే బహుభాగ్యయుతో నరః ॥

టీ :- భాగ్యేశే = భాగ్యాధిపతి, కర్మాధినాథసంయుక్తే = కర్మాధిపతితో కలసినను, శుభమధ్యగే=శుభులమధ్యనున్నను, మానే= దశమమున; సౌమ్యేన = బుధునితో, సంయుక్తే=కూడినను; నరః= మానవుడు; బహుభాగ్యయుతః = చాలభాగ్యముకలవాడు; భవేత్= అగును.

తా :- భాగ్యాధిపతి దశమాధిపతితో కలసినను, శుభ మధ్యమందున్నను, దశమస్థానములో బుధుడున్నను మానవుడు చాలభాగ్యము కలవాడగును.

4. ధనాధిపే లాభగతే తదీశే
భాగ్యస్థితే, తద్భవనాధిపే౽ర్థే ।
కర్మాధిపేనాపి యుతే చ దృష్టే,
జాతో మహాభాగ్యయుతో నరస్స్యాత్ ॥

టీ :- ధనాధిపే = ధనాధిపతి, లాభగతే = లాభస్థానమును పొందినను; తదీశే = లాభాధిపతి: భాగ్యస్థితే= భాగ్యస్థానమును పొందినను; తద్భవనాధిపే = భాగ్యాధిపతి; అర్థే = ధనమునం దున్నను, కర్మాధిపేనాపియుతే=దశమాధిపతితో కూడినను; దృష్టే= చూడబడినను; జాతః = పుట్టిన, నరః = మానవుడు; మహాభాగ్యయుతః = మహాభాగ్యములతో కూడినవాడై, స్యాత్ = అగును.

తా :- ధనాధిపతి లాభస్థానమును పొందినను, ఆ లాభాధిపతి భాగ్యస్థానమును పొందినను, భాగ్యాధిపతి ధనస్థానమందున్నను, దశమాధిపతితో కూడినను, చూడబడినను మనుష్యుడు మహాభాగ్యముతో కూడినవాడగును.

6. భాగ్యాధిపే దేహపతౌ చతుర్థే
చతుర్థపే లాభగతే శుభర్క్షే ।
శుభాన్వితే శోభనదృష్టియుక్తే
జాత స్తదానీం బహుభాగ్యమేతి ।

టీ :- భాగ్యాధిపే = భాగ్యాధిపతి; దేహపతౌ = లగ్నాధిపతి; చతుర్థే = చతుర్థమందున్నను; చతుర్థపే = చతుర్థాధిపతి, లాభగతే = లాభస్థానమును పొందినను; శుభర్క్షే = శుభుడైనను; శుభాన్వితే = శుభులతో కూడినను; శోభనదృష్టియుక్తే = శుభులదృష్టి కలిగినను; జాతః = పుట్టిననరుడు; తదానీం = అప్పుడు; బహుభాగ్యం = చాల భాగ్యమును; ఏతి = పొందుచున్నాడు.

తా :- భాగ్యాధిపతి, లగ్నాధిపతి చతుర్థమందున్నను, చతుర్థాధిపతి లాభస్థానమందున్నను, శుభుడై శుభులతో కూడినను, శుభగ్రహములచే చూడబడినను అప్పుడు పుట్టిన వాడు చాలభాగ్యమును పొందుచున్నాడు.

7. లాభేశే భాగ్యరాశిస్థే భాగ్యేశే లగ్నమాశ్రితే ।
లాభభాగ్యేశసందృష్టే భాగ్యప్రాప్తి పునర్భవేత్ ।

టీ :- లాభేశే = లాభాధిపతి; భాగ్యరాశిస్థే = భాగ్యరాశియందున్నను; భాగ్యేశే = భాగ్యాధిపతి; లగ్నం = లగ్నమును; ఆశ్రితే = ఆశ్రయించినను; లాభభాగ్యేశసందృష్టే = లాభభాగ్యాధిపతుల పరస్పర

దృష్టి యున్నను; భాగ్యప్రాప్తిః = భాగ్యముయొక్క ప్రాప్తి; పునః = తిరిగి; భవేత్ = అగును.

తా :- లాభాధిపతి భాగ్యరాశియం దున్నను, భాగ్యాధి పతి లగ్నమందున్నను, లాభాధిపతి భాగ్యాధిపతితో కలిసినను భాగ్యప్రాప్తి తిరిగి కలుగును.

7. భాగ్యేశే రాజ్యనాథే సురపతిగురుణా భార్గవే సోమ
పుత్రే
కేంద్రస్థానే త్రికోణే యది నిజభవనే భాగ్యవాన్ స
ప్రసూతః ।
సర్వాశానాం పదం వా మనుజపతిభవ స్సంపదా
వాహనేంద్రః
భాగ్యస్థానే స్థితో వా వ్రజతి హి మనుజో భాగ్య
సాహిత్య మేవ ।

టీ :- భాగ్యేశే = భాగ్యాధిపతి; రాజ్యనాథే = రాజ్యాధిపతి; సురపతిగురుణా = బృహస్పతితో కలిసినను, చూడబడినను; భార్గవే = శుక్రుడు; సోమపుత్రే = బుధుడు; కేంద్రస్థానే = కేంద్రస్థానమందు; త్రికోణే = త్రికోణమునందైన; నిజభవనే యది = స్వక్షేత్రమందైన ఉన్నచో; సః ప్రసూతః = అవుట్టినవాడు; భాగ్యవాన్ = భాగ్యవంతు డగును; వాహనేంద్రః = చతుర్థాధిపతి; సంపదా = ధనాధిపతితో కలిసిన; భాగ్యస్థానే = భాగ్యస్థానమందు; స్థితో వా = ఉన్నను; సర్వాశానాం = సర్వదిక్కులయొక్క; పదం = స్థానమును; మనుజపతిభవః = మహారాజునకు పుత్రుడై; మనుజః = మనుష్యుడు; భాగ్యసాహిత్యం = భాగ్యసాహిత్యమును; వ్రజతి హి = పొందుచున్నాడు.

తా :- భాగ్యాధిపతి రాజ్యాధిపతి బృహస్పతితో కలసి గాని చూడబడినను శుక్రబుధులు కేంద్రస్థానములందుగాని, కోణములందుగాని స్వక్షేత్రమందుగాని ఉండగా పుట్టినవాడు భాగ్యముకలవాడగును. వాహనాధిపతి ధనాధిపతితో కలసి భాగ్యస్థానమందున్నను సర్వదిక్కులకు స్వామియైన మహారాజ పుత్రుడై మనుష్యుడు భాగ్యము కలవాడగును.

8. భాగ్యేశే లాభసంయుక్తే భాగ్యే భృగుసమన్వితే।
లగ్నే కేంద్రగతే జీవే పితృభాగ్యసమన్వితః ॥

టీ :- భాగ్యేశే = భాగ్యాధిపతి; లాభసంయుక్తే = లాభాధిపతితో కలసినను; భాగ్యే = భాగ్యస్థానమందు; భృగుసమన్వితే = శుక్రునితో కూడినను; జీవే = బృహస్పతి; లగ్నే = లగ్నమునందైనను; కేంద్రగతేవా = కేంద్రమునుపొందినను; పితృభాగ్యసమన్వితః = పితృభాగ్యముతో కూడినవాడగును.

తా :- భాగ్యాధిపతి లాభాధిపతితో కలసినను భాగ్యస్థానములో శుక్రుడుండి బృహస్పతి లగ్నమందుగాని కేంద్రమందుగాని ఉన్న పితృభాగ్యముతో కూడినవాడగును

9. పుత్రేశ్వరే వా యది భాగ్యరాశౌ
భాగ్యాధిపే నాత్ర యుతేపి దృష్టే ॥
తత్కారకే వా యది పుత్రభావే
జాతస్సుతో భాగ్యముపైతి చిత్రమ్ ॥

టీ:- పుత్రేశ్వరే = పుత్రస్థానాధిపతి; భాగ్యరాశౌ వా = భాగ్యస్థానములోనున్నను; భాగ్యాధిపే నాపి = భాగ్యాధిపతితో; యుతే = కూడినను; దృష్టేవా = చూడబడినను, తత్కారకే = పితృకారకుడు; పుత్రభావే

పంచమమందున్న; జాతః = పుట్టిన; సుతః = కుమారుడు; భాగ్యం = భాగ్యమును; విత్తం = ధనమును పొందుచున్నాడు.

భా :- పితృస్థానాధిపతి భాగ్యస్థానములో నున్నను, భాగ్యాధిపతితో కూడినను చూడబడినను, పితృకారకుడు పంచమములో నున్నచో పుట్టిన కుమారుడు పితృభాగ్యమును పొందుచున్నాడు.

10. బంధౌ శుభేచేత్ క్షితిసూనుయుక్తే
భూసూనురాశౌ యది వా సుఖేశే ।
రాజ్యార్ధసౌభాగ్యయుతో నర స్స్యా
త్సౌమ్యే విలగ్నే బహుసంప్రయుక్తః ॥

టీ :- బంధౌ = తృతీయమందు, శుభే = శుభుడున్నను; క్షితిసూనుయుక్తే = కుజునితో కలసినను, సుఖేశే = సప్తమాధిపతి, భూసూనురాశౌ యదివా = కుజక్షేత్రములోనున్నను, నరః = మానవుడు; రాజ్యార్ధసౌభాగ్యయుతః = అర్ధరాజ్యసౌభాగ్యములతో కూడినవాడగును. విలగ్నే = లగ్నమందు, సౌమ్యే = శుభుడున్నచో, బహుసంప్రయుక్తః = అధికరాజ్యముతో కూడినవాడగును.

భా :- తృతీయమునందు శుభుడు కుజునితో కలసినను సప్తమాధిపతి కుజక్షేత్రములో నున్నను మానవుడు అర్ధరాజ్యసౌభాగ్యములతో కూడినవాడగును. లగ్నమందు శుభుడున్నచో అధికరాజ్యము కలవాడగును.

11. కళత్రికే చంద్రసితౌ చ జీవే
స్వవాహనాందోళికరాజపూజ్యః ।

సహస్రపోషీ బహుభాగ్యయుక్తః
స జీవలోకే స చ వై చిరాయుః ।

టీ :- కళత్రపే = సప్తమాధిపతి, చంద్రసితే చ = చంద్రశుక్రులును, జీవేచ = గురుడును కలసియున్న, సవాహనాందోళికరాజపూజ్యః = వాహనము అందోళికచే రాజపూజ్యమున్ను; సహస్రపోషీ = వేయి మందిని పోషించువాడును; బహుభాగ్యయుక్తః = చాలభాగ్యము కలవాడును; సః = వాడు; జీవలోకే = మనుష్యలోకములో; చిరాయుః = చాలకాలము జీవించువాడగును.

తా :- కళత్రస్థానాధిపతితో శుక్రచంద్రగురులు కలసియున్న వాహనాందోళికలచే రాజపూజ్యుడై వేయిమందిని పోషించువాడును, చాలభాగ్యము కలవాడును అయి జీవలోకములో వాడు చాలకాలము జీవించును.

12. భాగ్యాధిపే వ్యష్టగతే చాష్టమే వ్యయసంస్థితే ।
భాగ్యహీనశ్చ సత్కర్మహీనత్వ మపి జాయతే ।

భాగ్యాధిపే = భాగ్యాధిపతి; అష్టమే = అష్టమమందున్న; వ్యయసంస్థితే = వ్యయమందున్నను; భాగ్యహీనః = భాగ్యహీనుడుగను; సత్కర్మహీనత్వమపి = సత్కర్మలతో హీనుడుగను; జాయతే = పుట్టుచున్నాడు.

తా :- భాగ్యాధిపతి యష్టమమందున్నను, వ్యయమందున్నను భాగ్యహీనుడు, సత్కర్మహీనుడునై పుట్టుచున్నాడు.

13. పితృస్థానేశ్వరే సౌమ్యే కారకే శుభసంయుతే ।
భాగ్యే వా శుభసంయుక్తే శుచిమాన్ ధర్మసంయుతః ।

టీ :- పితృస్థానేశ్వరే = నవమస్థానమునందు; శుభే = శుభుడు

గాని; సౌమ్యే వా = బుధుడుగాని; కారకే = పితృకారకుడు; శుభ సంయుతే = శుభులతో కలసినను; భాగ్యే = భాగ్యస్థానముగాని, భాగ్యాధిపతిగాని; శుభసంయుక్తే = శుభులతో కలసియున్న; శుచిమాన్ = ఆచారముతో కూడినవాడును; ధర్మసంయుతః = ధర్మముతో కూడిన వాడును అగును.

తా :- నవమస్థానమందు శుభుడుగాని, బుధుడుగాని, పితృకారకుడుగాని శుభులతో కలసినను, భాగ్యస్థానముగాని, భాగ్యాధిపతిగాని శుభులతో కలసినను ఆచారముతో కూడిన వాడును, ధర్మముతో కూడినవాడును అగును.

14 భాగ్యాధిపే శుక్రయుతే గురుసౌమ్యనిరీక్షితే ।
దేవతాస్థాపనం ధర్మం లభతే నాత్ర సంశయః ॥

టీ :- భాగ్యాధిపే = భాగ్యాధిపతి, శుక్రయుతే = శుక్రునితో కలసి; గురుసౌమ్యనిరీక్షితే = గురుబుధులచె చూడబడిన; దేవతాస్థాపనం = దేవతలను స్థాపించే; ధర్మం = ధర్మమును; లభతే = పొందుచున్నాడు; అత్ర = ఇక్కడ; న సందేహః = సందేహము లేదు.

తా :- భాగ్యాధిపతి శుక్రునితో కలసి గురుబుధులచే చూడబడిన దేవతలను స్థాపించు ధర్మమును పొందుచున్నాడు.

15. ఉచ్ఛస్థానస్థితే మందే భాగ్యాధిపసమన్వితే ।
అశ్వత్థం వటమారోప్య తత్సేవాధర్మతత్పరః ॥

టీ :- మందే = శని; ఉచ్ఛస్థానస్థితే = ఉచ్ఛరాశియందున్నను; భాగ్యాధిపసమన్వితే = భాగ్యాధిపతితో కలసినను, అశ్వత్థం = రావి; వటం = మఱ్ఱిచెట్టును; ఆరోప్య = పాతి; తత్సేవాధర్మతత్పరః = దాని సేవాధర్మమునందు ఆసక్తికలవాడై యుండును.

తా :- శని ఉచ్చరాశియందున్నను, భాగ్యాధిపతితో కలసినను పాపి మఱి వృత్తులను పాతి వానిసేవయందు ఆసక్తికలవాడై యుండును.

16. భాగ్యరాజ్యాధిపౌ యుక్తౌ తనుభావే చ సంస్థితౌ ।
గురుదృష్టియుతౌ వాపి తటాకారామకృ ద్భవేత్ ।

టీ :- భాగ్యరాజ్యాధిపౌ = భాగ్యరాజ్యాధిపతులు, యుక్తౌ = కలసినను, తనుభావే చ సంస్థితౌ = లగ్నమునందున్నను, గురుదృష్టి యుతౌ వాపి = గురుదృష్టితో కూడినను, తటాకారామకృత్ = చెఱువులు తోటలు నిర్మించువాడు, భవేత్ = అగును.

తా :- భాగ్యరాజ్యాధిపతులు కలసినను, లగ్నమందున్నను, గురుదృష్టితో కూడినను చెఱువులు, తోటలు నిర్మించువాడగును.

17. చంద్రే సపాపే యది మందరాశౌ
భృగోస్సుతే వా గురుదారగామీ ।
ధర్మాధిపే తాదృశఖేచరేణ
యుతే స పాపీ గురుదారగామీ ।

టీ :- చంద్రే = చంద్రుడు, సపాపే = పాపులతో కలసి, మంద రాశౌ యది = శని క్షేత్రములో నున్నను, భృగోస్సుతే వా = శుక్రుడైనను పాపులతో కలసి శని క్షేత్రములో నున్నను, గురుదారగామీ = గురుదార గమనము చేయువాడగును. ధర్మాధిపే = భాగ్యాధిపతి; తాదృశ ఖేచరేణ = అటువంటి పాపులతో, యుతే = కలసినను, సః = అ, పాపీ = పాపాత్ముడు, గురుదారగామీ = గురుదారము పొందువాడగును.

తా :- చంద్రుడు పాపులతో కలసి శనిక్షేత్రములో

చున్నను శుక్రుడు పాపులతో కలిసి శనిక్షేత్రములో నున్నను గురుదారాగమనముచేయువాడగును. భాగ్యాధిపతి అటువంటి పాపులతో కలిసినను ఆపాపాత్ముడు గురుదారము పొందు వాడగును.

18. లగ్నే యుతే కర్మణి భూమిపుత్రే
పాపేక్షితే మాతులమృత్యు మాహుః ।
మందేన యుక్తే యది పుత్రమృత్యుం
చంద్రే చ తన్మాతృమృతిం సపాపే ॥

టీ:- కర్మణి = దశమమునందు, భూమిపుత్రే = కుజుడున్నను, లగ్నే=లగ్నమునందు, యుతే=కలసినను, పాపేక్షితే = పాపులచే చూడబడినను, మాతులమృత్యుం = మేనమామమృత్యువును, ఆహుః= చెప్పుచున్నారు, మందే..యుక్తే = శనితో కూడినయెడల, పుత్రమృత్యుం= పుత్రునకు మృత్యువును, చంద్రేచ = చంద్రుడు, సపాపే = పాపులతో కూడిన, మాతృమృతం = తల్లికిమృత్యువును, ఆహుః = చెప్పుచున్నారు.

తా :- దశమమునందు కుజుడున్నను, లగ్నమునందున్నను, పాపులచే చూడబడినను మేనమామకు మృత్యువును చెప్పుచున్నారు. శనితో కూడినచో పుత్రునకు మృత్యువును చంద్రుడు పాపులతో కూడిన తల్లికి మృత్యువును చెప్పుచున్నారు.

ఇతి నవమభావ స్సంపూర్ణః

# అథ దశమ భావః

1. లక్ష్మీస్థానం త్రికోణం స్యాద్విష్ణుస్థానం తు కేంద్రకం ।
తయోస్సంబంధమాత్రేణ చక్రవర్తీ నరో భవేత్ ।

టీ :- త్రికోణం = త్రికోణము, లక్ష్మీస్థానం = లక్ష్మీస్థానమై, స్యాత్ = అగును, కేంద్రకం = కేంద్రము, విష్ణుస్థానం = విష్ణుస్థానమై స్యాత్ = అగును, తయోః = త్రికోణ కేంద్రములయొక్క, సంబంధమాత్రేణ = సంబంధముచేతనే, నరః = మానవుడు, చక్రవర్తి = చక్రవర్తి, భవేత్ = అగును.

తా :- త్రికోణములు లక్ష్మీస్థానము లగుచున్నవి; కేంద్రములు విష్ణుస్థానము లగుచున్నవి. ఈ త్రికోణ కేంద్రముల యొక్క అధిపతుల సంబంధముచేతనె మానవుడు చక్రవర్తి యగుచున్నాడు.

2. తేషాం మధ్యే తు శుభదో కర్మభాగ్ ద్వికసంజ్ఞితౌ ।
తా వేతౌ యోగకర్తారౌ శేషా తు ఫలభాగినౌ ।

టీ :- తేషాం = అశుభులయొక్క, మధ్యే = మధ్యయందు సంబంధమాత్రంచేతనె, శుభదః = శుభమునిచ్చువాడును, కర్మభాక్ = సత్కర్మను పొందించువాడును, ద్వికసంజ్ఞితౌ = రెంటి నిచ్చెవారవుతారు, తావేతౌ = వారిద్దరు, యోగకర్తారౌ = యోగమునుచేసేవారు, శేషాతుఫలభాగినౌ = మిగిలినవారు ఫలమును పొందినవారగుదురు.

తా :- ఆ కేంద్రకోణాధిపతులు పాపులైనను, దుష్టాధిపత్యము కలవారైనను అశుభులయుక్క సంబంధమాత్రము చేతనె శుభమును, నిచ్చేవారును, సత్కర్మను పొందించేవారును, యోగకారకులు అను పేరుకలవారును అగుదురు. వారిదరు

యోగము చేసినవారు, మిగిలినవారు ఫలమును పొందినవా రును అగుదురు. (అనగా శుభులు.)

3. తేషాం సంయోగమాత్రేణ అశుభోఽపి శుభో భవేత్ ।
కేంద్రాశ్చ తే తు విఖ్యాతాః ఋషిభిః పరికీర్తితః ॥

టీ :- అశుభోఽపి = అశుభుడైనను (పాపుడైనను); తేషాం = ఆ శుభులయొక్క; సంయోగమాత్రేణ = కలియుటచేతనే; శుభః = శుభుడు; భవేత్ = అగును; తేతు = వారైతే; కేంద్రాత్ = కేంద్ర స్థితివల్ల; విఖ్యాతాః = ఖ్యాతిని పొందేవారని; ఋషిభిః = ఋషులచే; పరికీర్తితాః = చెప్పబడినవారు.

తా :- పాపుడైనను శుభులయొక్క సంబంధమాత్రముచేత శుభుడగుచున్నాడు. వారు కేంద్రస్థితివల్ల విఖ్యాతిని పొందేవారగుదురని ఋషులచే చెప్పబడినది

4. త్రికోణపౌ యదాన్యోన్యం సంయుతౌ వీక్షితౌ తథా ।
తత్కాలే శ్రియ మాప్నోతి కేంద్రపేన విశేషతః ॥

టీ :- త్రికోణపౌ = పంచమ నవమాధిపతులు; అన్యోన్యం = పరస్పరము; యదా = ఎప్పుడు; సంయుతౌ = కలియుదురో; వీక్షితౌ = చూడబడుదురో; తదా = అప్పుడు; తత్కాలే = ఆసమయమునందు; శ్రియం = ఐశ్వర్యమును; ఆప్నోతి = పొందుచున్నాడు; కేంద్రపేన = కేంద్రాధిపతులతో కోణాధిపతులు కలసినను, చూడబడినను; విశేషతః = విశేషముగా; ఐశ్వర్యమును పొందును.

తా :- పంచమనవమాధిపతులు పరస్పరము చూచు కొన్నను, కలసినను ఆవిధముగా వారికలయికవల్ల ఆసమయమందు ఐశ్వర్యమును పొందుచున్నాడు. కేంద్రాధిపతులతో

కోణాధిపతులు కలసినను, చూడబడినను విశేషముగా ఐశ్వర్యమును పొందును.

5. దుష్టభావేన సంయోగే ఏతేషాం మిశ్రమాప్నుయాత్
త్రికోణపాభ్యాం యోగేన కర్మపో హ్యుచ్చసంస్థితః ।
యది స్యాద్రాజరాజేంద్రో భవత్యేవ న సంశయః ।

టీ :- ఏతేషాం = కేంద్రాధిపతులకు; సంయోగే=సంయోగము కలిగినయెడల; మిశ్రం=మిశ్రమఫలమును; అప్నుయాత్ = పొందును; కర్మపః = దశమాధిపతి; ఉచ్చసంస్థితః=ఉచ్చస్థుడై; త్రికోణపాభ్యాం= త్రికోణాధిపతులతో; సహితో యది=కూడినట్లయితే; రాజరాజేంద్రః= మహదైశ్వర్యసంపన్నుడు; భవేత్ = అగును; న సంశయః = సందేహము లేదు.

తా:- కేంద్రకోణాధిపతులకు సంబంధము కలిగినయెడల మిశ్రమఫలము కలుగును. రాజ్యాధిపతి ఉచ్చస్థుడై కోణాధిపతులతో కలసిన మహదైశ్వర్యసంపన్నుడగును. సందేహము లేదు.

6. త్రికోణపాభ్యాం యది బంధునాథో
యుతోఽపి వా దృష్టియుతోఽపి వా స్యాత్ ।
సామ్రాజ్యలక్ష్మీం లభతే మనుష్యో
విద్యాధికో వాహనభాగ్యవాంశ్చ ।

టీ :- బంధునాథః = (చతుర్థము) బంధుస్థానాధిపతి; త్రికోణపాభ్యాం = పంచమనవమాధిపతులతో; యుతోఽపి వా = కూడినను; దృష్టియుతస్స్యాదపి వా = చూడబడినను; మనుష్యః = మానవుడు; విద్యాధికః = అధికవిద్య కలవాడును; వాహనభాగ్యవాంశ్చ=వాహన

భాగ్యము కలవాడై; సామ్రాజ్యలక్ష్మీం = సామ్రాజ్యలక్ష్మిని; లభతే = పొందుచున్నాడు.

తా:- బంధుస్థానాధిపతి అనగా చతుర్థాధిపతి పంచమ నవమాధిపతులతో కూడినను, చూడబడినను మానవుడు విద్యావంతుడు, వాహనభాగ్యము కలవాడు, సామ్రాజ్యలక్ష్మి కలవాడు అగును.

7. కేంద్రాధిపః కోణపేన సంయుతో వీక్షితోఽపి వా ।
అమాత్యయోగో విఖ్యాత స్తత్పాకే శ్రియ మాప్నుయాత్ ।

టీ:- కేంద్రాధిపః = కేంద్రాధిపతి; కోణపేన = కోణాధిపతితో; సంయుతః = కూడినను; వీక్షితోఽపి వా = చూడబడినను; అమాత్యయోగః = మంత్రియోగము; విఖ్యాతః = ఖ్యాతిని పొందినవాడై యుండును; తత్పాకే = ఆ గ్రహదశయందు; శ్రియం = ఐశ్వర్యమును; ఆప్నుయాత్ = పొందును.

తా:- కేంద్రాధిపతి కోణాధిపతితో కూడినను, చూడబడినను మంత్రిపదవి కలవాడు, ఖ్యాతిని పొందినవాడై యుండును. ఆదశాకాలమునందు ఐశ్వర్యమును పొందును.

8. యోగకాలే చోచ్చభాగే ఖేచరో యది సంస్థితః ।
తద్యోగః పూర్ణయోగ శ్చ న్యూనే న్యూనత్వ మాప్నుయాత్ ।

టీ:- ఖేచరః = గ్రహము, యోగకాలే = యోగముచేసే; ఉచ్చభాగే = ఉచ్చక్షేత్రమునందు, సంస్థితో యది = ఉన్నచో, తద్యోగః = ఆయోగము; పూర్ణయోగః = పూర్ణయోగమగును; న్యూనే = తక్కువైనచో; న్యూనత్వం = తక్కువతనమును; ఆప్నుయాత్ = పొందును.

తా :- గ్రహము యోగముచేసి ఉచ్చక్షేత్రములో ఉన్న ఆయోగము పూర్ణయోగమగును. దానికి తక్కువైన తక్కువయోగమగును.

9. కోణపాభ్యాం కేంద్రపాభ్యాం యోగోఽయం సార్వభౌమికః ।
తస్మిన్ జాతో దాసపుత్రః సార్వభౌమో భవిష్యతి ।

టీ :- కోణపాభ్యాం = పంచమనవమాధిపతులతో; కేంద్రపయోః = కేంద్రాధిపతులకు; అయం యోగః = ఈయోగము; సార్వభౌమికః = సార్వభౌమ సంబంధము; తస్మిన్ = ఆసార్వభౌమిక సంబంధమున; జాతః = పుట్టిన; దాసపుత్రః = సేవకుడైన; సార్వభౌమః = భూమి కంతటికి ప్రభువు; భవిష్యతి = కాగలడు.

తా :- పంచమ నవమాధిపతులతో కేంద్రాధిపతులకు సంబంధము సార్వభౌమిక సంబంధము. ఆ సార్వభౌమిక సంబంధమున పుట్టినవాడు సేవకుడైనను సర్వభూమికి ప్రభువు కాగలడు.

10 తస్మిన్యోగే తు యోగస్య తదధీశస్తు యోగతః ।
తత్పాకే శ్రియమాప్నోతి భవత్యేవ న సంశయః ॥

టీ :- తదధీశస్తు = ఆయోగము పొందిన జాతకుడు; తస్మిన్ = ఆ; యోగే = కోణకేంద్రాధిపయోగమందు; యోగతః = సంబంధమువలన; తత్పాకే = ఆయోగదశలయందు; శ్రియం = ఐశ్వర్యమును; ఆప్నోతి = పొందుచున్నాడు; న సంశయః = సందేహములేదు.

తా :- ఈయోగము పొందిన జాతకుడు కేంద్రకోణాధిపతుల సంబంధమువలన ఆయోగదశలయందు ఐశ్వర్యమును సందేహము లేకుండ పొందుచున్నాడు.

11. దేహగో రాజయోగస్థః రాహుం దృష్ట్వా స్థితో యది।
అత్యంతం శ్రియ మాప్నోతి రాహుపాకే న సంశయః॥

టీ:- దేహగః = లగ్నాధిపతి, రాజయోగస్థః = రాజయోగమును పొందిన (అనగా శుభగ్రహములదృష్టి రాజయోగగ్రహముల సంబంధము కలిగియున్నచో); రాహుం దృష్ట్వా = రాహువునుచూచి; స్థితో యది = ఉన్నయెడల, రాహుపాకే = రాహుదశయందు, అత్యంతం = మిక్కిలి, శ్రియం = ఐశ్వర్యమును; ఆప్నోతి = పొందుచున్నాడు; న సంశయః = సందేహము లేదు.

తా:- లగ్నాధిపతి రాజయోగమును పొందిన అనగా శుభగ్రహములయొక్క దృష్టి రాజయోగగ్రహముల సంబంధము కలిగియున్నచో, రాహువు చూచుచున్నయెడల ఆ రాహుదశయందు బాగా ఐశ్వర్యమును పొందుచున్నాడు. సందేహము లేదు.

12. ఛాయాగ్రహౌ రాహుకేతూ శుభయోగే శ్రియో భవేత్।
పాపయోగే తు పాపస్స్యాన్నితి శాస్త్రార్థనిర్ణయః॥

టీ:- ఛాయాగ్రహౌ = ఛాయాగ్రహములైన; రాహుకేతూ = రాహుకేతువులు; శుభైః = శుభులతో, యోగే = సంబంధమున్న; శ్రియం = ఐశ్వర్యమును; భవతి = పొందును, పాపయోగేతు = రాహుకేతువులకు పాపులతో సంబంధమున్న, పాపౌ = పాపులుగనుక; శ్రీః = ఐశ్వర్యము; న స్యాత = లభింపదు, ఇతి = ఈలాగునని; శాస్త్రార్థనిర్ణయః = శాస్త్రనిర్ణయము.

తా:- ఛాయాగ్రహములైన రాహుకేతువులకు శుభులతో సంబంధము గలిగినచో ఐశ్వర్యమును పొందును. పాపు

లతో సంబంధము రాహుకేతువులకు ఉన్న ఐశ్వర్యముండదు. ఈలాగునని శాస్త్రముల సిద్ధాంతము.

13. భావేశాక్రాంత రాశీశ ఉచ్చస్థశ్శుభవీక్షితః ।
తద్భావపస్య దాయేషు రాజ్యం భవతి నిశ్చయమ్ ॥

టీ:- భావేశాక్రాంత రాశీశః = భావాధిపతిచేత ఆక్రమించబడిన రాశినాథుడు, ఉచ్చస్థః = ఉచ్చయందున్నవాడు, శుభవీక్షితః = శుభులచే చూడబడినను, తద్భావపస్య = ఆభావాధిపతికి, దాయేషు = దశాకాలములలో; రాజ్యం = రాజ్యము; భవతి = అగుచున్నది; నిశ్చయః = నిశ్చయము.

తా:- భావేశునిచేత ఆక్రమింపబడిన రాశినాథుడు ఉచ్చస్థుడైనను, శుభులచే చూడబడినను ఆభావాధిపతి దశాకాలమందు రాజ్యమును పొందుచున్నాడు.

14. నీచస్థితో జన్మని యో గ్రహస్స్యాత్
తద్రాశినాథోపి యదిచోచ్చగస్థః ।
తన్నీచపాకే శుభమేతి నిత్యం
అనీక్షితో వాపి శుభేక్షితో వా ॥

టీ:- యః = ఏ, గ్రహః = గ్రహము, జన్మని = జన్మకాలమందు; నీచస్థితః = నీచస్థుడై యుంటాడో, తద్రాశినాథః = ఆరాశినాథుడు; ఉచ్చగస్థో యదిచ = ఉచ్చస్థుడై; స్యాత్ = అగును; తన్నీచపాకే = వానియొక్క నీచదశలో; తేన = వానిచేతను; ఈక్షితోపి = చూడబడినను, శుభేక్షితో వాపి = శుభులచే చూడబడినను; నిత్యం = తప్పనిసరిగా; శుభం = శుభమును; ఏతి = పొందుచున్నాడు.

తా:- ఏగ్రహము జన్మకాలములో నీచనుడై ఎక్కడ

ఉంటాడో ఆరాశినాథుడు ఉచ్చస్థుడై ఉండిన ఆనీచగ్రహము యొక్క దశలో శుభము కలుగును. వానిచే చూడబడిన గ్రహము శుభులచే చూడబడినను తప్పనిసరిగా శుభమును పొందును.

15. లగ్నకర్మపభాగ్యేశాః బలహీనారినీచగాః ।
పాపాన్వితాః పాపదృష్టా స్స్వర్గకీర్తియుతో భవేత్ ॥

టీ:- లగ్నకర్మపభాగ్యేశాః = లగ్నాధిపతి, భాగ్యాధిపతి, దశమాధిపతి; బలహీనారనీచగాః = బలహీనులైన శత్రుస్థానమును, నీచస్థానమును పొందినను, పాపాన్వితాః = పాపులతో కలసినను, పాపదృష్టాః = పాపులచే చూడబడినను; స్వర్గకీర్తియుతః = కీర్తిని సంపాదించి స్వర్గమునకు వెళ్ళువాడు; భవేత్ = అగును.

తా :- లగ్నాధిపతి, భాగ్యాధిపతి, దశమాధిపతి బలహీనులై నీచశత్రుక్షేత్రమును పొందకను, పాపులచే చూడబడినను కీర్తిని సంపాదించి స్వర్గలోకమునకు వెళ్ళువాడగును

16. కర్మేశే నీచరాశిస్థే కర్మేశే పాపఖేచరే ।
కర్మకర్మస్థితే పాపే కర్మవైకల్య మాదిశేత్ ॥

టీ :- కర్మేశే = కర్మాధిపతి; నీచరాశిస్థే = నీచరాశియందున్నను; కర్మేశే = కర్మాధిపతి; పాపఖేచరే = పాపగ్రహమైనచో; పాపే = పాపుడు; కర్మకర్మస్థితే = దశమమునకు దశమమందున్నచో; కర్మవైకల్యం = కర్మవైగుణ్యము; ఆదిశేత్ = చెప్పబడుచున్నది.

తా :- కర్మాధిపతి నీచరాశిలో నున్నను, కర్మాధిపతి పాపగ్రహమైనచో పాపుడు దశమమునకు దశమమందున్న

(అనగా సప్తమమందు) కర్మవైగుణ్యము చెప్పబడు చున్నది.

17. జలర్క్షగౌ పూర్ణశశాంకజీవౌ
మానస్థితౌ గాంగజలాదిపూతః ।
మానేశ్వరే శుక్రయుతే చ కేం-
ద్రే స్వోచ్చసంస్థితే తాదృశపూతతోయః ॥

టీ:- పూర్ణశశాంకజీవౌ = పూర్ణచంద్రబృహస్పతులు; జలర్క్షగౌ = జలరాశియందున్నను; మానస్థితౌ వా = దశమమందున్నను; గాంగజలాదిపూతః = కాశీగంగాజలముచే పవిత్రుడగును; మానేశ్వరే = దశమాధిపతి; శుక్రయుతే = శుక్రునితో కలిసి; కేంద్రే = కేంద్రమందున్నను; స్వోచ్చస్థితే = ఉచ్చరాశిలో నున్నను; తాదృశతోయపూతః = అటువంటి గంగాజలముచే పవిత్రుడగును.

తా:- పూర్ణచంద్ర బృహస్పతులు జలరాశియందున్నను, దశమమందున్నను కాశీగంగాజలముచే పవిత్రుడగును. దశమాధిపతి శుక్రునితో కలిసి కేంద్రమందున్నను ఉచ్చరాశిలో నున్నను అటువంటి గంగాజలముచే పవిత్రుడగును.

18. సుఖేశ్వరే కేంద్రగతే జలస్థే
సౌమ్యేక్షితే తాదృశతోయపూతః ।
వ్యయే బుధేవా యది వా తదీశే
స్వోచ్చస్థితే తాదృశపూతభాక్ స్యాత్ ॥

టీ:- సుఖేశ్వరే = చతుర్థాధిపతి; కేంద్రగతే = కేంద్రములు మందున్నను; జలస్థే = జలరాశియందున్నను; సౌమ్యేక్షితే = శుభ

లచే చూడబడినను; తాదృశతోయపూతః = అటువంటి ఉదకముచే పవిత్రుడగును; బుధే = బుధుడు; వ్యయే = వ్యయమందున్నను; తదీశే = వ్యయాధిపతి; స్వోచ్చస్థితే = ఉచ్చరాశియందున్నను; తాదృశపూతభాక్ = అటువంటి ఉదకముచే పవిత్రుడగును.

తా :- చతుర్థాధిపతి కేంద్రమును పొందినను, జలరాశియందున్నను, శుభులచే చూడబడినను అట్టి ఉదకముచే పవిత్రుడగును. బుధుడు వ్యయమందున్నను, వ్యయాధిపతి ఉచ్చరాశియందున్నను అటువంటి ఉదకముచే పవిత్రుడగును.

19. శనౌ కేంద్రే కుజే కామే లగ్నే భానౌ యదా భృగౌ ।
పాపగ్రహాన్వితే దృష్టే పితృలోకా దిహాగతః ॥

టీ :- శనౌ = శని; కేంద్రే = కేంద్రమునందు; కుజే = కుజుడు; కామే = సప్తమమందు; భానౌ = సూర్యుడు; లగ్నే = లగ్నమందు; భృగౌ = శుక్రుడు; యదా = ఎప్పుడు; పాపగ్రహాన్వితే = పాపులతో కూడినను; దృష్టే = చూడబడినను; ఇహ = ఇక్కడకు; పితృలోకాత్ = పితృలోకమునుండి; ఆగతః = వచ్చినవాడగును.

తా :- శని కేంద్రమునందు, కుజుడు సప్తమమందు, సూర్యుడు లగ్నమునందు ఉండి శుక్రుడు పాపులతో కలిసినను చూడబడినను ఇక్కడకు పితృలోకమునుండి వచ్చినవాడగును.

20. శనౌ భాగ్యగతే జీవే లగ్నే మానేశకోణగే ।
మందక్షేత్రగతే శుక్రే వైకుంఠా దాగతో నరః ॥

టీ :- శనౌ = శని; భాగ్యగతే = భాగ్యస్థానము పొందినను; జీవే = బృహస్పతి; లగ్నే = లగ్నమందున్నను; మానేశకోణగే = దశమాధిపతి కోణమందున్నను; శుక్రే = శుక్రుడు; మందక్షేత్రగతే = [illegible]

నుండున్నను; నరః = మానవుడు; వైకుంఠాత్ = వైకుంఠమునుండి; ఆగతః = వచ్చినవాడగును.

తా :- శని భాగ్యస్థానమందును, బృహస్పతి లగ్నమందును, దశమాధిపతి కోణమందును, శుక్రుడు శని క్షేత్రమందును ఉండగా పుట్టిన మానవుడు వైకుంఠమునుండి వచ్చినవాడగును.

21. కర్మాధిపే నేత్రత్రికోణసంస్థే
సదాభిమానీ నృపతేస్సమానః ।
సుఖీ చ నిత్యం మునయో వదంతి
పిత్రానురాగీ మృదులస్వభావః ॥

టీ :- కర్మాధిపే = దశమాధిపతి; నేత్రత్రికోణసంస్థే = ద్వితీయ త్రికోణములయందున్న; సదా = ఎల్లప్పుడు; అభిమానీ = అభిమానము కలవాడును; నృపతేః = రాజునకు సమానుడును అగును; నిత్యం = ఎప్పుడు; సుఖీ చ = సుఖవంతుడును; పిత్రానురాగీ = తండ్రియం దనురాగము కలవాడును; మృదులస్వభావః = మంచిస్వభావము కల వాడును అగునని; మునయో వదంతి = మునులు చెప్పుచున్నారు.

తా :- దశమాధిపతి ద్వితీయమందు, త్రికోణము లయందున్న, ఎప్పుడును అభిమానము కలవాడును, రాజుతో సమానుడును, ఎప్పుడును సుఖవంతుడును, తండ్రియం దభిమానము కలవాడును, మృదులస్వభావము కలవాడును అగునని మునులు చెప్పుచున్నారు.

22. దశమభవయుక్తౌ భౌమసూర్యౌ మనుష్యో
[illegible]తరసుఖభోగీ దానశీలాభిమానీ ।

టీ :- భానుసూర్యౌ = రవికుజులు; దశమభవనగయుక్తౌ = దశమ స్థానమందున్నట్లయితే; మనుష్యః = మానవుడు; బహుతరసుఖభోగీ = బహువిధములగు సుఖములు అనుభవించువాడును; దానశీలాభిమానీ = దానశీలము, అభిమానము కలవాడు అగును.

తా :- రవికుజులు దశమస్థానమందు ఉన్నట్లైతే మానవుడు బహువిధములగు సుఖములు అనుభవించువాడును, దానశీలము కలవాడును, అభిమానము కలవాడు అగును.

23. ధర్మకర్మపురాధీశౌ లగ్నే వా పంచమేపి వా ।
గజవాజిసమాకీర్ణం రాజయోగం లభేన్నరః ।

టీ :- ధర్మకర్మపురాధీశౌ = నవమదశమాధిపతులు; లగ్నే వా = లగ్నమందుగాని; పంచమేపి వా = పంచమమందుగాని ఉన్న; నరః = మానవుడు; గజవాజిసమాకీర్ణం = ఏనుగులు, గుఱ్ఱములతో కూడిన; రాజయోగం = రాజయోగమును; లభేత్ = పొందును.

తా :- నవమదశమాధిపతులు లగ్నమందుగాని, పంచమమందుగాని ఉన్న మానవుడు ఏనుగులు గుఱ్ఱములతో కూడిన రాజయోగమును పొందును.

24. ధర్మకర్మపురాధీశౌ లగ్నేశే లగ్నసంయుతే ।
లగ్నస్థానే చ కర్మేశే యుక్తే చేత్ రాజయోగకృత్ ।

టీ :- ధర్మకర్మపురాధీశౌ = భాగ్యరాజ్యాధిపతులు: లగ్నేశే = లగ్నాధిపతి; లగ్నసంయుతే = లగ్నముతో కలసియున్న; కర్మేశే = కర్మాధిపతి; లగ్నస్థానే = లగ్నస్థానమందు; యుక్తే చేత్ = కూడినచో; రాజయోగకృత్ = రాజయోగము చేయునదగును.

తా :- భాగ్యరాజ్యాధిపతులు, లగ్నాధిపతి లగ్నముతో

కలసియున్న కర్మాధిపతి లగ్నమందు కూడినచో రాజయోగము చేయునదగును.

25. దశమభవననాథే కేంద్రకోణే ధనస్థే
బలవతి యది జాతో యోగసింహాసనోయం ।
మదకలితకపోలై స్సద్గజై స్సేవ్యమానః
స భవతి మనుజేంద్రో విశ్వవిఖ్యాతకీర్తిః ॥

టీ:- దశమభవననాథే = దశమాధిపతి; కేంద్రకోణే = కేంద్రకోణములయందున్నను; ధనస్థే = ధనమునందున్నను; బలవతి యది = బలవంతుడైనను; జాతః = పుట్టిన; అయం = వీడు; యోగసింహాసనః = యోగసింహాసనము కలవాడును; సః = వాడు; మదకలితకపోలైః = మదముతోకూడిన గండస్థలములుగల; సద్గజైః = ఏనుగులచే; సేవ్యమానః = సేవించబడుచు; మనుజేంద్రః = రాజై; విశ్వవిఖ్యాతకీర్తిః = ప్రపంచమందు కీర్తికలవాడగును.

తా:- దశమాధిపతి కేంద్రకోణములయందున్నను, ధనస్థానమందున్నను, బలవంతుడైనచో పుట్టినవాడు యోగసింహాసనము కలవాడును, మదపుటేనుగులచే సేవించబడుచు, మనుష్యులకు ప్రభువై ప్రపంచమునందు కీర్తికలవాడు నగును.

26. నిశాచరే కేంద్రగతే విలగ్నే
కేంద్రత్రికోణే యది జీవదృష్టే ।
శుక్రేణ యుక్తే బలపూర్ణయుక్తే
జాతో నరో భూపతిభాగ్యతుల్యః ॥

టీ:- నిశాచరే = చంద్రుడు; కేంద్రగతే = కేంద్రమును పొందినను; లగ్నే = లగ్నమునందున్నను, కేంద్రే = కేంద్రముగాని; త్రికోణే =

త్రికోణముగాని, జీవదృష్టే యదిజ్ఞగురునిచే చూడబడినను; శుక్రేణ= శుక్రునితో; యుక్తే = కూడినను, పూర్ణ బలయుక్తే = పూర్ణబలముతో కూడినను, జాతః=పుట్టిన; నరః= మానవుడు; భూపతిభాగ్యతుల్యః= రాజభోగముతో సమానభోగము కలవాడగును.

తా :- చంద్రుడు కేంద్రమును పొందినను, లగ్నమం దున్నను, కేంద్రముగాని, త్రికోణముగాని గురునిచే చూడ బడినను, శుక్రునితో కూడినను, బలముతో కూడినను పుట్టిన మానవుడు రాజభోగములతో సమానముగుభోగములు కలవా డగును.

27. లగ్నే గురౌ బుధే కేంద్రే భాగ్యనాథేన వీక్షితే ।
లాభేశేనాథవా దృష్టే నృపతుల్యో భవేన్నరః ॥

టీ :- లగ్నే = లగ్నమునందు, గురౌ = బృహస్పతియు; బుధే= బుధుడు; కేంద్రే= కేంద్రమునందు; భాగ్యనాథేన=భాగ్యాధిపతిచే, వీక్షితే=చూడబడినను; అథవా = లేక, లాభేశేన=లాభాధిపతిచే; దృష్టే = చూడబడినను; నరః = మానవుడు, నృపతుల్యః = రాజుతో సమానుడు; భవేత్ = అగును.

తా :- లగ్నమునందు గురుడుండి భాగ్యాధిపతిచేనైన, లాభాధిపతిచేనైన చూడబడినను లేకున్న కేంద్రమందున్న బుధుడు భాగ్యాధిపతిచేనైన, లాభాధిపతిచేనైన చూడబడి నను రాజసమానుడగును.

28. పంచమే గురుసంయుక్తే చంద్రాత్కేంద్రే బృహస్పతౌ ।
స్థిరలగ్నాధిపే వైతు రాజ్యస్థే నృపతిర్భవేత్ ॥

టీ:-పంచమే గురుసంయుక్తే=పంచమస్థానము బృహస్పతితోకలసి

నను; చంద్రాత్ = చంద్రలగ్నముకంటె; కేంద్రే = కేంద్రమునందు, బృహస్పతౌ = బృహస్పతి; స్థితే = ఉన్న; స్థిరలగ్నాధిపే = స్థిరలగ్నాధిపతి; రాజ్యస్థే = రాజ్యమునందున్నను; నృపతిః = రాజు; భవేత్ = అగును.

తా :- పంచమస్థానములో బృహస్పతియున్నను చంద్రలగ్నమునకు కేంద్రమందు బృహస్పతి యున్నను స్థిరలగ్నాధిపతి రాజ్యమందున్నను రాజు అగును.

29. వాక్స్థానే యది పాపర్క్షాః షష్ఠగే చ బుధే తథా।
దైవజ్ఞోప్యేత్యవజ్ఞాం వై బంధుద్వేషో భవేద్ధ్రువమ్॥

టీ.- వాక్స్థానే = ద్వితీయస్థానమందు; యది పాపర్క్షాః = పాపగ్రహములుండి; బుధే = బుధుడు, షష్ఠగేచ = షష్ఠమందున్నట్లైతే; దైవజ్ఞోపి = దైవజ్ఞుడుకూడ; అవజ్ఞామేతి = అవమానమును పొందును. బంధుద్వేషః = బంధువిరోధము; భవేత్ = అగును. ధృవం = నిశ్చయము.

తా :- ద్వితీయస్థానము పాపగ్రహములచే చూడబడుచు షష్ఠమందు బుధుడున్నచో దైవజ్ఞుడు అవమానము పొందును. బంధువిరోధము అగును.

ఇతి దశమభావ స్సమాప్తః।

# అథ లాభ భావః

1. లాభాధిపే యదా లాభే తిష్ఠేత్ కేంద్రత్రికోణయోః ।
బహులాభం తదా దద్యాత్ స్వోచ్చస్వర్క్షగతోపి సన్ ॥

టీ :- లాభాధిపః = లాభాధపతి; యదా = ఎప్పుడు; లాభే = లాభమునందు; తిష్ఠేత్ = ఉండునో; కేంద్రత్రికోణయోః = కేంద్రత్రికోణములయందుండునో; స్వోచ్చస్వర్క్షగతోపిసన్ = తనకు ఉచ్చక్షేత్రమందును; స్వక్షేత్రమందును ఉన్నవాడైనను; తదా = అప్పుడు; బహులాభం = చాలలాభమును; దద్యాత్ = ఇచ్చును.

తా :- లాభాధపతి లాభమునందెప్పుడుండునో కేంద్రమునందు, త్రికోణములయందుండునో తన ఉచ్చక్షేత్రమందును, స్వక్షేత్రమందును ఉన్నవాడైనను అప్పుడు లాభమును ఇచ్చును.

2. లాభేశే శుభరాశిస్థే శుభగ్రహనిరీక్షితే ।
శుభగ్రహాణాం మధ్యస్థే ధనలాభ ముదీరయేత్ ॥

టీ :- లాభేశే = లాభాధిపతి; శుభరాశిస్థే = శుభరాశియందున్నను; శుభగ్రహనిరీక్షితే = శుభగ్రహములచే చూడబడినను; శుభగ్రహాణాం = శుభగ్రహములయొక్క; మధ్యస్థే = మధ్యయందున్నను; ధనలాభం = ధనలాభము; ఉదీరయేత్ = చెప్పవలసినది.

తా :- లాభాధపతి శుభక్షేత్రమందున్నను, శుభగ్రహములచే చూడబడినను, శుభగ్రహముల మధ్యయందున్నను ధనలాభమును చెప్పవలెను.

3. బుధధ్వజౌ లాభయుతౌ హిరణ్యం
శంఖం శుభే మౌక్తికలాభ మేవ ।

శనౌ రసై రాయుధవిక్రయేణ
విత్తార్జనం లాభగతే తు ఖేచరే ।

టీ :— బుధధ్వజౌ = బుధకేతువులు; లాభయుతౌ = లాభస్థానమున నున్నచో; హిరణ్యం = బంగారముయొక్క లాభముండును; చంద్రే = చంద్రుడు; శుభే = శుభస్థానమున నున్నచో; మౌక్తిక లాభ ఏవ = ముత్యములలాభముండును; శనౌ = శని అనే; ఖేచరే = గ్రహము; లాభగతే = లాభమందున్న; రసైః = రసద్రవ్యముల చేతను; ఆయుధవిక్రయేణ = ఆయుధములవిక్రయముచేతను; విత్తార్జనం = ధనార్జనము; స్యాత్ = అగును.

తా :— బుధకేతువులు లాభమందుకూడిన బంగారము యొక్క లాభము కలుగును. చంద్రుడు లాభమందు శుభులతో కూడిన మంచిముత్యముల లాభము కలుగును. శని లాభమందున్న రసద్రవ్యములచేతను ఆయుధములచేతను ఆర్జన మగును.

శ్లో॥ లాభేశే ధనరాశిస్థే ధనేశే కేంద్రరాశిగే ।
గురుణా సంయుతే లాభే బహులాభం వినిర్దిశేత్ ।

టీ :— లాభేశే = లాభాధిపతి; ధనరాశిస్థే = ధనరాశిలోనున్నను, ధనేశే = ధనాధిపతి; కేంద్రరాశిగే = కేంద్రరాశిని పొందినను; లాభే = లాభము; గురుణా సంయుతే = బృహస్పతితో కూడినను; బహులాభం = చాలలాభమును; వినిర్దిశేత్ = చెప్పవలసినది.

తా :— లాభాధిపతి ధనరాశిలో నున్నను, ధనాధిపతి కేంద్రరాశిని పొందినను, లాభస్థానములో బృహస్పతి యున్నను చాలలాభమును చెప్పవలెను.

5. లాభేశే లగ్నభావస్థే లగ్నేశే లాభసంయుతే ।
త్రయస్త్రింశే తు సంప్రాప్తే సహస్రం నిష్కకో భవేత్
లాభేశే గురుసంయుక్తే బహులాభం వినిర్దిశేత్ ॥

టీ :- లాభేశే = లాభాధిపతి; లగ్నభావస్థే = లగ్నభావమందున్నను; లగ్నేశే = లగ్నాధిపతి; లాభసంయుతే = లాభస్థానముతో కూడినను; త్రయస్త్రింశేతు = ముప్పదిమూడు సంవత్సరములు; సంప్రాప్తే = రావడముతోనే; సహస్రం నిష్కకః = వేయి దీనారములు కలవాడు; భవేత్ = అగును; లాభేశే = లాభాధిపతి; గురుసంయుక్తే = బృహస్పతితో కలసిన; లాభం = లాభమును; వినిర్దిశేత్ = చెప్పవలసినది.

తా :- లాభాధిపతి లగ్నమందున్నను, లగ్నాధిపతి లాభమందున్నను ముప్పదిమూడు సంవత్సరములు రావడముతోనే వేయి దీనారములు కలవాడగును. లాభాధిపతి గురునితో కలసినట్లైతే లాభము చెప్పవలెను.

ఇతి లాభభావస్సమాప్తః ।

# అథ వ్యయభావః

1. రవ్యారఫణిసంయుక్తే వ్యయే చ తదధీశ్వరే ।
దుర్బలే పాపసందృష్టే దేహవైకల్య మాదిశేత్ ।

టీ :- వ్యయే = వ్యయస్థానమందు; తదధీశ్వరే = వ్యయస్థానాధిపతి; రవ్యారఫణిసంయుక్తే = రవికుజరాహువులతో సంబంధము కలిగి; దుర్బలే = దుర్బలుడైనను; పాపసందృష్టే = పాపులచే చూడబడినను; దేహే = దేహమునందు; వైకల్యం = వికలత్వము; ఆదిశేత్ = చెప్పవలసినది.

తా :- వ్యయస్థానము, వ్యయస్థానాధిపతి రవికుజరాహువులతో సంబంధము కలిగినను, దుర్బలుడైనను, పాపులచే చూడబడినను దేహమునందు వికలత్వము చెప్పవలెను.

2. వ్యయాధిపే సౌమ్యయుతే శుభస్థే
మిత్రాలయే స్వోచ్చత్రికోణకేంద్రే ।
ధర్మాధిపేనా ప్యథ వీక్షితే చ
జాతో నర స్సర్వగుణాకర శ్చ ।

టీ :- వ్యయాధిపే = వ్యయాధిపతి; సౌమ్యయుతే = శుభులతో కూడినను; శుభస్థే = శుభక్షేత్రవర్తి అయినను; మిత్రాలయే = మిత్రగృహములో నున్నను, స్వోచ్చత్రికోణకేంద్రే = తనకు ఉచ్చస్థానములోగాని, త్రికోణములందుగాని, కేంద్రములోగాని ఉన్నట్లయితే; ధర్మాధిపేన = నవమాధిపతితో కూడి చూడబడినను; జాతః = పుట్టినటువంటి; నరః = మానవుడు; సర్వగుణాకరః = సర్వగుణములకు గని; భవతి = అగుచున్నాడు.

తా :- వ్యయాధిపతి శుభులతో కూడినను, శుభక్షేత్ర

వక్రి అయినను, మిత్రక్షేత్రములో నున్నను, తనకు ఉచ్చ రాశియందుగాని, త్రికోణములయందుగాని, కేంద్రములలో గాని ఉన్నట్లైతేను, నవమాధిపతితో కూడినను, చూడబడి నను పుట్టినటువంటి మానవుడు సర్వగుణములకు గని అని చెప్పవలయును.

3. వ్యయాధిపే క్రూరగృహే సపాపే
నీచారిగే క్రూరయుతే చ దృష్టే ।
దాసాశ్రయః క్రూరయుతే నభేశే
దరిద్రతా సర్వజనేషు వైరీ ॥

టీ:- వ్యయాధిపే = వ్యయాధిపతి; క్రూరగృహేసతి = పాపుల యొక్క ఇంటియందున్న; సపాపే=పాపులతో కూడినను; నీచారిగే= నీచక్షేత్రమందున్నను, శత్రుక్షేత్రమును పొందినను; క్రూరయుతే = పాపులతో కూడినను; దాసాశ్రయః = శూద్రులకు సేవకుడగును; నభేశే = సూర్యుడు (వ్యయమందు); క్రూరయుతే = పాపులతో కలసిన; దరిద్రతా = దారిద్ర్యమున్ను; సర్వజనేషు = సర్వజనులవిష యమై; వైరీ = శతృత్వము అగును.

తా:- వ్యయాధిపతి పాపులయొక్క ఇంటిలో నున్నను, పాపులతో కూడినను, నీచక్షేత్రమందున్నను, శతృక్షేత్ర మును పొందినను, శూద్రులకు సేవకుడగును. సూర్యుడు వ్యయమందు పాపులతో కలసిన దారిద్ర్యమున్ను, సర్వజనుల విషయమై శతృత్వము అగును.

4. వ్యయేశే పాపసంయుక్తే వ్యయే పాపసమన్వితే ।
పాపగ్రహేణ సందృష్టే దేశా ద్దేశాంతరం గతః ॥

టీ :- వ్యయేశే = వ్యయాధిపతి; పాపసంయుక్తే = పాపులతో కలిసినను; వ్యయే = వ్యయస్థానము; పాపసమన్వితే = పాపులతో కూడినను; పాపగ్రహైః = పాపగ్రహములచేతను; సందృష్టే = చూడబడినను; దేశాత్ = దేశమునుండి; దేశాంతరం = మరియొక దేశము; గతః = పొందినవాడగును.

తా :- వ్యయాధిపతి పాపులతో కలసినను, వ్యయస్థానము పాపులతో కూడినను, పాపగ్రహములచేత చూడబడినను ఒక దేశమునుండి మరియొక దేశమునకు తిరుగువాడగును.

౯. పాపాక్రాంతచరాధీశే నీచగ్రహసమన్వితే ।
శన్యారఫణిసంయుక్తే బహుదేశాటనం భవేత్ ।

టీ :- పాపాక్రాంతచరాధీశే = పాపులచేత ఆక్రమింపబడిన చరస్థానాధిపతి; నీచగ్రహసమన్వితే = నీచగ్రహములతో కూడినను; శన్యారఫణిసంయుక్తే = శని కుజరాహువులతో సంబంధించినట్లయితే; బహుదేశాటనం = చాల దేశములు తిరుగుట; భవేత్ = అగును.

తా :- పాపులచేత ఆక్రమించబడిన చరరాశ్యధిపతి నీచగ్రహములతో కూడినను, శని కుజరాహువులతో సంబంధించినను చాల దేశములు తిరుగువాడగును.

వ్యయభావస్సమాప్తః ।

ఇతి శ్రీ పంచరత్న రత్నమాలాయాం
ద్వాదశ భావః
సర్వం సంపూర్ణమ్ ।